


# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 114 | వెల : 4 | బుధవారం 09 ఏప్రిల్ 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

# పటేల్ సిద్ధాంతానికి.. ఆర్ఎస్ భావజాలం వ్యతిరేకం

- జాతీయ నేతలపై బిజెపి, ఆర్ఎస్ఎస్‌ల కుట్రలు
- మతపరమైన విభజనతో సమస్యలు పక్కదారి
- పటేల్, నెహ్రూ సాన్నిహిత్యం గురించి వారికేం తెలుసు
- కాంగ్రెస్ కార్యవర్గ భేటీలో ఖర్గే అధ్యక్షోపన్యాసం





**అహ్మదాబాద్,ఏప్రిల్8:** సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సిద్ధాంతం ఆర్ఎస్ఎస్ భావజాలానికి భిన్నమైనదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పష్టం చేశారు. స్వాతంత్ర్యోద్యమంలో 'ఏమాత్రం పాత్ర లేని' సంస్థ పటేల్ వారసత్వం గురించి చెప్పుకోవడం హాస్యాస్పదం అని ఖర్గే అన్నారు.బిజెపి, ఆర్ఎస్ఎస్ జాతీయ హీరోలకు వ్యతిరేకంగా 'పక్కా కుట్ర' సాగించాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మంగళవారం ఆరోపించారు. అహ్మదాబాద్ లోని సర్దార్ పటేల్ మెమోరియల్‌లో విస్తృత కాంగ్రెస్ కార్యవర్గం (సిడబ్లుసి) సమావేశంలో ఖర్గే ప్రారంభోపన్యాసం చేస్తూ, ఇప్పుడు మతపరమైన విభజనకు పాల్పడడం ద్వారా దేశంలోని మౌలిక సమస్యల నుంచి దృష్టి మళ్లిస్తున్నారని ఆరోపించారు. నెహ్రూ-పటేల్ మధ్య నిత్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగేవి. అన్ని విషయాలపై నెహ్రూ ఆయన సలహాలు తీసుకునే వారు. పటేల్ అంటే ఆయనకు అమితమైన గౌరవం. ఏదైనా సలహా తీసుకోవాల్సి వస్తే స్వయంగా నెహ్రూనే పటేల్ ఇంటికి వెళ్లేవారు. పటేల్ సౌలభ్యం దృష్టి ఉంచుకుని సీడబ్ల్యూసీ సమావేశాలు ఆయన ఇంట్లోనే నిర్వహించేవారు. అలాంటి గొప్ప నాయకులపై భాజపా-ఆర్ఎస్ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయని ఖర్గే ఆరోపించారు. మరొక వైపు స్వల్ప జనాధిపత్యం దేశ వనరులను గుప్పిటలోకి తీసుకోవడం ద్వారా ప్రభుత్వాన్ని నియంత్రించే

వివరాలు 2లో



# సింగపూర్ స్కూల్‌లో అగ్నిప్రమాదం

## పవన్ తనయుడు మార్క్ శంకర్‌కు గాయాలు

**అమరావతి,ఏప్రిల్ 08:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ గాయపడ్డాడు. సింగపూర్‌లోని స్కూల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో అతడి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. అతడితో పాటు పలువురు చిన్నారులు గాయపడగా వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈవిషయం తెలుసుకున్న పవన్ కల్యాణ్ సింగపూర్ వెళ్లనున్నారు. సింగపూర్‌లోని రివర్ వ్యాలీ షాప్‌హౌస్‌లో మంగళవారం ఉదయం 9.45 గంటలకు ఈ ఘటన చోటు

వివరాలు 2లో

# 25 ఏళ్లు పూర్తిచేసుకున్న పార్టీ బిఆర్ఎస్

- టిడిపి తరవాత తమదే సీనియర్ పార్టీ
- ఏడాది పాటు పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు
- ప్రధాన ప్రతిపక్ష పాత్రను బాధ్యతగా పోషిస్తున్నాం
- సెంట్రల్ వర్సిటీ భూములపై విద్యార్థులే పోరాడారు
- కెసిఆర్‌పై కేసులు ఎలా పెటాలన్న ఆలోచనలో ప్రభుత్వం
- మీడియా చిట్‌చాట్‌లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



**/హైదరాబాద్,ఏప్రిల్8:** తెలుగునాట విజయవంతంగా 25 ఏండ్లు పూర్తి చేసుకున్న రెండు పార్టీలు బీఆర్ఎస్, టీ-డీపీ మాత్రమే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. అందుకే ఏడాది పాటు సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహిస్తామని కేటీ-ఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ చేశారు. వరంగల్ ఎల్కతుర్తిలో ఎలాంటి ట్రాఫిక్ లేకుండా.. ప్రజలకు ఇబ్బంది కాని ప్రాంతంలో సభ నిర్వహణ జరుగుతుంది. 1200 ఎకరాల్లో పార్కింగ్‌తో పాటు- సభ ఏర్పాట్లు అన్ని ఘనంగా జరుగుతున్నాయి. ఆర్టీసీ ద్వారా 3000 బస్సుల కోసం విజ్ఞప్తి చేశాను.. ఆర్టీసీ సూతప్రాయంగా

వివరాలు 2లో

# దిల్‌సుఖ్ నగర్ బాంబ్ బ్లాస్ట్ కేసులో సంచలన తీర్పు

- బాంబు పేలుళ్ల ముష్కరులకు ఉరి ఖరారు
- ఎన్ఐ కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు
- అప్పీల్‌ను తిరస్కరిస్తూ.. ఉరిశిక్ష వేసిన హైకోర్టు



వివరాలు 2లో

## కెటిఆర్ అరెస్ట్ కాకుండా రేవంత్ అడ్డుపుల్ల



వివరాలు 2లో

# విచారణకు సహకరించండి

## - మన్నె క్రిశాంక్‌కు హైకోర్టు ఆదేశం



**/హైదరాబాద్,ఏప్రిల్8:** కంచె గచ్చిబౌలి భూముల విషయంలో నకిలీ వీడియోల ప్రసారంపై విచారణకు సహకరించాలని భారాస నేత మన్నె క్రిశాంక్ ను హైకోర్టు ఆదేశిం చింది. ఆయన పిటిషన్‌పై హైకోర్టులో మంగళ వారం విచారణ జరిగింది. కంచ గచ్చిబౌలి భూముల ఘటనలో నకిలీ వీడియోలు వైరల్ చేశారని పోలీసుల ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివే యా లని క్రిశాంక్ హైకోర్టును ఆశ్రయి ంచారు. దీని పై విచారణ చేపట్టిన కోర్టు.. విచారణకు సహ కరించాలని ఆయనను ఆదేశించింది. కొణతం దిలీప్‌నకు నోటీ-సులు జారీ చేయాలని పోలీ సులను ఆదేశించి.. తదు పరి విచార ణను 4 వారాలకు వాయిదా వేసింది. ఒకే ఘటనపై నాలు గు ఎఫ్ఐ ఆర్‌లు నమో దు చేశారని పిటిషనర్ తరఫు న్యాయవాది రమణారావు కోర్టుకు వెల్లడించా రు. రాజకీయ దురుద్దేశంతోనే కేసులు పెట్టారని పేర్కొ న్నారు. సోషల్ మీ డియాలో కంచ గచ్చిబౌలి భూముల ఘటనపై ఆఒ వీడియోలు, ఫొటోలు పోస్ట్ చేసి వైరల్ చేశారని.. సీఎంపై అనుచిత పోస్టులు పెట్టారని ప్రభుత్వ న్యాయవాది తెలిపారు.

# పవన్ కళ్యాణ్ కుమారుడు త్వరగా కోలుకోవాలి: సిఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,ఏప్రిల్8:** ఎపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడికి జరిగిన ప్రమాద వార్తపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రస్తుతం శంకర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ప్రమాద ఘటనపై సిఎం రేవంత్ షాక్‌కు గురయ్యారు. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్టు తన ట్విట్టర్ ఖాతాలో సిఎం రేవంత్ పోస్ట్ చేశారు. పవన్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ చదువుతున్న పాఠ శాలలో అగ్ని ప్రమాదం జరిగి, శంకర్ గాయాల పాలయ్యాడు. **గాయాల పాలైన మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలి: మంత్రి కొండా సురేఖ..** అగ్ని ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని తెలంగాణ మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఆమె పోస్టు చేశారు. పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ అగ్నిప్రమాదానికి గురవ్వడం ఆందోళనకరమని ఆమె పేర్కొన్నారు. గాయాలపాలైన మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని ఆమె తెలిపారు. ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని పవన్ కల్యాణ్ కుటుంబ సభ్యులను కోరుతున్నానని ఆమె ఎక్స్‌లో పేర్కొన్నారు.

## తెలంగాణలో రాగల మూడురోజుల పాటు వర్షాలు



వివరాలు 2లో

# మమతా బెనర్జీకి సుప్రీంలో ఊరట

## - టీచర్ పోస్టుల సిబిఐ విచారణ అవసరం లేదని వెల్లడి



**న్యూఢిల్లీ,ఏప్రిల్8:** మమతా బెనర్జీ నేతృత్వంలోని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట నిచ్చింది. ఉపాధ్యాయ నియామక కుంభకోణం కేసులో సీబీఐ దర్యాప్తు కోసం హైకోర్టు ఆదేశాలు ఇచ్చిన కొన్నింటిని సుప్రీంకోర్టు పక్కన పెట్టింది. అదనపు టీచర్ పోస్టుల సృష్టి కోసం బెంగాల్ కేబినెట్ తీసుకున్న నిర్ణయంలో సీబీఐ దర్యాప్తు

మిగతా 2లో...

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సింగపూర్ స్కూల్‌లో అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

చేసుకుంది. ఈ భవనంలో చిన్నారులకు క్యాంప్ నిర్వహిస్తున్నారు. రెండు, మూడు అంతస్తుల్లో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న సింగపూర్ సివిల్ డిఫెన్స్ ఫోర్స్ ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టింది. భవనం లోపల చిక్కుకున్న వారిని రక్షించి రెస్క్యూ సిబ్బంది బయటకు తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో 15 మంది చిన్నారులు సహా 19 మంది గాయపడ్డారు. వీరిని స్థానిక ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతూ అందులో ఓ చిన్నారి ప్రాణాలు కోల్పోయినట్లు- సింగపూర్ మీడియా కథనాలు వెల్లడించాయి. పవన్ కుమారుడు మార్క్ శంకర్ చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లడంతో అస్వస్థతకు గురయ్యాడు. ప్రస్తుతం అతడికి ఆసుపత్రిలో చికిత్స అందుతోంది. ఈ ఘటనకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు- అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం పవన్ అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో ఉన్నారు. కార్యక్రమాలను రద్దు చేసుకొని సింగపూర్ వెళ్లాలని పార్టీ నేతలు ఆయనకు సూచించారు. ఇచ్చినమాట ప్రకారం గిరిజనులను కలిసి వెళ్తానని పవన్ చెప్పారు. మంగళ వారం ప్రారంభించాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు ఏర్పాట్లు చేసినందున వాటిని పూర్తిచేసి వెళ్తానన్నారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా పర్యటనముగిసినతర్వాత పవన్ సింగపూర్ వెళ్లనున్నారు.

# కెటిఆర్ అరెస్ట్ కాకుండా రేవంత్ అడ్డుపుల్ల

## - కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపణ



/హైదరాబాద్,ఏప్రిల్9: భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జైలుకు వెళ్లకుండా సీఎం రేవంత్‌రెడ్డే కాపాడుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. ఇంతకాలం అయినా కేసులు పెట్టి ఎందుకు విచారించడం లేదో అర్థం చేసుకోవచ్చున్నారు. ఈ మేరకు బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు.కేటీఆర్, రేవంత్ ఏకమై భాజపాను దెబ్బతీసేం దుకు మళ్లీ కుట్రలు చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజన పై చెన్నైలో జరిగిన సమావేశానికి కేటీఆర్, రేవంత్ రెడ్డి కలిసే వెళ్లారు. హైదరాబాద్‌లో త్వరలో జరగబోయే సమావేశానికీ ఇద్దరూ కలిసే ప్లాన్ చేస్తున్నారు. ఆ ఇద్దరూ కలిసే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్, భారాస ఎంపీలతో ఓటు వేయించారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నూ ఇద్దరూ కలిసే మజ్లిస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు సిద్ధమయ్యారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ రేవంత్‌ను కాపాడేందుకే కేటీఆర్ భారాస అభ్యర్థిని బరిలోకి దించలేదు. తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పినా కేటీఆర్ బుద్ధి మారలేదు. హెచ్‌సీయూ భూములపై సీబీఐ విచారణకు సిద్ధమా? భూదందా, అవినీతిపరులపై ఉక్కుపాదం మోపే మోదీ సర్కార్ కేంద్రంలో ఉందని బండి సంజయ్ పేర్కొన్నారు.

# వృద్ధిరేటులో వెనకబడ్డ తెలంగాణ

## - మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు

/హైదరాబాద్,ఏప్రిల్9: దేశీయ వృద్ధిరేటుతో పోలిస్తే రాష్ట్రం చాలా వెనుకబడి ఉంది. దేశ వ్యాప్తంగా సగటు జీఎస్టీ వృద్ధిరేటు 10 శాతం ఉందని హరీస్ రావు పేర్కొన్నారు. 2024-25లో రాష్ట్రం కేవలం 5.1 శాతం వృద్ధి సాధించినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జీఎస్టీ వృద్ధి 12.3 శాతమన్న అసెంబ్లీలో భట్టి విక్రమార్క వ్యాఖ్యలు అవాస్తవమని తేలాయి. ఆర్థిక మంత్రి సభను మాత్రమే కాదు.. రాష్ట్ర పౌరులను మోసం చేశారు. కొవిడ్ వేళ తప్ప ఇంత తక్కువ జీఎస్టీ వృద్ధి ఎన్నడూ నమోదు కాలేదు. ఇది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం.. నిర్లక్ష్యానికి నిదర్శనం. రాష్ట్ర వృద్ధి రేటు- తగ్గడానికి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలే కారణం. సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైంది. గ్రామీణ ప్రాంతాల్లో ఖర్చు సామర్థ్యం తగ్గిపోయి ంది. హైడ్రా, మూసీ ప్రక్షాళన వంటి తప్పుడు విధానాలతో పెట్టు-బడులు రావడం లేదు. ప్రజల చేతిలో డబ్బు లేకపోతే వినియోగం ఎలా పెరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతా యుతంగా వ్యవహరించాలి. అంకెల గారడీతో కాకుండా వాస్తవా ల ఆధారంగా పాలన అందించాలని హరీశ్‌రావు సూచించారు.



# పటేల్ సిద్ధాంతానికి..ఆర్ఎస్ భావజాలం వ్యతిరేకం

(మొదటి పేజీ తరువాయి)

పథంలో సాగుతోందని ఆయన పేర్కొన్నారు. సర్దార్ పటేల్‌ను ఖర్గే ఉటంకిస్తూ, సంస్థాగత బలం ప్రధానమైనదేనని, సంస్థ లేకుండా కేవలం సంఖ్యాబలం అర్థరహితం అని అన్నారు. గత అనేక సంవత్సరాలుగా జాతీయ హీరోలు పలువురి విషయమై పక్కా కుట్ర సాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. 'గడచిన 140 సంవత్సరాలుగా దేశానికి సేవ చేసిన, దేశం కోసం పోరాడిన మహోన్నత చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఒక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. తమ విజయాలుగా చూపేందుకు ఏమీ లేనివారే ఈ పని చేస్తున్నారని ఖర్గే విమర్శించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్‌పై ఖర్గే విరుచుకుపడుతూ, స్వాతంత్ర్యోద్యమంలో తమ కృషిగా చూసేందుకు వారికి ఏమీ లేదని ఆయన అన్నారు. సర్దార్ పటేల్, పండిత్ నెహ్రూ మధ్య సంబంధాన్ని ఆ దిగ్గజాలకు ఒకరంటే ఒకరికి పడదనేలా చూపేందుకు అవి కుట్ర పన్నాయి. వారు ఒక నాణానికి రెండు వైపుల వారనేది వాస్తవం. వారి మధ్య సుహృద్భావపూర్వక సంబంధాలు ఉన్నాయనేందుకు దాఖలాలుగా అనేక ఘటనలు, పత్రాలు ఉన్నాయని ఖర్గే స్పష్టం చేశారు. 'వారిద్దరి మధ్య దాదాపు రోజూ ఉత్తరప్రత్యుత్తరాలు సాగుతుండేవి. నెహ్రూజీ అన్ని విషయాలపై ఆయన సలహా తీసుకుంటుండేవారు. పటేల్ సాహెబ్ అంటే నెహ్రూజీకి అపార గౌరవం ఉంది. బాబా సాహెబ్ అంబేద్కర్‌ను రాజ్యాంగ సభ సభ్యునిగా చేయడంలో మహాత్మా గాంధీ, సర్దార్ పటేల్ ముఖ్య పాత్ర పోషించారని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మద్దతు లేకపోతే రాజ్యాంగం రచన జరిగి ఉండేదే కాదని 1949 నవంబర్ 25న రాజ్యాంగ సభలో తన చివరి ప్రసంగంలో అంబేద్కర్ స్వయంగా చెప్పారని ఖర్గే గుర్తు చేశారు. 'రాజ్యాంగ రూపకల్పన జరిగినప్పుడు గాంధీజీని, పండిత్ నెహ్రూను, డాక్టర్ అంబేద్కర్‌ను కాంగ్రెస్‌ను ఆర్ఎస్ఎస్ తీవ్రంగా విమర్శించిందని గుర్తు చేశారు. వారు రామ్‌లీలా మైదాన్‌లో రాజ్యాంగం, ఆ నేతల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. రాజ్యాంగానికి మనువాద లక్షాలు స్ఫూర్తి కాదని కూడా వారు అన్నారని ఖర్గే ఆరోపించారు. గాంధీ, బాబా సాహెబ్ విగ్రహాలను పార్లమెంట్ ప్రాంగణంలో నుంచి తొలగించి, ఒక మూలన పెట్టడం ద్వారా మోడీ ప్రభుత్వం వారిని అవమానించిందని ఆయన ఆరోపించారు. రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతలను కాంగ్రెస్ గౌరవిస్తుంటుందని, దానిని ఎలా రక్షించాలో పార్టీకి తెలుసునని ఖర్గే స్పష్టం చేశారు. గాంధీతో సంబంధం ఉన్న సంస్థలను బిజెపి, సంఘ్ పరివార్ వ్యక్తులు స్వాధీనం చేసుకుని, వాటిని ఆయన సైద్ధాంతిక ప్రత్యర్థులకు అప్పగిస్తున్నట్లు కూడా ఖర్గే ఆరోపించారు.దేశంలో మతపరమైన విభజనలకు ప్రయత్నిస్తున్నారు. భారత్‌లోని ప్రాథమిక సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లిస్తున్నారని ఖర్గే ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ 140 ఏళ్లుగా దేశ సేవలో నిమగ్నమై ఉంది. స్వాతంత్ర్య సమరంలో ఎంతో పోరాడింది. అలాంటి పార్టీకి ప్రస్తుతం దేశంలో వ్యతిరేక పరిస్థితులను సృష్టిస్తున్నారు. మన పార్టీని అంతం చేయాలని చూస్తున్నారు. స్వతంత్ర దేశం కోసం ఏమీ సాధించని వారే ఇదంతా చేస్తున్నారని మండిపడ్డారు. ఈ

# 25 ఏళ్లు పూర్తిచేసుకున్న పార్టీ బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

అంగీకరించింది. 27వ తేదీ ఆదివారం కావడం విద్యార్థులకు సెలవులు ఉండటం ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగవు అని కేటీఆర్ పేర్కొన్నారు. మా పార్టీ చరిత్రలో ఈ సమావేశం ఒక పెద్ద మీటింగ్ అవుతుంది. బహిరంగ సభ తర్వాత విద్యార్థి , కార్యకర్తల సభ్యత్వ నమోదు చేస్తాం. సభ్యత్వ నమోదు పూర్తిగా డిజిటల్ పద్ధతిలో జరుగుతుంది. సభ్యత్వ నమోదు తర్వాత అధ్యక్ష ఎన్నిక జరుగుతుంది.రాష్ట్ర కమిటీలతో పాటు జిల్లా కమిటీలను ఇతర కమిటీలను వేసుకుంటాం. ఆ తర్వాత జిల్లాల వారీగా కార్యకర్తల శిక్షణ సమావేశాలు ఉంటాయి. ప్రతినెల ఒక్కొక్క కార్యక్రమాన్ని నిర్వహించేలా 12 నెలలపాటు- కొనసాగేలా ప్రణాళికను సిద్ధం చేస్తున్నాం. ప్రభుత్వం గతంలో మా పార్టీ సమావేశాలకు అనుమతులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టింది. ఈ బహిరంగ సభకు కూడా అనుమతులు ఇవ్వకుంటే కోర్టును ఆశ్రయించి అనుమతి పొందుతాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.రాష్ట్రంలో నెగెటివ్ పాలసీలు, నెగెటివ్ పాలిటిక్స్ నడుస్తున్నాయి. మాజీ సర్పంచ్ నుంచి మాజీ సీఎం వరకు కేసులెలా పెట్టాలని చూస్తున్నారు. ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంలో మేం లేము. హెచ్‌సీయూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. కేసుల ఉపసంహరణ సరిపోదు.. జంతువధ కారకులపై కేసులు పెట్టాలి. సోషల్ మీడియాలో మాపై ఎదురుదాడి చేయిస్తున్నారు. భారీగా ఖర్చు చేసి టూల్ కిట్ సాయంతో ఎదురుదాడికి పాల్పడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు అసాధ్యమనే కాంగ్రెస్ దీక్షకు రాహుల్ గాంధీ వెళ్లలేదు అని కేటీఆర్ గుర్తు చేశారు. రెండు జాతీయ పార్టీల జుట్టు ఢిల్లీ చేతుల్లోనే ఉంటుంది. ఒకరు చెప్పులు మోస్తే.. ఇంకొకరు బ్యాగులను మోస్తున్నారు. 16, 17 నెలలైనా మంత్రివర్గాన్ని విస్తరించుకునే పరిస్థితి లేదు. ఇన్నిసార్లు ఢిల్లీ వెళ్లినా ఒక్క రూపాయి కూడా రాలేదు. మీనాక్షి నటరాజన్ సచివాలయంలో సమీక్షలు చేస్తున్నారు. రేవంత్ విఫల సీఎం కాబట్టే కాంగ్రెస్ హైకమాండ్ జోక్యం చేసుకుంటుంది. నాకు దక్కనిది ఎవరికీ దక్కకూడదని రేవంత్ ఆలోచిస్తున్నారు. కంచ గచ్చిబౌలి భూముల వెనుక వేల కోట్ల బాగోతం ఉంది. కంచ గచ్చిబౌలి భూముల వెనుక బీజేపీ ఎంపీ కూడా ఉన్నారు. వేల కోట్ల రూపాయాల బాగోతం 2,3 రోజుల్లో చెబుతా. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ బీజేపీ ఉమ్మడి ముఖ్యమంత్రి. దేశంలోని పవర్ ఫుల్ సీఎంల్లో రేవంత్ నంబర్ వన్‌గా ఉండాలని కేటీఆర్ అన్నారు. గోదావరి, కృష్ణా జలాల్లో విచ్చలవిడి జలదోపిడీ జరుగుతోంది. భూకంపం, భారీ వరద వచ్చినా మేడిగడ్డ చెక్కు చెదరలేదు. కేసీఆర్‌పై కోపంతో నీళ్లు వదిలేశారు.. పంటలు ఎండుతున్నాయి. ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా పెట్టు-కున్నారు. ఆదిత్యనాథ్ దాస్ గతంలో ఏపీ తరపున వాదించారు. ఆదిత్యనాథ్ దాస్ నియామకం ఏపీ ప్రయోజనాల కోసమా..? ఏపీ, చంద్రబాబు కోసమే ఆదిత్యనాథ్‌ను నియమించారా..? కృష్ణాలో అన్ని జలాశయాలు నిండాయి. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే పంటలు ఎండుతున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతి కోసం మార్చ్ 25 న పోలీసులకు రిక్వెస్ట్ చేశాము.. తొందరగా అనుమతి ఇవ్వండని నిన్న నేను డీజీపీ తో కూడా మాట్లాడాను.. 3000 బస్సుల కోసం సజ్జనార్ ను అడిగామని తెలిపారు. మా పార్టీ చరిత్రలో ఇది మరో పెద్ద మీటింగ్ అవుతుంది.. రాబోయే సంవత్సరం పాటు- ప్రోగ్రాంలు చేస్తున్నాం.. కమిటీ-లు వేయడం, మెంబెర్ షిప్ లాంటివి వెంటనే మొదలు పెడతాం.. అధ్యక్ష ఎన్నిక పెండింగ్ లో ఉంది.. అందుకోసం గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర కమిటీలు వేస్తున్నాం.. జిల్లా పార్టీ కార్యాలయాల్లో 6 నెలల పాటు- ప్రోగ్రాంలు చేస్తాం.. జూన్, జులై లో స్థానిక సంస్థల ఎన్నికలు పెడతారు అనుకుంటున్నాము.. మేము రెడీగా ఉన్నాం.. కేంద్రం పెట్రోలియం చార్జీలు పెంచిన దానిపై కొట్లాడతాం.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కేసుల్లో ఇరికించడం గురించే రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నాడు.. లగచర్ల ఘటనలో కూడా రైతుల దగ్గర నుంచే నిరసన మొదలైంది.. భూముల విషయంలో కూడా విద్యార్థులే ఉద్యమం చేశారు.. విద్యార్థులపై కేసులు ఎత్తివేస్తున్నా మని భట్టి విక్రమార్క చెప్పారు.. అది మేము స్వాగతిస్తున్నాం..ఎఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్ అన్నట్లేనా.. 100 ఎకరాలు చదును చేయడం వల్ల.. అక్కడ దిక్కు లేక రోడ్ల మీదకు జంతువులు వస్తున్నాయని వెల్లడించారు. 16 నెలలుగా

# దిల్‌సుఖ్ నగర్ బాంబ్ బ్లాస్ట్ కేసులో సంచలన తీర్పు

- బాంబు పేలుళ్ల ముష్కరులకు ఉరి ఖరారు
- ఎన్ఐ కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు
- అప్పీల్‌ను తిరస్కరిస్తూ..ఉరిశిక్ష వేసిన హైకోర్టు

/హైదరాబాద్,ఏప్రిల్9: దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ బాంబు బ్లాస్ట్ కేసులో తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. ఈ కేసులో నిందితులను దోషులుగా నిర్ధారించిన హైకోర్టు.. వారు వేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న ఐదుగురు దోషులకు ఉరిశిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించింది. ట్రయల్ కోర్ట్ ఇచ్చిన తీర్పును జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ శ్రీసుధతో కూడిన ధర్మాసనం ధర్మాసనం సమర్థించింది. అలాగే ఉరిశిక్షను ఖరారు చేసింది. సుమారు 45 రోజుల పాటు హైకోర్టు సుదీర్ఘంగా విచారణను జరిపింది. 2016 డిసెంబర్ 13న ఐదుగురు నిందితులను దోషులుగా గుర్తించి ఉరిశిక్ష విధిస్తూ ఎన్ఐఏ కోర్టు తీర్పు ఇచ్చింది. అయితే ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో నిందితులు సవాల్ చేశారు. విచారణ జరిపిన ధర్మాసనం.. తీర్పును రిజర్వ్ చేసింది. మంగళవారం తీర్పును వెల్లడించింది. బాంబ్ బ్లాస్ట్‌లో వీరి కుట్రను గుర్తించి దోషులుగా తేల్చింది. ఈ ఐదుగురికి ఉరిశిక్ష ఖరారు చేస్తూ హైకోర్టు ధర్మాసనం తీర్పును వెల్లడించింది. పేలుళ్లకు పాల్పడ్డ ఐదుగురికి ఉరి శిక్ష సరైనదేనని సంచలన తీర్పునిచ్చింది. 2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో పేలుళ్లు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 130 మందికి గాయాలు అయ్యాయి. ఈ విషాద ఘటన నగర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. 2016లో ఫాస్ట్‌ట్రాక్‌కోర్టు యాసిన్ భత్కల్ సహా ఐదుగురికి ఉరిశిక్ష విధించింది. అయితే కింది కోర్టు తీర్పుపై ముద్దాయిలు హైకోర్టును ఆశ్రయించారు. ప్రధాన నిందితుడు రియాజ్‌భత్కల్ ఇప్పటికి పరారీలో ఉన్నాడు. ఈ జంట పేలుళ్లకు ప్రధాన కారకుడైన యాసిన్ భత్కల్ అని పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. 2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్‌లోని బస్టాపులో, మిర్చిపాయింట్ వద్ద జరిగిన జంట పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 131 మంది గాయపడ్డారు. ఉరిశిక్ష పడిన నిందితుల్లో అసదుల్లా అక్తర్ అలియాస్ హడ్డి, జియా ఉర్ రహమాన్ అలియాస్ వఘాస్ అలియాస్ నబీల్ అహమ్మద్,




మహ్మద్ తహసీన్ అక్తర్ అలియాస్ హసన్ అలియాస్ మోను, యాసిన్ భత్కల్ అలియాస్ షారూఖ్, అజాజ్ షేక్ అలియాస్ సమర్ ఆర్మాన్ తుండె అలియాస్ సాగర్ అలియాస్ ఐజాజ్ సయ్యద్ షేక్ ఉన్నారు. అనంతరం ఉరిశిక్ష ధ్రువీకరణ నిమిత్తం ఎన్ఐఏ కోర్టు తీర్పును హైకోర్టుకు నివేదించింది. దీంతోపాటు ఐదుగురు నిందితులు కింది కోర్టు తీర్పును రద్దు చేయాలని కోరుతూ అప్పీళ్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ పి.శ్రీసుధలతో కూడిన ధర్మాసనం సుమారు 45

# తెలంగాణలో రాగల మూడురోజుల పాటు వర్షాలు

- హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక



/హైదరాబాద్,ఏప్రిల్9: తెలంగాణలో రాగల మూడురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నైరుతి, ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయువ్య దిశగా కదిలి.. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడన ప్రాంతం ఉందని తెలిపింది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం మధ్య ట్రోపోఆవరణం వరకు విస్తరించి ఉందని, ఈ అల్పపీడనం వచ్చే 24 గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉత్తర వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందని చెప్పింది. తర్వాత దిశను మార్చుకొని ఉత్తర-ఈశాన్య దిశగా తిరిగి.. రాగల 24గంటల్లో మధ్య బంగాళాఖాతంలో క్రమంగా బలహీనంగా పడే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. ఈ క్రమంలో మంగళవారం ములుగు, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. బుధవారం భూపాపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్,

# మమతా బెనర్జీకి సుప్రీంలో ఊరట

(మొదటి పేజీ తరువాయి)



అవసరం లేదని పేర్కొంది. నిపుణుల కమిటీతో చర్చలు జరిపిన తర్వాత విద్యాశాఖ అదనపు పోస్టులను సృష్టించిందని.. ఇందుకు గవర్నర్ ఆమోదం లభించిందని పేర్కొంది. అప్పుడు ఇందులో న్యాయపరమైన జోక్యం అవసరం లేదని సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది. 25,753 మంది ఉపాధ్యాయులు, ఉద్యోగుల నియామకానికి సంబంధించిన ఇతర అంశాలు, ఆరోపణలపై దర్యాప్తు కొనసాగుతుందని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రభుత్వ ప్రాయోజిత, ఎయిడెడ్ పాఠశాలల్లో 9 నుంచి 12 తరగతులకు ఉపాధ్యాయులతో పాటు- గ్రూప్ సీ, గ్రూప్ డీ స్టాఫ్ సిబ్బంది నియామకాల కోసం 2016లో బెంగాల్ సర్కారు రాష్ట్ర స్థాయి సెలక్షన్ పరీక్ష నిర్వహించింది. అయితే, 24,650 ఖాళీల భర్తీ కోసం చేపట్టిన ఈ రిక్రూట్‌మెంట్ పరీక్షకు 23 లక్షల మందికిపైగా హాజరయ్యారు. అనంతరం ఇందులో ఎంపిక ప్రక్రియ చేపట్టి 25,753 మందికి అపాయింట్ మెంట్ లెటర్లు సైతం అందించారు. ఖాళీల ఉన్న సంఖ్య కంటే ఎక్కువ మందిని నియమించడం పై వివాదం చెలరేగింది. ఉద్దేశపూర్వకంగానే

# అప్పులతో ఎంతకాలమీ పాలన

ఉచిత పథకాలతో ఆర్థిక పరిస్థితి ఎలా దెబ్బతిందో చూస్తున్న మనం..ఇంకా అలాంటి వాటి కోసం కక్కుర్తి పడుతున్న రాజకీయనేతల కారణంగా అభివృద్ధి కుంటుపడుతోంది. ఇకపోతే ప్రతిదానికి కేంద్రాన్ని దేబిరించే పరిస్థితి పోవాలి. ఆదాయం ఉన్నమేరకు ప్రణాళికలు ఉండాలి. అప్పులు చేసి, ఉచిత పథకాలను కొనసాగించే దౌర్భాగ్యం సరికాదు. సొంతంగా రాష్ట్రాలను అభివృద్ధి చేసి, ఆదాయాలను సంపాదించి పెట్టేలా చేయాలి. ఉమ్మడి ఎపి నుంచి విడివడ్డ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఇప్పుడు ఆర్థికంగా అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయి. లక్షల కోట్లు అప్పులు చేసినా ప్రజల సమస్యలు తీరలేదు. అయినా పాలకుల్లో మార్పు కానరావడం లేదు. ఉచిత పథకాలు వద్దని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పదేపదే హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినా పాలకులు పట్టించు కోవడం లేదు. కిలో రూపాయికే సన్నబియ్యం గురించి తెలంగాణ కాంగ్రెస్ పాలకులు గొప్పలు చెబుతున్నారు. ఎప్పుడో 40 ఏళ్ల క్రితం నాటి సిఎం ఎన్టీఆర్ ప్రవేశ కిలో రెండురూపాయల బియ్యం పథకాన్ని ఓటుబ్యాంక్ రాజకీయాలకు ఉపయోగించు కుంటున్నారు. దీంట్లో జరుగుతున్న దుబారా పట్టించుకోవడం లేదు. అభివృద్ధిచేయడం ద్వారా సంపద సృష్టించి ప్రజలను స్వయం సమృద్ధిగా బతికేలా చేయాల్సిన నేతలు ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టి దోచిపెడుతున్నారు. డబ్బుల పందేరం వల్ల అభివృద్ధి ఆగిపోయి..రాష్ట్రం దివాళా తీస్తున్నా పట్టించుకోని నేతల కారణంగా అన్ని రంగాల్లో వైఫల్యాలను చూస్తున్నాం. ప్రజలకు మేలు చేసే పనులు చేసి ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలవాల్సిన నేతలు పథకాల పేరుతో ప్రజలను ఓటు బ్యాంకుగా తయారు చేసుకుంటున్నారు. ఈ పందేరం అభివృద్ధి పనులపై ఖర్చు పెట్టి ఉంటే ఆయా రంగాలు పురోగగమించేవి. కనీస మౌళిక వసతులు సాగు, తాగునీరు. రోడ్లు, డ్రైనేజీలు, స్కూళ్లు, ఆస్పత్రులపై ఖర్చు పెట్టడం లేదు. వీటికి కేటాయింపులు కూడా తక్కువే. కేవలం పెన్షన్లు, ఉచితబియ్యం ఇవే ఇప్పుడు ప్రధాన ఎజెండాగా అమలవుతున్నాయి. జగన్ హయాంలో బటన్ నొక్కుడుతో రాష్ట్ర ఖజానాను దివాళా తీయించారు. విశాఖలో ఆకశ హర్మ్యాల లాంటి భవంతులను కట్టుకున్నారు. తెలంగాణలో కెసిఆర్ హయాంలో కూడా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులకు




డబ్బులు వృధా చేశారు. అప్పనంగా డబ్బులు వెనకేసుకున్నారని ఆరోపిస్తున్న ప్రస్తుత పాలకులు వీటిపై నిజాయితీగా విచారణ జరిపించి, శిక్ష పడేలా చేయలేక పోతున్నారు. పారిశ్రామిక అభివృద్ధి చేసివుంటే కనీసం నిరుద్యోగం తీరేది. ఉత్పాదక రంగం అభివృద్ధి చెందేది. తన ఓటు బ్యాంకు కోసం పాలకులు రాష్ట్రాలను అప్పుల కుప్పగా చేస్తున్న తీరు దారుణం కాక మరోటికాదు. ఎన్ని కుటుంబాలకు నగగదు బదిలీ చేశామన్నది కాదు. ఎంతగా అభివృద్ధి సాధించామన్న లెక్కలు తీయాలి. ఇకపోతే పరిశ్రమలకు ప్రాణాధానం విద్యుత్. వేసవి వచ్చే వరకు ఎంత వినియోగం ఉంటుందో లెక్కలు వేయలేక పోతున్నారు. అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి పెంచుకోవడం లేదా..ఉత్పత్తి ఉన్న ప్రాంతాల నుంచి కొనుగోలు చేయడం లాంటి దీర్ఘకాలిక ప్రణాళికలు లేకపోవడం అసమర్థతకు నిదర్శనం. నిజానికి విద్యుత్ ఉంటేనే అడుగు ముందుకు పడే రోజుల్లో ఉత్పత్తిపై వ్యూహం లేకపోవడం దారుణం. కరెంట్‌పై ఖర్చు అన్నది ఉత్పత్తికి, ఉపాధికి బాట వేస్తుందని గుర్తించడం లేదు. కేంద్రంలోని మోడీ కూడా దీనిని పట్టించు కోవడం లేదు. ఇప్పటికే




పెంచిన విద్యుత్ ఛార్జీలతో కరెంట్ బిల్లులు ప్రజలకు వాతలు పెడుతున్నాయి. భారీగా పెరిగిన చార్జ్జీలతో గృహ వినియోగదారులకు షాక్ తగులుతోంది. ఇకపోతే బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూసారంఏటేటా తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందిం చాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. వంటనూనెల మిల్లలును దేశీయంగా రూపొదించి, మన నూనెలను మనమే వాడగలిగేలా చేయాల్సిఉంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. అప్పుడు మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం వస్తుందని అన్నారు. దేశీయంగా ఉపాధి అవకాశాలు పెంచుకుంటూ.. ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చేలా సాగాల్సి ఉంది. అందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పెంచుకోవాల్సి ఉంది. ప్రతిదానికి కేంద్రంపై చేయిసాచకుండా సొంతంగా ప్రణాళికలు సిద్దం చేసుకోవాలి. ఆదాయం ఉన్న మేరకు ప్రణాళికలు ఉండాలి. అంతే

# గ్యాస్ ధరలతో అదనపు భారం




## పెరుగుతున్న ధరలతో తీవ్ర ప్రభావం

**హైదరాబాద్,ఏప్రిల్8:** పెరిగిన పెట్రో,గ్యాస్ ధరలతో వాహనదారులు గొల్లుమంటున్నారు. తెల్లారేసరికి ఎంత పెరుగుతుందో అన్న ఆందోళనలో ఉన్నారు. ఇటీవల పెరిగిన ధరలతో ఒక్కో వాహనదారుడిపై కనీసం 300 వరకు అదనపు భారం పడుతుందని అంచనా వేస్తున్నారు. ఇవి కాక రవాణారంగంపై పెరుగుదల ప్రభావం పడుతోంది. దీంతో నిత్యావసర ధలరు విపరీతంగా పెరిగాయి. గతంలో మహా అయితే ఏడాదిలో రెండుసార్లు ఇంధనం ధరలు పెరిగేవి. ఇప్పుడేమో తెల్లవారితే ధరల్లో మార్పు కనిపిస్తోంది. అప్పట్లో ధరల పెరుగుదల తెలుసుకుని వినియోగదారులు ముందుగానే పెట్రోల్, డీజల్ పోయించుకునేవారు. ఇప్పుడు ముందు రోజు పెట్రోల్ పోయించుకున్న ధరకు, మరుసటి రోజుకు గమనిస్తే మనకు తెలియకుండానే పైసల్లో పెరుగుతోంది. ఈ పైసలే.. రోజుల వ్యవధిలో రూపాయిల్లోకి చేరుతున్నాయి. పెట్రోల్ నిత్యావసర సరుకులా మారింది. ఈ క్రమంలో పెరుగుతున్న ధరలు భారంగా మారుతున్నాయి. పరోక్ష భారం కూడా ఎక్కువే. పెట్రోల్, డీజల్ ధరలు రోజు వారీగా చూసినప్పుడు పెరుగుదల పైసల్లోనే కనిపిస్తోంది. ప్రత్యక్షంగా వినియోగదారుడిపై దాని ప్రభావం అంతగా కనిపించదు. కానీ, వాటి ధరల పెంపుతో రవాణా ఛార్జీలు, వస్తువుల తయారీపై భారం పడుతోంది. డీజల్ ధర పెరుగు దలతో వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ట్రాక్టరు, హార్వెస్టర్ అద్దె ధరలు పెరిగి పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్నాయి. ఇవన్నీ వాహనాల్లేని వినియోగదారులపైనా భారం పడుతున్నాయి. ఇకపోతే తాజాగా వంటగ్యాస్ సిలెండర్లు,పెట్రోల్, డీజిల్ పై వడ్డింపు మొదలైంది. ప్రభుత్వం సోమవారం ఎల్ పిజి ధరను రూ. 50 పెంచింది. ఉజ్వల వినియోగదారులతో పాటు, సాధారణ ప్రజలకూ కూడా గ్యాస్ సిలెండర్ ధర పెరుగుతుంది. అలాగే, పెట్రోలు, డీజిల్ పై ఎక్సైజ్ డ్యూటీని కేం ద్ర ప్రభుత్వం 2 రూపాయలు పెంచింది. కొత్త ధరలు ఏప్రిల్ 8 నుంచే అమలులోకి వచ్చాయి. ఉజ్వల పథకం లబ్దిదారులకు ప్రస్తుతం రూ. 500 గా ఉన్న గ్యాస్ సిలిండర్‌కు ఇక రూ. 550 చెల్లించాలి. అలాగే సాధారణ వినియోగదారులకు ప్రస్తుతం 803 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్‌కు ఇక 853 రూపాయలు చెల్లించాలి. హైదరాబాద్, సికింద్రాబాద్‌లో ప్రస్తుతం




గ్యాస్ సిలెండర్‌కు రూ. 855 రూపాయలు చెల్లిస్తున్న వినియోగదారులు ఇక రూ. 905 చెల్లించవలసి ఉంటుంది. చమురు మార్కెటింగ్ కంపెనీలు ఏటా 43 వేల కోట్ల రూపాయలు నష్టపోతున్న కారణంగానే ఎల్ పిజీ ధరలు పెంచవలసి వచ్చినట్లు కేంద్రమంత్రి హర్దీప్ పురి వివరించారు.

# ఒంటిమిట్టలో విభిన్నంగా సీతారాముల కళ్యాణోత్సవం



## నేపాల్ ప్రాంతంలోనే మిథిలా నగరంగా ప్రచారం

**కడప,ఏప్రిల్9:** ఒంటిమిట్ట రామాలయంలో భిన్నంగా బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. భద్రాచలంతో పాటు దేశమంతా శ్రీరామనవమి వేడుకలు, కళ్యాణోత్సవాలు జరుగుతాయి. కానీ ఇక్కడ మాత్రం అందుకు భిన్నంగా నిర్వహిస్తారు. ఒంటిమిట్టలో ఈ నెల 11న సీతారాముల కల్యాణత్సవాన్ని పండగ వాతావరణంలో నిర్వహించేందకు ఏర్పాట్లు చేశారు. ఏకశిలానగరిలో శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 11న తితిదే ఆధ్వర్యంలో నిర్వహించే కల్యాణోత్సవం ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాములోరి పెళ్లి క్రతువులో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. సీతారాముల కల్యాణోత్సవానికి సీఎం చంద్రబాబు హాజరవుతున్నారు. ఇకపోతే చరిత్రలోకి వెళితే...రాముడి కథే రామాయణం. కేవలం శ్రీ సీతారాముల చరిత్రే అనుకుంటే పొరపాటే. జీవినవిధాన్ని తెలిపే మాహాకావ్యం. రామాయణంలో ప్రధాన ఘట్టాల్లో సీతారాముల కళ్యాణం ఒకటి. అసలు ఈ కళ్యాణం మొదట ఎక్కడ జరిగింది... కౌశల్యా తనయుడు శ్రీరాముడు అయోధ్యలో జన్మించాడు. సీతమ్మ తల్లి మిథిలానగరంలో జన్మించింది. రాముడి మామగారైన జనకుడు పాలించిన రాజ్యమే మిథిలా నగరం. బీహార్ నుంచి నేపాల్ వరకూ ఈ మిథిలా రాజ్యం విస్తరించి ఉందని చెబుతారు. ఈ రాజ్యాన్ని విదేహా రాజ్యం అని కూడా పిలిచేవారట. ఆ పేరుమీదే సీతాదేవికి వైదేహి అనే పేరువచ్చింది. అప్పట్లో జనకుడు ఉన్న రాజధానే ప్రస్తుతం నేపాల్లో ఉన్న జనక్ పూర్ అని ప్రజల నమ్మకం. సీతాదేవి జన్మించిన ప్రాంతం ఇదేనన్న విషయం కాలక్రమేణా ప్రజలు మర్చిపోయారు. సుర్కిశోర్దాస్ అనే సన్యాసికి 1657లో ఇక్కడ సీతాదేవి విగ్రహాలు లభించడంతో, ఇక్కడి ప్రజలు తమ చరిత్రను తిరిగి గుర్తుచేసుకోవడం మొదలుపెట్టారు. ఆ చరిత్రకు చిహ్నంగా 1910లో వృషభాను అనే నేపాల్ రాణి 'జానకీ మందిర్' పేరుతో ఓ ఆలయాన్ని నిర్మించారు. వేల గజాల విస్తీర్ణంలో, 150 అడుగుల ఎత్తున్న ప్రాకారంతో, పాలరాతి గోడలూ, అద్దాల మేడలతో నిర్మించిన ఈ ఆలయానికి అప్పట్లో తొమ్మిది లక్షల రూపాయలు ఖర్చయిందట. అందుకనే ఈ ఆలయానికి 'నౌ లాఖ్ మందిర్' అన్న పేరు కూడా ఉంది. జానకీమందిర్ నిర్మించిన ప్రాంతంలోనే సీతాదేవి శివ ధనుస్సుని పూజించిందని చెబుతారు. సీతారాముల కళ్యాణం జరిగింది కూడా ఈ స్థలంలోనే అని భక్తుల విశ్వాసం. అందుకనే జానకీమందిరంలోని నైరుతి దిక్కున పెద్ద వివాహ మండపాన్ని నిర్మించారు. ఏటా మార్గశిర మాసం శుక్ల పంచమి రోజున ఇక్కడ వైభవంగా సీతారామ కళ్యాణం నిర్వహిస్తారు. ఆ రోజే సీతారాముల వివాహం జరిగిందని అక్కడి ప్రజల నమ్మకం. కానీ తెలుగువారు శ్రీరామనవమి రోజునే ఆయన కళ్యాణం నిర్వహించుకోవడం ఇక్కడి ఆనవాయితీగా వస్తోంది. ఈ జనక్ పూర్ కి 18 కిలోమీటర్ల దూరంలో 'ధనుషధామ్' అనే ప్రాంతం ఉంది. రాముడు విరిచిన శివుని ధనుస్సు ఇక్కడే పడిందని భక్తుల విశ్వాసం. ఇంతకీ చెప్పేదేంటంటే రాముడి కళ్యాణం జరిగిన ప్రదేశమే జనక్ పురి. నేపాల్ వెళ్లినవారిలో శ్రీరామచంద్రుడి భక్తులు ఈ ఆలయాన్ని

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ప్రకృతి విధ్వంసానికి నష్టపోయిన అరటి తోట నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని వేడుకొన్న బాధిత రైతులు



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 08 :** వెంకటా పూర్ మండల కేంద్రానికి చెందిన పిట్టల సురేష్ , పిట్టల పిట్టల నారాయణకు చెందిన పాలంపేట రోడ్ లోనే కొగ్గాని కుంట పక్కన గల పొలంలో మూడు ఎకరాలు అరటి తోట సాగు చేస్తున్నారు నిన్న వచ్చిన సుడి గాలి విధ్వంసానికి ఇంకో 30 రోజుల్లో చేతుకొచ్చే అరటి గెలలు అరటి తోట పూర్తిగా కుప్పకూలిపోవడం జరిగింది చేతికొచ్చిన పంట నష్టపోవడంతో బాధిత రైతులు పిట్టల నారాయణ పిట్టల సురేష్ ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు మంత్రి సీతక్క కరుణించి ఆదుకొని మూడు ఎకరాలకు గాను ఆరు లక్షల నష్ట పరిహారం చెల్లించాలని బాధిత రైతులు మంత్రి సీతక్కను వేడుకుంటున్నారు హార్టికల్చర్ అధికారులు మరియు వ్యవసాయ అధికారులు కుప్పకూలిపోయిన అరటి తోటను సందర్శించి తగు రిపోర్టు పంపగలరని వేడుకుంటున్నాము

## రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న రామకృష్ణ



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 08 :** మంగపేట మండలం తిమ్మాపురం గ్రామంకు చెందిన పోలబోయిన రమాదేవి అనే డెలివరీ పేషంట్‌కు అత్యవసరం ఎ పాజిటివ్ రక్తం కావాలన్నా విషయం తెలుసుకున్న రామకృష్ణ వెంటనే ఏటూరునాగారం ప్రభుత్వ హాస్పిటల్ వెళ్లి రక్తదానం చేసారు. ఈ సందర్భంగా గంపల శివ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానంఅని, ప్రతి ఒక్కరు రక్తదానం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంపల శివ,నరేష్,హాస్పిటల్ సిబంది పాల్గొన్నారు

## అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుంది



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 08 :** ములుగు జిల్లాలో నిన్న కురిసిన వర్షానికి నష్టపోయిన రైతుల పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి అందించాలని కలెక్టర్ ను ఆదేశించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాబి. వృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క తడిచిన ప్రతి గింజ ను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది రైతు లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు మండలాల వారికి అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేయాలి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామాల్లో అధికారులతో పర్యటించి రైతులకు అండగా ఉండాలి నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం అందిస్తామని మంత్రి సీతక్క అన్నారు

## ఊట్ల తోగు గోత్తికోయ గూడెంను సందర్శించిన ఆర్ ఆర్ డబ్ల్యు ఎస్ డిఇ సునీత



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 08** :పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు మంగళవారం వెంకటాపూర్ మండలం బూరుగుపేట గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో గల ఊట్ల తోగు గోత్తికోయ గూడెంను ఆర్ డబ్ల్యు ఎస్ డి ఇ సునీత సందర్శించారు. సుమారు 10 కిలోమీటర్ల మేర అటవీ ప్రాంతం లో బండిపై వెళ్లిన డి ఇ సునీత ముందు గా గ్రామస్తులతో మాట్లాడి తాగు నీటి సమస్యలను అడిగితెలుసుకున్నారు. అదేవిదంగా తాగు నీటి సమస్య పరిష్కారం కొరకు చేపట్టాలసిన ఏర్పాట్లను పరిశీంచారు. అనంతరం డి ఇ సునీత గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గోత్తి కోయ గుడాల్లో తాగు నీటి సమస్య ఉండకూడదనే ఉదేశ్యం తో మంత్రి సీతక్క ఆదేశాల మేరకు గోత్తి కోయ గుడాల్లో పర్యటించడం జరుగుతుందని ఆమె తెలిపారు. అందులో భాగంగానే తాము ఊట్ల తోగు గోత్తి కోయ గూడెం ను సందర్శించటం జరిగిందని అన్నారు. తాగు నీటి వసతి కల్పించేందుకు ఏర్పాట్లను పరిశీలించటం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఆమె వెంట ఆర్ డబ్ల్యు ఎస్ ఎ ఈ ప్రవీణ్ ఉన్నారు.ద

## బాదం తింటే మంచిదే... కానీ వీటితో కలిపి తింటేనే ప్రమాదం!



బాదం పప్పులు... ఆరోగ్యానికి మారుపేరు! వీటిని ప్రతిరోజు గుప్పెడు తింటే చాలు, ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు మీ సొంతం అవుతాయి. విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్... ఇలా పోషకాల గని ఈ బాదం. అందుకే వీటిని సూపర్ ఫుడ్ అని కూడా అంటారు. కానీ, ఎంత ఆరోగ్యకరమైన ఆహారమైనా, కొన్నిసార్లు సరైన పద్ధతిలో తీసుకోకపోతే అది విషంగా మారుతుంది. అలాగే, బాదం పప్పులను వాటి పూర్తి ప్రయోజనాలను పొందవచ్చు.బాదం తినేటప్పుడు కొన్ని ఆహారాలను కూడా సమయపూర్వకంగా దూరంగా పెట్టాలి. లేదంటే, మంచి అనుకున్న బాదం కూడా మన ఆరోగ్యానికి మింగుడుకాని ముద్దవుతుంది. అలాంటి ఆహారాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.అధిక ప్రొటీన్ ఆహారాలు బాదంలో ఇప్పటికే పుష్కలంగా ప్రొటీన్ ఉంటుంది. బాదం తినే సమయంలో ఎగ్, మాంసం, పన్నీర్ వంటి అధిక ప్రొటీన్లు ఉన్న ఆహారాలు ఒకేసారి తీసుకుంటే జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. కడుపులో ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు ఎక్కువయ్యే అవకాశం ఉంటుంది. పెరుగుతో కలిపి తినటం పెరుగులోనూ బాదంలోనూ రెండు విభిన్న రకాల ప్రొబయాటిక్స్, పోషకాలు ఉంటాయి. వీటిని కలిపి తింటే కొంతమందికి అలర్జీ, జీర్ణ సమస్యలు, అసిడిటీ రావచ్చు. పైగా, ఇది శరీర ఉష్ణోగ్రతను అసమతుల్యం చేస్తుంది. ఉప్పు గల ఫుడ్స్ బాదం తినేటప్పుడు ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారాలను – చిప్స్, పాకెటెడ్ ఫుడ్స్, పాప్కార్న్ – తినకూడదు. బాదం లో కూడా కొంతమేర సోడియం ఉండే అవకాశం ఉంది, ముఖ్యంగా రోస్టెడ్, సాల్టెడ్ బాదం అయితే. ఇది బీపీ సమస్యలు కలిగించవచ్చు.ఖాళీ కడుపున బాదం తినడం ఖాళీ కడుపున బాదం తినటం వల్ల కొంతమందికి గ్యాస్ట్రిక్, అసిడిటీ సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. బాదం కొవ్వు పదార్థాల వల్ల కడుపులో గోరువెచ్చదనం పెరగవచ్చు. కావున కొంచెం తినిపిన తర్వాత తీసుకోవడం మంచిది. ఆమ్లత కలిగించే ఆహారాలు టమోటా, సిట్రస్ ఫలాలు (నిమ్మ, కిన్నం), పెరుగు వంటి ఆహారాలు బాదం తిన్న తర్వాత తీసుకుంటే అసిడిటీ పెరగొచ్చు. ఇది శరీరంలో జీర్ణ క్రియలపై ప్రభావం చూపుతుంది. చాక్లెట్ లేదా కాఫీ బాదం తిన్న తర్వాత మళ్లీ చాక్లెట్ లేదా అధిక కాఫీ తీసుకుంటే, ఇది నిద్రలేమి, గుండె వేగం పెరగడం వంటి సమస్యలు కలిగించవచ్చు. ఇవి రెండు కూడ ఉత్సాహ వర్ధకాలు కావడం వల్ల శరీరంపై ఒత్తిడి పెరుగుతుంది.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### బుర్ర వెంకటేష్ గౌడ్





**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 08 :** నిన్న సాయంత్రం అధిక ఈదురుగాలుల ద్వారా చిట్యాల మండలంలోని రామచంద్రపురం గ్రామంలో అరటి తోట ,బొప్పాయి పంటలు నష్టపోయి రైతులను ఆదుకోవాలని ఈరోజు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నష్టపోయిన పంటలను పరిశీలించడం జరిగిందని బిజెపి చిట్యాల మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు రైతుల క్షేమం కోసం మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫసల్ బీమా యోజన పథకాన్ని తీసుకురావడం జరిగిందని దీనిద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని భావించి ఈ పథకాన్ని తీసుకురావడం జరిగిందని కానీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయకుండా నిర్వీర్యం చేసిందని దాని ద్వారా ఎంతో మంది అధిక వర్షపాతం ద్వారా నష్టపోయి చాలా మంది రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకోవడం జరిగిందని గత ప్రభుత్వం ఏ విధంగా రైతులను మోసం చేసిందో ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేసి రైతులకు మేలు చేసే విధంగా చేయాలని లేదంటే రైతులు నష్టపోయి ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడు తుంది అదేవిధంగా ఇప్పుడు పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 5 లక్షల రూపాయలు పంట నష్టపరిహారం చెల్లించాలని భారతీయ జనతాపార్టీ నుండి డిమాండ్ చేస్తున్నామని బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు .ఈ కార్యక్రమంలో కేంసారపు ప్రభాకర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకు ఆర్థిక సహాయం



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 08** విధి ఆడిన వింత నాటకంలో ఇద్దరు చిన్నారుల పరిస్థితి దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది.అమ్మ సంవత్సరం కిందే దూరం అయింది. ఇప్పుడు నాన్న చనిపోవడంతో అభం శుభం తెలియని ఆ ఇద్దరు చిన్నారు లు అనాధలుగా మారారు.ఇది జగిత్యాల జిల్లా లోని ఎండపల్లి మండలం మారేడుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివే బిటుకు వర్షిని, బిటుకు అశ్విత్ అనే ఇద్దరు పిల్లల పరిస్థితి.ఆపన్న హస్తం కోసం వాళ్లు ఎదురుచూస్తున్నారు. దయచేసి మీకు తోచిన సహాయం చేయండి అని వేడుకొంటూ ఆ అనాధ పిల్లలు దాతల సహాయం కోరగా యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ కీలక సభ్యుడు , ఏటూరునాగారంకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ మిత్రులు దాతల సహాయంతో వాట్సాప్ ద్వారా సేకరించిన అమౌంట్ మొత్తము 3500 రూపాయల ఆర్థిక సహాయం ఫోన్ పే ద్వారా వారు చదివే ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు గడ్డం రమేష్ అకౌంట్ కు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్థికంగా సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మహమ్మద్ కరీం, పాశికంటి శైలజ శ్రీనివాస్, నాగరాజు వెనిశెట్టి, మాధవి, చిర్రా శివకుమార్,సాయి తేజస్విని, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , ఊరటి రవికుమార్, పాల్గొనడం జరిగింది.

## పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటాం

**రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**





**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 08 :**అకాల వర్షాల కారణం గా దెబ్బతిన్న పంటల వివరాలను సేకరిస్తున్నామని, పంట నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటు న్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.మంగళవారం మంగపేట మండలం నర్సింహసాగర్ గ్రామంలో అకాల వడగళ్ల వాన కారణంగా దెబ్బతిన్న పంటలను అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భం గా కలెక్టర్ నష్టపోయిన రైతులను నష్టపోయిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ నష్టపరిహారం అందే విషయంలో రైతులు ఎవరు ఆందోళన చెందావద్దని,దెబ్బతిన్న పంటల వివరాలను సేకరించి వెంటనే తమకు అందజేయాలని సంబంధిత వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతిన్న పంటల వివరాలను అందచేయాలని ఆదేశించడం జరిగిందని, నష్టపోయిన రైతుల వివరాలను సేకరిస్తున్నామని వివరించారు.అనంతరం మల్లూరు లోని శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామీ దేవాలయంను కలెక్టర్ సందర్శించి, మే నెలలో జరుగనున్న బ్రహ్మోత్సవాలకు కావలసిన ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రంప్ మరో సంచలనం- దేశం వీడకపోతే రోజుకు వెయ్యి డాలర్ల ఫైన్..!



అమెరికాలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వలసదారులపై కొరడా ఝుళిపిస్తున్నారు.అమెరికా ఫస్ట్ నినాదంతో అధికారంలోకి వచ్చిన ట్రంప్.. అందుకు తగ్గట్టుగానే దేశంలో నిరుద్యోగితకు కారణమవుతున్న వలసదారుల్ని తనిఖీలు, అరెస్టులతో బెంబేలెత్తిస్తున్నారు.సొంత ఖర్చుతో విదేశాలకు పంపేస్తున్నారు.ఇది చాలదన్నట్లుగా అన్ని అనుమతులతో అమెరికా వీసాలు, గ్రీన్ కార్డులు పొందిన వారిని సైతం తనిఖీలు చేస్తూ గతంలో అక్రమాలకు పాల్పడ్డారేమో గుర్తించే పనిలో ఉన్నారు. ఇప్పుడు వీటన్నింటికీ పరాకాష్టగా అమెరికా వీడకపోతే జరిమానాలు విధించేందుకు సిద్దమవుతున్నారు.అమెరికాలో అక్రమ వలసదారులపై ఉక్కు పాదం మోపుతున్న ట్రంప్ సర్కార్.. ఈ ప్రక్రియను మరింత దూకుడుగా ముందుకు తీసుకెళ్లేందుకు సిద్దమవుతోంది. ఇందులో భాగంగా అక్రమ వలసదారులపై తనిఖీలను మరింత ముమ్మరం చేయబోతున్నారు. అంతే కాదు అక్రమ వలసదారులుగా ఓసారి గుర్తించి దేశ బహిష్కరణ ఉత్తర్వులు ఇచ్చిన తర్వాత దేశం వీడకపోతే రోజువారీగా జరిమానాలు విధించే దిశగా ట్రంప్ అడుగులు వేస్తున్నారు.వాషింగ్టన్ -రాయిటర్స్ వార్తా కథనాల ప్రకారం వలసదారులను దేశ బహిష్కరణ ఉత్తర్వులు ఇచ్చాక అమెరికాను విడిచి వెళ్లకపోతే రోజుకు 998 డాలర్ల వరకు జరిమానా విధించాలని, వారు చెల్లించకపోతే వారి ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని ట్రంప్ ప్రభుత్వం యోచిస్తోంది.1996 నాటి చట్టం ప్రకారం ఈ జరిమానాలు విధించబోతున్నట్లు తెలుస్తోంది. దీనిని 2018లో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదటిసారి పదవీకాలంలో అమలు చేశారు. ఇప్పుడు మరోసారి ట్రంప్ ఆ విధానాన్ని అమలు చేసేందుకు సిద్దమవుతున్నారు. వలసదారులపై మిలియన్ డాలర్ల కంటే ఎక్కువ జరిమానాలు విధించే అవకాశం ఉన్నట్లు ట్రంప్ ప్రభుత్వంలో సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. జరిమానాలు చెల్లించని వలసదారుల ఆస్తిని స్వాధీనం చేసుకోవడాన్ని కూడా ట్రంప్ పరిపాలన సిద్ధమవుతోందని రాయిటర్స్ తెలిపింది. అమెరికాలో వలసదారులు గతంలో చట్టవిరుద్ధంగా సీబీపీ వన్ అని పిలువబడే మొబైల్ యాప్‌ను వాడారని, ఇప్పుడు ట్రంప్ ప్రభుత్వం దాన్ని సీబీపీ హోమ్‌గా రీబ్రాండ్ చేసినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు అమెరికా నుంచి వలసల బహిష్కరణ విషయంలో గతంలో ట్రంప్ సర్కార్ తీసుకున్న నిర్ణయాలపై దాఖలైన కేసుల పై వివిధ స్థానిక కోర్టులు ఇచ్చిన తీర్పుల్ని సుప్రీంకోర్టు ఇవాళ నిలిపేసింది.దీంతో వలసదారుల బహిష్కరణను తిరిగి ప్రారంభించడానికి ట్రంప్ సర్కార్ కు అనుమతి లభించింది. వలసల విషయంలో డొనాల్డ్ ట్రంప్ కఠినమైన విధానానికి ఇది పాక్షిక విజయమని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.సుప్రీంకోర్టు నిర్ణయంతో వలసదారుల బహిష్కరణకు 1798 నాటి గ్రహాంతర శత్రువుల చట్టాన్ని ఉపయోగించడాన్ని కొనసాగించడానికి కూడా అనుమతి లభించింది.

# ఇదేమి వేలం బాబోయ్.. చైనాలో 100 టన్నుల మొసళ్ల విక్రయం!



సాధారణంగా జంతువులంటే కుక్కలు, పిల్లులు, ఆవులు, గేదెలు లాంటివి గుర్తుకొస్తాయి. వాటిని పెంచుకోవడం, అమ్మడం, కొనడం గురించి వింటాం. కానీ మొసళ్ళను కొనడం గురించి ఎప్పుడైనా విన్నారా? వినడానికి ఆశ్చర్యంగా, వింతగా ఉన్నా ఇది నిజం కాబోతోంది. చైనాలో వంద టన్నుల మొసళ్ళను వేలం వేయడానికి సిద్ధంగా ఉన్నారు. అవును, మీరు విన్నది నిజమే! చైనాలోని షెంజెన్ కోర్టు ఏకంగా 100 టన్నుల సియామీస్ మొసళ్ళను వేలం వేస్తోంది.

**వేలం ఎప్పుడు, ఎలా?**

ఈ వేలం ప్రక్రియ మార్చి 10న ప్రారంభమై మే 9 వరకు కొనసాగుతుంది. వేలం ప్రారంభ ధర 4 మిలియన్ యువాన్లు (సుమారు రూ.4.7 కోట్లు). అయితే, ఇక్కడ ఒక ట్విస్ట్ ఉంది. మొసళ్ళను కొనుగోలు చేసిన వారు వాటిని స్వయంగా తీసుకెళ్లాలి.వాటి బరువు, రవాణా ఖర్చులు అన్నీ కొనుగోలు దారులే భరించాలి. మొసళ్ళను కొనాలంటే ప్రతి ఒక్కరికీ అవకాశం లేదు. మొసళ్ళను కృత్రిమంగా పెంచడానికి లైసెన్స్ ఉండాలి. వాటితో సురక్షితంగా పనిచేయడానికి ప్రత్యేకమైన సదుపాయాలు, రవాణా మార్గాలు కూడా ఉండాలి.

**ఎందుకీ వేలం?** గ్వాంగ్‌డాంగ్ హాంగ్యి క్రోకోడైల్ ఇండస్ట్రీ కంపెనీ 2005లో మో జున్‌రాంగ్ అనే వ్యక్తిచే స్థాపించబడింది. అతను ఒకప్పుడు "క్రోకోడైల్ గాడ్"గా పిలువబడేవాడు. కానీ అప్పులు తీర్చలేక పోవడంతో అతని ఆస్తులను కోర్టు వేలం వేస్తోంది. గతంలో జనవరి, ఫిబ్రవరి నెలల్లో కూడా వేలం వేయడానికి ప్రయత్నించారు. కానీ ఎక్కువ ధర కారణంగా ఎవరూ ముందుకు రాలేదు. అలీబాబా యొక్క జ్యుడీషియల్ వేలం సైట్‌లో ఈ ప్రయత్నాన్ని 4,000 మందికి పైగా చూశారు. కానీ ఇంతవరకు ఎవరూ బిడ్ వేయడానికి నమోదు చేసుకోలేదు. మొసళ్ళ పెంపకం ఒక ప్రమాదకరమైన వ్యాపారమా? చైనాలో మొసళ్ళను మాంసం, చర్మం, సౌందర్య సాధనాల కోసం పెంచుతారు. వీటిని వైన్, సాంప్రదాయ వైద్యంలో కూడా ఉపయోగిస్తారు. 2003 నుండి సియామీస్ మొసలిని చైనాలో వాణిజ్యపరంగా పెంచుతున్నారు.

నెటిజన్ల స్పందన: ఈ విషయంపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. కొందరు ఆశ్చర్యం వ్యక్తం చేస్తే, మరికొందరు హాస్యోక్తులు విసురుతున్నారు. "ఇది చాలా భయానకంగా ఉంది. వీటిని ఎవరు కొంటారు?" అని ఒక నెటిజన్ ప్రశ్నించాడు. "ఇది సాధారణ వ్యక్తికి కాదు.. దీని కోసం ఒక పెద్ద పరిశ్రమనే ఉండాలి," అని మరొకరు కామెంట్ చేశారు. గతంలో నవంబర్‌లో ఒక తుఫాను కారణంగా గ్వాంగ్‌డాంగ్‌లోని మావోమింగ్‌లో ఒక ఫామ్ నుండి 70 మొసళ్ళు తప్పించుకున్నాయి. అప్పుడు సోషల్ మీడియాలో మొసళ్ళు రహదారులపై తిరుగుతున్న వీడియోలు వైరల్ అయ్యాయి. ఏది ఏమైనా, మొసళ్ళను వేలం వేయడం అనేది ఒక వింత అనుభవం. దీనికి ఎవరైనా ముందుకు వస్తారో లేదో వేచి చూడాలి. ఒకవైపు భయం, మరోవైపు ఆసక్తికరమైన వ్యాపారం.. ఈ వేలం ఎలా ముగుస్తుందో చూడాలి!

# డైనోసర్ లను కూడా పుట్టిస్తారా
## జురాసిక్ పార్క్ నిజం అవ్వుతుందా



**హైదరాబాద్:**సుమారు 10 వేల సంవత్సరాల క్రితం భూమిపై నుంచి పూర్తిగా అంతరించిపోయిన 'డైర్ ఓల్ఫ్' జాతి తోడేళ్లను శాస్త్రవేత్తలు మళ్లీ సృష్టించారు. 'కలోసల్ బయోసైన్సెస్' అనే సంస్థకు చెందిన పరిశోధకులు 72 వేల సంవత్సరాల నాటి శిలాజాలం నుంచి సేకరించిన డీఎన్ఏ ఉపయోగించి మూడు డైర్ ఓల్ఫ్ కూనలను పుట్టించడంలో విజయం సాధించారు. ఈ విషయం ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది.డైర్ ఓల్ఫ్లు నేడు మనం చూస్తున్న సాధారణ తోడేళ్ల కంటే ఎన్నో రెట్లు పెద్దవిగా ఉండేవని, అంతేకాకుండా అవి చాలా క్రూరమైన స్వభావాన్ని కలిగి ఉండేవని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. వాటి బలమైన దవడలు, పెద్ద శరీర పరిమాణం అప్పట్లో ఇతర జంతువులకు భయంకరమైన ముప్పుగా ఉండేవి.అయితే, అంతరించిపోయిన ఒక భయంకరమైన జంతువును మళ్లీ సృష్టించడం పట్ల పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నేటి పర్యావరణ వ్యవస్థలో ఈ కొత్త తోడేళ్లు ఎలా మనుగడ సాగిస్తాయో, ఇతర జంతువులపై ఎలాంటి ప్రభావం చూపుతాయో అనే విషయాలపై భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది ఇది పర్యావరణ సమతుల్యతకు ప్రమాదం కలిగించవచ్చని వాదిస్తుంటే, మరికొందరు అంతరించిపోయిన జాతులను తిరిగి పుట్టించడం ద్వారా జీవవైవిధ్యాన్ని కాపాడవచ్చని అంటున్నారు. కొందరేమో డైనోసర్లను మళ్లీ పుట్టిస్తారా.. జురాసిక్ పార్క్ నిజం అవుతుందా అని ఈ వార్త తెలిసిన వాళ్లు కామెంట్స్ చేస్తున్నారు.ఏది ఏమైనప్పటికీ, కలోసల్ బయోసైన్సెస్ పరిశోధకులు సాధించిన ఈ విజయం జీవశాస్త్రంలో ఒక మైలురాయిగా పరిగణించబడుతోంది. భవిష్యత్తులో మరిన్ని అంతరించిపోయిన జాతులను తిరిగి పుట్టించేందుకు ఇది మార్గం చూపవచ్చని భావిస్తున్నారు. కానీ, ఇలాంటి ప్రయత్నాలు చేసే ముందు పర్యావరణపరమైన చిక్కులను పూర్తిగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# భయపెట్టిన హెలికాప్టర్.. కారులో వెళ్లిపోయిన జగన్



**సత్యాసాయి జిల్లా :**మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి భద్రతపై ఆ పార్టీ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా మాజీ సీఎం భద్రతను తగ్గించేస్తోందని ఆరోపిస్తోంది. మంగళవారం సత్యాసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో పర్యటించిన జగన్ కు సరైన భద్రత కల్పించలేదని వైసీపీ విమర్శించింది. అరకొరగా పోలీసు బందోబస్తు కల్పించడంతో జనం తాకిడి ఎక్కువై జగన్ వచ్చిన హెలికాప్టర్ విండ్ షీల్డ్ పగిలిపోయిందని వైసీపీ చెబుతోంది. దీంతో తిరుగు ప్రయాణంలో జగన్ హెలికాప్టర్ లో కాకుండా రోడ్డు మార్గాన బెంగళూరు వెళ్లాల్సివచ్చిందని వైసీపీ తెలిపింది.మాజీ సీఎం జగన్మోహనరెడ్డి భద్రతపై ప్రభుత్వం ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని వైసీపీ ఆరోపిస్తోంది. రామగిరి పర్యటనకు వెళ్లిన జగన్ బందోబస్తుకు సరైన భద్రత కల్పించలేదని ఆ పార్టీ ఓ ప్రకటనలో ఆరోపించింది. హెలిప్యాడ్ వద్ద సరిపడా బందోబస్తు లేకపోవడం, జనం తాకిడి పెరిగి హెలికాప్టర్ విండ్ షీల్డ్ దెబ్బతినడంపై వైసీపీ ఆందోళన వ్యక్తం చేస్తోంది. మాజీ సీఎం జగన్ కు కనీస భద్రత కల్పించే బాధ్యత ప్రభుత్వానికి లేదా? అంటూ ప్రశ్నిస్తోంది.రామగిరి పర్యటనలో చోటుచేసుకున్న ఘటన తర్వాత వైసీపీ ఓ ప్రకటన విడుదల చేసింది. భద్రత లేకపోవడం వల్ల హెలికాప్టర్ విండ్ షీల్డ్ పగిలిపోయాయి. వీఐపీ సెక్యూరిటీ దృష్ట్యా తాము హెలికాప్టర్ నడపలేమని పైలట్ చేతులెత్తేయడంతో మరో గత్యంతరం లేక మాజీ సీఎం జగన్ రోడ్డుమార్గంలో బెంగళూరు వెళ్లారంటూ ఆ ప్రకటనలో పేర్కొంది. గతంలో కూడా మాజీ సీఎం జగన్ బందోబస్తులో లోటుపాట్లు జరిగాయని తెలిపింది. వినుకొండలో వైసీపీ కార్యకర్త రషీద్ హత్య నేపథ్యంలో ఆ నియోజకవర్గానికి వెళ్లిన మాజీ సీఎం జగన్ కు డొక్కు కారు సమకూర్చారంటూ గుర్తుచేస్తోంది. అదేవిధంగా గత నెలలో గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లిన సందర్భంలోనూ సరిపడా సెక్యూరిటీ కల్పించలేదని చెబుతోంది. జగన్ భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదుచేసిన వైసీపీ, తాజా పరిణామం తర్వాత మరోమారు కేంద్రం పెద్దలను కలిసి జగన్ బందోబస్తుపై తమ ఆందోళన తెలియజేయాలని నిర్ణయించారంటున్నారు.

# వైద్య రంగంలో మరో మైలురాయి..
## క్యాన్సర్ చికిత్సను మార్చేస్తున్న భారతీయ శాస్త్రవేత్తలు




**యూకే :**క్యాన్సర్ అనేది చాలా డేంజర్ రోగం అని మనందరికీ తెలుసు. అయితే, మన దేశానికి చెందిన సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్ట్మెంట్ కింద పనిచేసే ఇన్స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్డ్ స్టడీ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ శాస్త్రవేత్తలు ఒక మంచి పని చేశారు. వాళ్లు కొత్త రకం చిన్న చిన్న అయస్కాంతపు రేణువుల్ని (నానోపార్టి కల్స్) తయారు చేశారు. ఇవి క్యాన్సర్ ట్రీట్మె ంట్కు బాగా హెల్ప్ చేస్తాయట.ఈ నానోపార్టికల్స్ను వాడి తయారుచేసిన అయస్కాంతపు సిస్టమ్ క్యాన్సర్ కణాల వేడిని పెంచి ట్రీట్ చేస్తుంది. దీన్ని అయస్కాంత హైపర్థెర్మియా అంటారు. క్యాన్సర్ చాలా ప్రమాదకరమైన రోగాల్లో ఒకటి. ఇప్పుడున్న ట్రీట్మెంట్ పద్ధతుల్లో రేడియేషన్, కీమోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, స్టెమ్ సెల్ ట్రాన్స్ప్లాంటేషన్ బాగా పనిచేస్తాయి.నానోపార్టికల్స్ను తయారు చేయడం కష్టంఅయితే ఈ ట్రీట్మెంట్స్లో చాలా సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. ఖరీదు కూడా ఎక్కువ. చాలా మందికి ఇవి అందుబాటులో ఉండవు. అందుకే టీమ్ నానోమాగ్నెట్లపై దృష్టి పెట్టింది. ఇవి క్యాన్సర్ కణాలను వేడి చేసి చంపేస్తాయి (హైపర్థెర్మియా). ఈ ట్రీట్మెంట్లో సైడ్ ఎఫెక్ట్స్ తక్కువగా ఉంటాయి. బయటి నుండి అయస్కాంత క్షేత్రంతో దీన్ని కంట్రోల్ చేయవచ్చు. నానోమాగ్నెట్ల సైజు, ఇతర ప్రాపర్టీస్ వాటి వేడిని పుట్టించే శక్తిపై నేరుగా ప్రభావం చూపుతాయి. అందుకే మంచిగా వేడిని పుట్టించే, శరీరానికి హాని చేయని నానోపార్టికల్స్ను తయారు చేయడం కష్టం.అందుకోసం ఈ టీమ్ ఒక పాత కెమికల్ పద్ధతిని ఉపయోగించి, కొన్ని ప్రత్యేకమైన పదార్థాలు కలిపిన చిన్న చిన్న కోబాల్ట్ క్రోమైట్ అయస్కాంతపు రేణువుల్ని తయారు చేసింది. ఈ రేణువుల్ని ఒక ద్రవంలా చేసి, బయటి నుండి అయస్కాంత క్షేత్రాన్ని అప్లై చేసినప్పుడు అవి వేడిని పుట్టించాయి.46 డిగ్రీల వరకు వేడిపరిశోధకులు ఏం చెప్పారంటే, "ఈ అయస్కాంత నానోపార్టికల్స్ వేడిని పుట్టించే పద్ధతిని క్యాన్సర్ కణాల ట్రీట్మెంట్లో వాడొచ్చు. ఒక నిర్దిష్ట టైమ్ వరకు కణం వేడిని 46 డిగ్రీల సెల్సియస్ వరకు పెంచితే, క్యాన్సర్ ఉన్న చోట ఆ కణాలు చనిపోతాయి (నెక్రోసిస్).

# కల్తీ కల్లు తాగి 58 మందికి అస్వస్థత

**కామారెడ్డి :** కామారెడ్డి జిల్లాలో కల్తీ కల్లు తీవ్ర కలకలం రేపింది. సోమవారం కల్తీ కల్లు తాగి తొలుత 15 మంది అస్వస్థతకు గురయ్యారు. నస్రుల్లా బాద్ మండలం అంకోల్, అంకోల్ తండా, దుర్కి, బీర్కూర్ దామరంచ గ్రామాల్లో కల్తీ కల్లు తాగిన బాధితులు అనారోగ్యానికి గురయ్యారు. కల్తీ కల్లు ప్రభావంతో మతిస్థిమితం కోల్పోయి వింతగా ప్రవర్తిస్తుం డడంతో వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. బాన్సువాడ, నిజామాబాద్ జిల్లా ఆసుపత్రికి కల్లు బాధితులను తరలించారు. అక్కడ వైద్యులు చికిత్సను ప్రారంభించారు.

# ఎన్డీఏ సర్కారులో ఏపీకి మరీ ఇంత అన్యాయమా



**విజయవాడ :**కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏపీకి అన్యాయం చేస్తుందా? అంటే ఓ విషయంలో తీరని అన్యాయమే జరుగుతుందని నవ్యాంధ్ర వాసులు వాపోతున్నారు. 2014 నుంచి దేశాన్ని పాలిస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం ఏపీ మెట్రో రైలు ప్రాజెక్టుకు నిధుల విడుదల చేయడంలో జాప్యం చేయడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం మనగడకు ప్రధాన స్తంభంలా నిలిచిన ఏపీకి ఇప్పటికైనా న్యాయం చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది. కాగితాలకే పరిమితమైన విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులకు మోక్షం కల్పించాలని కోరుతున్నారు.దేశంలో 2014 తర్వాత మెట్రో రైల్ ప్రాజెక్టుల్లో వేగం పెరిగింది. గతంలో కేవలం మెట్రో నగరాలకే పరిమితమైన మెట్రో రైలు మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ద్వితీయ శ్రేణి నగరాలకు కూడా విస్తరించింది. పట్నా, కొచ్చి, భువనేశ్వర్ వంటి నగరాలకు మెట్రో రావడం దీనికి ఉదాహరణగా చెబుతున్నారు. ఈ క్రమంలోనే ఏపీలోని విజయవాడ, విశాఖలకు మెట్రో ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. అయితే పదకొండేళ్లుగా ఈ ప్రాజెక్టులు ప్రతిపాదన దశల్లోనే ఉండిపోవడంపై విచారణ వ్యక్తమవుతోంది. ఈ రెండు నగరాలతోపాటుగా ప్రతిపాదన చేసిన ఇతర నగరాల ప్రాజెక్టులు నిర్మాణాలు పూర్తయ్యే దశకు చేరుకోవడం ఏపీ వాసులను ఆవేదనకు గురిచేస్తోందని చెబుతున్నారు. ఎన్డీఏ ప్రభుత్వ నిర్లక్ష్యంతో దక్షిణ భారతదేశంలో మెట్రో రైలు లేని ఏకైక రాష్ట్రంగా ఏపీ నిలిచిపోయిందని ఆవేదన చెందుతున్నారు.దక్షిణ భారత్ లో ఐదు ప్రధాన రాష్ట్రాలు ఉండగా, తెలంగాణకు హైదరాబాద్ మెట్రో, తమిళనాడుకు చెన్నై మెట్రో, కేరళకు కొచ్చి మెట్రో, కర్ణాటకకు బెంగళూరు మెట్రో ఉన్నాయి. కానీ, ఏపీకి ఇంతవరకు మెట్రో లేదు. గత పదేళ్లుగా వెనకబడిన మెట్రో ప్రాజెక్టును ఇప్పటికైనా పట్టాలెక్కించాలని డిమాండ్ వినిపిస్తోంది. ఏపీలోని వైజాగ్, విజయవాడ కన్నా చిన్న నగరాలైన బిహార్ రాజధాని పట్నా, ఒడిశా రాజధాని భువనేశ్వర్ కు మెట్రో ఉందని, కానీ, ఏపీలో వయబులిటీ ఉన్న విశాఖ, విజయవాడకు మెట్రో సౌకర్యం లేకపోవడం లోటుగా అభివర్ణిస్తున్నారు. అదేవిధంగా కేరళకు రాజధాని కూడా కాని కొచ్చిలో మెట్రో ఉండటం, ఆ నగరం జనాభా విశాఖ, విజయవాడ కన్నా తక్కువగా ఉండటాన్ని గుర్తు చేస్తున్నారు.ఈ పరిస్థితుల్లో ఎన్డీఏ కీలక భాగస్వామిగా ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి విజయవాడ, విశాఖ మెట్రోకు నిధులు సాధించేలా అడుగులు వేయాలంటున్నారు. పదేళ్లుగా ఊరిస్తున్న విశాఖ, విజయవాడ మెట్రోపై చంద్రబాబుకు ఆసక్తి ఉన్నా, ప్రాజెక్టుకు కనీసం భూ సేకరణ కూడా చేపట్టకపోవడం నిరాశకు గురిచేస్తోందని అంటున్నారు. కాగితాలపై తప్ప మరెక్కడా కనిపించని మెట్రోకు సీఎం చంద్రబాబే దారులు వేయాలనే డిమాండు వినిపిస్తోంది. ప్రస్తుతం విజయవాడ, విశాఖ నగరాల్లో నగర ప్రయాణం నరకంగా మారుతోంది. గంటల కొద్ది ట్రాఫిక్ జామ్ లతో ప్రజలు విసిగిపోతున్నారు. రాజధాని అమరావతికి పక్కనే ఉన్న విజయవాడలో రద్దీ రోజురోజుకు పెరిగిపోతోంది. దీంతో వాయు కాలుష్యం పెరిగిపోతోంది. దీని నివారణకు మెట్రోయే మార్గమనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.2014లోనే ప్రతిపాదించిన మెట్రోకు రాష్ట్ర ప్రభుత్వం అప్పట్లోనే స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఏర్పాటు చేసింది. విజయవాడ మెట్రోకు 8 అంతర్జాతీయ సంస్థలు ఆసక్తి చూపాయి. జర్మనీకి చెందిన బ్యాంకు రుణం ఇవ్వడానికి ముందుకు వచ్చింది. ఇక విశాఖ మెట్రో కోసం కొరియన్ బ్యాంకు రుణమిస్తామని చెప్పింది. 2017లో బిడ్డింగ్ దశకు చేరుకున్న విశాఖ మెట్రో ఆ తర్వాత ఒక్క అడుగు ముందుకు పడలేదని అంటున్నారు. గత ప్రభుత్వం వీటిపై ఆసక్తి చూపకపోవడంతో ఎటువంటి కదలికకు నోచుకోలేకపోయింది. ఇప్పుడైనా కూటమి ప్రభుత్వం మెట్రో ప్రాజెక్టుల వేగం పెంచాలని డిమాండ్ వినిపిస్తోంది.

# గవర్నర్ గిరీ చెల్లదు.. సుప్రీం సంచలన తీర్పు

**తమిళనాడు:**తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి తీరును తప్పుపడుతూ, ఆయన పెండింగులో పెట్టిన 10 బిల్లులను ఆమోదిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గత కొంతకాలంగా రాష్ట్రంలో ఎన్నికైన ప్రజాప్రభుత్వంతో కయ్యానికి కాలుదు వ్వుతున్న గవర్నర్ రవికి సుప్రీం తీర్పుతో షాక్ ఇచ్చినట్లైంది. కేంద్ర ప్రభుత్వమే సుప్రీం అన్నట్లు డీఎంకే ప్రభుత్వానికి కంట్లో నలుసులా మారిన గవర్నర్ రవిపై తమిళనాడులో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నా యంటున్నారు. ఈ పరిస్థితుల్లో ఆయన వ్యవహారశైలిని ప్రశ్నిస్తూ సుప్రీం కోర్టును ఆశ్రయించిన తమిళనాడులోని స్టాలిన్ ప్రభుత్వానికి పెద్ద ఊరట దక్కింది. దీంతో ఈ తీర్పు తమ ఒక్క రాష్ట్రానికే పరిమితం కాదని అన్ని రాష్ట్రాలకు వర్తిస్తుందని సీఎం స్టాలిన్ స్పందించారు .తమిళనాడు గవర్నర్ తీరును తప్పుపడుతూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పును ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ స్వాగతి ంచారు. రాష్ట్ర స్వయంప్రతిపత్తి, సమాఖ్య రాజకీయాల కోసం పోరాడుతున్న తమకు సుప్రీంకోర్టు అండగా నిలవడంపై సీఎం హర్షం ప్రకటించారు. సుప్రీం తీర్పును చారిత్రాత్మకంగా అభివర్ణించిన ముఖ్యమంత్రి, అన్ని రాష్ట్రాలకు ఊరట దక్కిందన్నారు. అసెంబ్లీ



ఆమోదించిన 10కి పైగా బిల్లులను గవర్నర్ రవి తన అధికారాలతో అడ్డుకోవడం సరికాదని సుప్రీం అభిప్రాయపడింది. గవర్నర్ చర్యలు చట్ట విరుద్ధమని స్పష్టం చేసింది. అసెంబ్లీ ఆమోదించిన బిల్లలను సవరణ కోసం తిప్పి పంపే అధికారం గవర్నరుకు ఉంటుంది. అయితే బిల్లులను తొక్కిపెట్టే అధికారం మాత్రం గవర్నర్ లకు లేదు. తమిళనాడులోనే కాదు బీజేపీయేతర పార్టీలు పాలిత రాష్ట్రాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. గతంలో తెలంగాణ గవర్నరుగా తమిళసై సౌందర్ రాజన్ ఉన్నప్పుడు ఆ రాష్ట్ర ప్రభుత్వం కోర్టును ఆశ్రయించడం గమనార్హం. ఈ నేపథ్యంలో తమిళనాడు గవర్నర్ తీరుపై సుప్రీం వెలువరించిన తీర్పు చర్చనీయాంశమవుతోంది.గవర్నర్ రవి బిల్లును నిలిపివేసిన రోజు నుంచి ఆమోదిస్తున్నట్లు సుప్రీం తీర్పునివ్వడం సంచలనంగా మారింది. తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిపిన సుప్రీం న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్ ధర్మాసనం ఈ సంచలన తీర్పు నిచ్చింది. గవర్నర్ తీరు చట్టవిరుద్ధం, ఏకపక్షమంటూ ధర్మాసనం వ్యాఖ్యానించింది. అసెంబ్లీ ఆమోదించిన కీలక బిల్లులను గవర్నర్ ఆమోదించకపోవడంతో స్టాలిన్ ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. గవర్నర్ తీరును తప్పుపడుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీంతో విచారణ జరిపిన న్యాయస్థానం

గవర్నర్ ఒకసారి తిరస్కరించిన బిల్లును అసెంబ్లీ మళ్లీ ఆమోదించిన తర్వాత రెండోసారి అదే బిల్లును రాష్ట్రపతికి పంపే అధికారం గవర్నర్లకు లేదని సుప్రీం స్పష్టం చేసింది. రాష్ట్ర విశ్వ విద్యాలయాల వైస్ చాన్సలర్ల నియామకానికి సంబంధించిన బిల్లులను గవర్నర్ రవి ఆమోదించలేదు.

# ఆస్పత్రి పాలైన అలేఖ్య చిట్టి.. మమ్మల్ని వదిలేయండి అంటూ వేడుకోలు




**హైదరాబాద్:**పచ్చళ్ల వ్యాపారంతో గుర్తింపు పొందిన అలేఖ్య చిట్టి చివరకు అన్ని వైపుల నుంచి వచ్చిన విమర్శలతో ఆస్పత్రి పాలైంది. ఓ కస్టమర్ ను కించపరిచేలా ఆమె తిట్టడం.. ఆ ఆడియో వైరల్ కావడంతో ఈమె నెటిజన్లకు టార్గెట్ అయ్యింది. సెలబ్రెటీలు తప్పుపట్టారు. దీనితో ఆమెపై గత కొద్ది రోజులుగా భారీగా ట్రోలింగ్ జరుగుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో అలేఖ్య చిట్టి డిప్రెషన్కు గురై ఆస్పత్రిలో చేరినట్లు తెలుస్తోంది.పచ్చళ్ల వ్యాపారంతో పాటు యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్న అలేఖ్య చిట్టికి ఇటీవల ఒక కస్టమర్తో ధరల విషయంలో వాగ్వాదం జరిగింది. ఈ సందర్భంగా అలేఖ్య చిట్టి అసభ్య పదజాలంతో దూషించడంతో ఆ ఆడియో వైరల్ అయింది. దీంతో నెటిజన్లు ఆమెను తీవ్రంగా ట్రోల్ చేయడం మొదలుపెట్టారు. గతంలో ఆమె చేసిన వీడియోలు, ఆడియోలను కూడా వెలికితీసి ట్రోల్ చేశారు. ఈ దెబ్బతో ఆమె వ్యాపారం కూడా మూతపడే పరిస్థితికి చేరుకుంది.ట్రోలింగ్ తీవ్రం కావడంతో అలేఖ్య చిట్టి క్షమాపణ కోరుతూ వీడియో విడుదల చేసింది. కన్నీటితో తన తప్పును ఒప్పుకున్నప్పటికీ ట్రోలింగ్ ఆగలేదు. దీంతో ఆమె మానసిక ఒత్తిడికి గురై నీరసించిపోయింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు ఐసీయూలో కృత్రిమ ఆక్సిజన్ అందిస్తున్నట్లు సమాచారం.ఈ విషయంపై అలేఖ్య చిట్టి అక్క సుమి ఒక వీడియో విడుదల చేశారు. తన చెల్లి చేసిన తప్పును ఒప్పుకొని క్షమాపణ చెప్పినప్పటికీ ట్రోలింగ్ ఆగడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అలేఖ్య బ్రీతింగ్ సరిగ్గా తీసుకోలేకపోతోందని, ఆమె పరిస్థితి చాలా దారుణంగా ఉందని కన్నీళ్లు పెట్టుకున్నారు. తమ తండ్రి చనిపోయి కేవలం మూడు నెలలే అయిందని, ఇప్పుడు మరో బాధను తట్టుకునే శక్తి తమకు లేదని ఆమె వేడుకున్నారు. పచ్చళ్ల వ్యాపారం, యూట్యూబ్ తమకు వద్దని, తమ చెల్లి క్షేమంగా ఉంటే చాలని సుమి ఆవేదనగా తెలిపారు.

ఇక అలేఖ్య చెల్లెలు కూడా ఆవేదనతో మరో వీడియో విడుదల చేసింది. 'మా అక్క చావు బతుకుల్లో ఉంది. తనకేమైనా అయితే మీరే బాధ్యులు అంటూ ఒక వీడియోను విడుదల చేసింది. మేం చేసిన తప్పుకు మా వ్యాపారాలు దెబ్బతిన్నాయని.. రోడ్డుమీదకు లాగేశారని.. ఇప్పటికైనా మమ్మల్ని వదిలేసి బతకనివ్వండి అంటూ చెల్లెలు బాధతో ఆక్సిజన్ సిలిండర్ల ముందు వీడియో విడుదల చేసింది.అలేఖ్య చిట్టి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ వీడియో చూసిన నెటిజన్లు ఆమెను ట్రోల్ చేయడం ఆపాలని అభిప్రాయపడుతున్నారు. ఒక వ్యక్తి చేసిన తప్పుకు ఈ స్థాయిలో శిక్షించడం సరికాదని, ఆమె క్షమాపణ చెప్పిన తర్వాత కూడా వేధించడం మానవత్వం కాదని అంటున్నారు.మొత్తానికి, అలేఖ్య చిట్టి ఒక చిన్న వివాదంతో మొదలైన ట్రోలింగ్ కారణంగా ఆస్పత్రి పాలవడం బాధాకరమైన విషయం. ఈ ఘటన సోషల్ మీడియాలో హద్దులు మీరిన ట్రోలింగ్పై మరోసారి చర్చకు దారితీసింది. తప్పు చేసిన వారు క్షమాపణ కోరిన తర్వాత కూడా సమంజసమనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

# నో బ్రష్.. నో టూత్పేస్ట్ అయినా జంతువుల దంతాలు తెల్లగా ఎలా ఉంటాయబ్బా

**హైదరాబాద్:**మనం ప్రతి రోజూ బ్రష్ చేస్తుంటాం. రకరకాల టూత్ పేస్టులను వాడుతూ నోటిని శుభ్రం చేసుకుంటాం. ఉదయం లేచిన తర్వాత, రాత్రి పడుకునే ముందు మీ దంతాలను బాగా శుభ్రం చేసుకుంటారు. నోటి ఆరోగ్యం గురించి పూర్తిగా శ్రద్ధ తీసుకుంటారు. అయినప్పటికీ కొందరి దంతాలు పసుపు రంగులోకి మారుతుంటాయి. ప్రపంచంలోని దాదాపు ప్రతి ఒక్కరితోనూ ఈ సమస్య సాధారణం. వేల ప్రయత్నాలు చేసినా దంతాల పసుపు రంగు తగ్గదు. దీనికి విరుద్ధంగా జంతువులు ఎప్పుడూ బ్రష్ చేయవు, నోటి ఆరోగ్యం గురించి పట్టించుకోవు. వాటి ఇష్టం వచ్చినట్లు తింటాయి, త్రాగుతాయి. అయినప్పటికీ వాటి దంతాలు మెరుస్తూ ఉంటాయి. ఎప్పుడూ పసుపు రంగులోకి మారవు. జంతువులకు కావిటీస్ వంటి సమస్యలు ఉండవు. ఎందుకిలా జరుగుతుందో ఎప్పుడైనా ఆలోచించారా?మన శరీరం ప్రతి అవయవంపై మన ఆహారం ప్రభావం చూపుతుంది. మనం ఏమి తింటే, శరీరం అలా ప్రతిస్పందిస్తుంది. మన దంతాల పరిస్థితి కూడా అంతే. కొన్ని ప్రత్యేక పదార్థాలు తీసుకోవడం వల్ల దంతాలలో పసుపు రంగు పెరుగుతుంది. ఇందులో టీ, కాఫీ, ధూమపానం కూడా ఉన్నాయి. కొన్ని పరిశోధనలలో చక్కెర తినడం వల్ల కూడా



దంతాలలో పసుపు రంగు పెరుగుతుందని తేలింది. దీనితో పాటు పొగాకులో ఉండే టార్, నికోటిన్ కూడా దంతాలలో పసుపు రంగును కలిగిస్తాయి.జంతువుల దంతాలు ఎల్లప్పుడూ మెరిసేలా ఎందుకు ఉంటాయి?మీరు జంతువులను చూసి ఉంటారు. రోజంతా అవి ఇష్టం వచ్చినట్లు తింటూ ఉంటాయి. అంతేకాకుండా జంతువులు మురికి నీరు కూడా తాగుతాయి. అయినప్పటికీ వాటి దంతాలు తెల్లగా, మెరుస్తూ ఉంటాయి. వాటి దంతాలలో కావిటీస్ కూడా ఉండవు. కానీ ఎందుకిలా జరుగుతుంది? వాస్తవానికి జంతువులు తమ దంతాలను శుభ్రం చేసుకోవడానికి సహజమైన మార్గాన్ని అనుసరిస్తాయి. వాటి ఆహారంలో ఎక్కువగా ఫైబర్ ఉండే పదార్థాలు ఉంటాయి. దీని వల్ల వాటి దంతాలు వాటంతట అవే శుభ్రమవుతూ ఉంటాయి.జంతువుల దంతాలు ఎందుకు బలహీనంగా ఉండవు?మనిషి ఎక్కువగా ప్రాసెస్ చేసిన ఆహారం తింటాడు. అంటే మన ఆహారం వండినది, అయితే జంతువుల ఆహారం చాలా సహజమైనది. అంటే ప్రకృతి ఏ విధంగా సృష్టించిందో జంతువులు దానిని అలాగే తీసుకుంటాయి. దీనితో పాటు అవి చెట్ల బెరడు లేదా ఎముకలకు కూడా నములుతూ ఉంటాయి. అలా చేయడం వల్ల వాటి దంతాలలోని బ్యాక్టీరియా నశిస్తుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# భూమ్మీద గాజా అనే జాగా లేకుండా.. ఇజ్రాయెల్ విధ్వంసం.. ట్రంప్ కోసం



**అమెరికా :**కేవలం 45 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 20 లక్షల మంది ప్రజలు.. ఉపాధి అవకాశాల మాట దేవుడెరుగు.. కనీసం తాగేందుకు కూడా నీరు దొరకని పరిస్థితి.. దీనికితోడు అత్యంత పేదరికం.. అదీ కాకుండా మిలిటెన్సీ.. తమ సొంత భూమిని కాపాడుకునేందుకు ఆయుధాలు పట్టిన వారిని మిలిటెంట్లు అని.. వారి హింసాకాండను వ్యతిరేకించే వాళ్లు టెర్రరిస్టులని అంటుంటారు.ఇదంతా భూమ్మీద ప్రస్తుతం నరకంగా భావిస్తున్న గాజా పరిస్థితి.. 2023 అక్టోబరులో ఇజ్రాయెల్ పై హమాస్ మిలిటెంట్ల అనూహ్య దాడి తర్వాత అత్యంత దారుణమైన వాతావరణంలో చిక్కుకుంది. తరచూ ఇజ్రాయెల్ దాడులతో గాజా ప్రజలు ఒక దిక్కు నుంచి మరో దిక్కుకు వెళ్లాల్సి వస్తోంది. కొన్ని లక్షల మంది ఇలా తమ శిబిరాలను మార్చుకున్నారు.గాజా, రఫా, ఖాన్ యూనిస్, డేర్ అల్ బలాహ్.. ఇవీ గాజాలోని ప్రాంతాలు. అయితే, ఇజ్రాయెల్ దాడులతో చాలా భూభాగం రక్తసిక్తమైంది. చాలావరకు ఇజ్రాయెల్ నియంత్రణలో ఉంది.ఇప్పుడు గాజాను పూర్తిగా నాశనం చేయాలని ఇజ్రాయెల్ కంకణం కట్టుకుంది. శ్మశానంగా మార్చేసి.. పాలస్తీయన్లను వెళ్లగొట్టే ప్రణాళికలో ఉంది. ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గాజాను స్వాధీనం చేసుకుని అద్భుతంగా తీర్చిదిద్దుతామని ప్రతిపాదనలు చేసిన సంగతి తెలిసిందే.బహుశా ట్రంప్ ఉద్దేశాల మేరకే గాజాలో వసతులు అన్నిటినీఇజ్రాయెల్ ధ్వంసం చేస్తోందా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. వాస్తవానికి గాజాకు మౌలిక వసతుల కొరత తీవ్రంగా ఉంది. ఉన్న ఆ కాస్త వాటినీ ఇజ్రాయెల్ ధ్వంసం చేస్తోందట.
పంట పొలాలను నాశనం చేసి.. భవనాలను కూల్చివేసి.. ప్రజలు వెళ్లిపోయేలా చేసి.. గాజాను పూర్తిగా నిర్మూలించే ప్రణాళిక అన్నమాట. ఒకవేళ తిరిగి వచ్చినా గాజా ప్రజలు మళ్లీ వసతులను వాడుకోలేనంతగా ధ్వంసం చేస్తోందని సాక్షాత్తు ఇజ్రాయెల్ సైనికులు ఐదుగురు అసోసియేటెడ్ ప్రెస్ (ఏపీ)కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.2023కు ముందు.. ఇప్పటికి చూస్తే గాజాలో సగం ఇజ్రాయెల్ కంట్రోల్ లోకి వచ్చింది. ఇపుడు ఆ భూమిని మిలటరీ బఫర్ జోన్ గా సైన్యం మార్చేస్తోంది. హమాస్ ను ఓడగొట్టి గాజాపై భద్రతను కంట్రోల్ చేస్తామని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ చెప్పారు.గాజాల ప్రజలు ఇక్కడకు తిరిగి రావడానికి ఇంకా ఏమీ మిగలదని.. వారు ఎప్పటికీ తిరిగి రాలేరని విధ్వంసంలో పాల్గొంటున్న ఓ సైనికుడు తెలపడం గమనార్హం. గాజా నేల బీడుగా మారిపోతోందని వ్యాఖ్యానించాడు.
అది బఫర్ జోన్ కాదు కిల్ జోన్..గాజా ప్రజలు ఖాళీ చేసి వెళ్లిపోగా ఆ ప్రదేశాలను బఫర్ జోన్ లుగా మార్చిన ఇజ్రాయెల్ సైన్యం.. అక్కడి నీరు, నేల, చెట్టు, చేమను నాశనం చేసింది. ఇపుడు అదొక కిల్ జోన్. ఎందుకంటే.. తమపై దాడిచేసిన మిలిటెంట్లనే కాదు.. వారి భార్యలు, పిల్లలతో పాటు పిల్లులు, కుక్కలనూ చంపుతున్నారు ఇజ్రాయెల్ సైనికులు.

# విశాఖ సమీపంలో కేంద్రం మరో సంచలనం


**విశాఖ :**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి , ప్రగతికి విషయంలో అందివచ్చిన అన్ని అవకాశాలను ఆంధ్రాకు తీసుకొస్తున్నాయి. కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంతో ఉన్న పొత్తును ఆయన పూర్తిగా సద్వినియోగం చేసుకుంటూ ఆంధ్రాకు పెద్ద ఎత్తున నిధులు, పథకాలు, ఇతర సౌకర్యాలను కల్పిస్తున్నారు.చంద్రబాబు నాయుడు ఏపీ తీర ప్రాంతా నికున్న అడ్వంటేజ్ ను అనుకూలంగా మార్చుకుం టున్నారు. వచ్చే ఏడాది తీర ప్రాంత ఆంధ్రప్రదేశ్‌లో అణు జలాంతర్గాములు , ఇతర యుద్ధనౌకల కోసం ఒక వ్యూహాత్మకమైన కొత్త నౌకాదళ స్థావరాన్ని ఏర్పాటు చేయడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. హిందూ మహాసముద్ర ప్రాంతంలో చైనా ఎప్పటికప్పుడు విస్తరిస్తున్న నౌకాదళ చొరబాటును ఎదుర్కోవడానికి ఈ నిర్ణయం తీసుకున్నారు. అదే సమయంలో, పశ్చిమ తీరంలో కర్ణాటకలోని కార్వార్ స్థావరాన్ని కూడా దేశం బలోపేతం చేస్తోంది.. ఆధునీకరిస్తోంది.తూర్పు నౌకాదళ కమాండ్ యొక్క ప్రధాన కార్యాలయం కావడంతో విశాఖ



ఎల్లప్పుడూ నౌకాదళ స్థావరాన్ని బలోపేతం చేయడానికి ఒక వ్యూహాత్మక ప్రదేశంగా ఉంది. విశాఖపట్నం నుండి సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న తీరప్రాంతంలోని రాంబిల్లి అనే మారుమూల గ్రామంలో కొత్త నౌకాదళ స్థావరాన్ని ఏర్పాటు చేయనున్నారు. అణు జలాంతర్గాములను ఉంచడానికి ఇక్కడ భూగర్భంలో ప్రత్యేక స్థావరాలు , సొరంగాల వ్యవస్థ ఉంటుంది.ఈ వ్యూహాత్మక స్థావరం గూఢచారి ఉపగ్రహాల కంటపడకుండా జలాంతర్గాములు బంగాళాఖాతంలోకి నిశ్శబ్దంగా ప్రవేశించడానికి వీలు కల్పిస్తుంది. ఇక్కడి నుండి, అవి కీలకమైన మలక్కా జలసంధి , దాని దాటి కూడా వెళ్లగలవు. రాంబిల్లి అభివృద్ధిని ప్రాజెక్ట్ వర్ష క్రింద చేపట్టనున్నారు. తరువాత దీనిని కర్ణాటకలోని కార్వార్ స్థావరంలో ప్రాజెక్ట్ సీబర్డ్ క్రింద చేపడుతున్న అభివృద్ధికి సమానంగా దశలవారీగా అప్‌గ్రేడ్ చేస్తారు.ప్రాజెక్ట్ సీబర్డ్ యొక్క రెండవ దశ విస్తరణ కార్వార్‌లో 32 యుద్ధనౌకలను నిలపడానికి వీలు కల్పిస్తుంది. పోర్ట్, తూర్పు నౌకాదళ స్థావరం , జలాంతర్గామి స్థావరంతో పాటు, ఐటీ సంస్థలు.. విద్యా కార్యకలాపాల స్థాపనతో విశాఖపట్నం త్వరలో వివిధ రంగాలలో కార్యకలాపాల కేంద్రంగా మారుతుంది. కార్యకలాపాలు పెరగడం పరోక్షంగా ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కలిగిస్తుంది. ఇది టీడీపీ సంకీర్ణ ప్రభుత్వం యొక్క ఎన్నికల హామీ అయిన ఉపాధి కల్పనను నెరవేర్చడానికి.. ప్రజల తలసరి ఆదాయాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది, తద్వారా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తుంది.

# దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల కేసు దోషుల ఉరిశిక్షను సమర్థించిన హైకోర్టు

**దిల్‌సుఖ్‌నగర్ :**దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల కేసులో తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ కోర్టు విధించిన ఉరిశిక్షను సవాల్ చేస్తూ ఐదుగురు దోషులు దాఖలు చేసిన అప్పీళ్లను ఉన్నత న్యాయస్థానం మంగళవారం కొట్టివేసింది. తద్వారా ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టు సమర్థించింది.2013 ఫిబ్రవరి 21న హైదరాబాద్‌లోని రద్దీగా ఉండే దిల్‌సుఖ్‌నగర్‌లో జరిగిన జంట పేలుళ్లలో 18 మంది ప్రాణాలు కోల్పోగా 131 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు మహమ్మద్ రియాజ్ అలియాస్ రియాజ్ భత్కల్ పరారీలో ఉండగా మిగిలిన ఐదుగురు నిందితులకు ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు 2016 డిసెంబర్ 13న ఉరిశిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది.ఉరిశిక్ష పడిన నిందితుల్లో అసదుల్లా అక్తర్ అలియాస్ హడ్డి, జియా ఉర్ రహమాన్ అలియాస్ వఘాస్ అలియాస్ నబీల్ అహమ్మద్, మహ్మద్ తహసీన్ అక్తర్ అలియాస్ హసన్ అలియాస్ మోను, యాసిన్ భత్కల్ అలియాస్ షారూఖ్, అజాజ్ షేక్ అలియాస్ సమర్ ఆర్మాన్ తుండె అలియాస్ సాగర్ అలియాస్ ఐజాజ్ సయ్యద్ షేక్ ఉన్నారు.ఎన్ఐఏ కోర్టు విధించిన ఉరిశిక్షను ధృవీకరించాలని కోరుతూ ఆ తీర్పును హైకోర్టుకు నివేదించగా, నిందితులు కూడా కింది కోర్టు తీర్పును రద్దు చేయాలని అప్పీళ్లు దాఖలు చేశారు. జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ పి.శ్రీసుధలతో కూడిన ధర్మాసనం ఈ అప్పీళ్లపై సుమారు 45 రోజుల పాటు సుదీర్ఘంగా విచారణ జరిపింది. అనంతరం తీర్పును రిజర్వ్ చేసిన ధర్మాసనం, మంగళవారం ఎన్ఐఏ కోర్టు తీర్పును సమర్థిస్తూ తుది తీర్పును వెలువరించింది.-ఉలిక్కిపడిన హైదరాబాద్ నగరం:2013



ఫిబ్రవరి 21న సాయంత్రం 7 గంటల సమయంలో దిల్‌సుఖ్‌నగర్‌లోని బస్టాప్, మిర్చిపాయింట్ వద్ద 100 మీటర్ల దూరంలో రెండు బాంబులు పేలాయి. మొదటి బాంబు కోనార్క్ థియేటర్ ఎదురుగా ఉన్న ఆనంద్ టిఫిన్స్ వద్ద పేలగా, రెండో బాంబు వెంకటాద్రి థియేటర్, దిల్‌సుఖ్‌నగర్ బస్‌స్టాండ్ మధ్య పేలింది. ఉగ్రవాదులు సైకిళ్లపై బాంబులు అమర్చారని, పేలుళ్లలో ఐరన్ బోల్ట్‌లు, అమ్మోనియం నైట్రేట్‌ను ఉపయోగించారని పోలీసులు తెలిపారు. ఈ పేలుళ్ల వెనుక ఇండియన్ ముజాహిదీన్ ఉగ్రవాద సంస్థ హస్తం ఉందని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. దీంతో ఎన్ఐఏ రంగంలోకి దిగి యాసిన్ భత్కల్‌తో సహా పలువురు నిందితులను అరెస్టు చేసింది.హైకోర్టు తాజా తీర్పు దేశంలో ఉగ్రవాద దాడులపై జరుగుతున్న న్యాయ పోరాటంలో ఒక ముఖ్యమైన ముందడుగు అని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ తీర్పుతో దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్ల బాధితులకు కొంత ఊరట లభించినట్లయింది. కాగా, ఈ కేసులో ప్రధాన నిందితుడు రియాజ్ భత్కల్ ఇంకా పరారీలో ఉండటం గమనార్హం. మిగిలిన ఐదుగురు నిందితులకు ఉరిశిక్ష ఖరారు కావడంతో ఈ కేసు ఒక కొలిక్కి వచ్చినట్లయింది.

# ఏపీకి కొత్త డీజీపీ ఆయనేనా



**అమరావతి:**ఏ ప్రభుత్వంలో నైనా డీజీపీ పోస్టుకు ఎంతో విలువ ఉంటుంది. ప్రభుత్వం అంటే కీలక అంగాలుగా రెవిన్యూ పోలీస్ ఉంటారు. అందుకే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఎవరు ఉన్నారు అన్నది చూస్తారు అలాగే డీజీపీగా ఎవరు ఉన్నారు అన్నది కూడా ఎంతో ఆసక్తిని ప్రదర్శిస్తారు.లా అండ్ ఆర్డర్ అన్నది ప్రభుత్వం ప్రధాన విధులలో ఒకటి. అందువల్ల ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో డీజీపీని ఎన్నో ఆలోచించి ఎంపిక చేస్తుంది. ఇక డీజీపీ కానీ ఇతర పోస్టుల విషయంలో సీనియారిటీని చూడాలన్నది ఒక ప్రోటోకాల్. కానీ ప్రభుత్వ అధినేతలు ఏమి అనుకుంటే అదే జరుగుతుంది. అలా సీనియారిటీని తప్పించి తమకు కావాల్సిన వారిని నియమించుకున్న సందర్భాలు గతంలో ఉన్నాయి.ఇదిలా ఉంటే ప్రస్తుతం డీజీపీగా ఉన్న హరీష్ కుమార్ గుప్తా ఈ ఏడాది ఆగస్ట్ 2న పదవీ విరమణ చేయనున్నారు. దాంతో కొత్త డీజీపీ ఎవరు అన్న చర్చ తెర మీదకు వస్తోంది. డీజీపీ పోస్టు కోసం చూస్తే సీనియారిటీ ప్రకారం చాలా మంది లిస్ట్ లో ఉన్నారుఏకంగా 12 మంది దాకా సీనియర్ పోలీస్ ఆఫీసర్లు ఈ జాబితాలో ఉన్నారని అంటున్నారు 1991 బ్యాచ్ కి చెందిన మాదిరెడ్డి ప్రతాప్ ఈ విషయంలో అగ్ర స్థానంలో ఉన్నారు. అలాగే 1992 బ్యాచ్ కి చెందిన పీఎస్ఆర్ ఆంజనేయులు, కేవీఆర్ ఎన్ రాజేంద్రనాథ్ రెడ్డి, నళినీ ప్రభాత్ ఉన్నారు. మహేష్ దీక్షిత్, అమిత్ గార్గ్ 1993 బ్యాచ్ కి చెందిన వారుగా ఉన్నారు. ఇక పీవీ సునీల్ కుమార్, విశ్వజిత్, రవిశంకర్ అయ్యనార్, బాలసుబ్రమణ్యం, కృపానంద్ త్రిపాఠీ 1994 బ్యాచ్ లో ఉన్నారు.ఇక చూస్తే హరీష్ కుమార్ గుప్తాకు ఎక్స్ టెన్షన్ ఉండకపోవచ్చు అని అంటున్నారు దాంతో ఈ పేర్లలో సీనియారిటీని జాబితాను రెడీ చేసి కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదిస్తుంది అని అంటున్నారు. అలాగే షార్ట్ లిస్ట్ గా ముగ్గురు పేర్లతో కేంద్రానికి పంపిస్తే అందులో నుంచి ఒకరి పేరుని కేంద్రం ఎంపిక చేస్తుంది. వారే ఏపీకి కొత్త డీజీపీ అవుతారు అని అంటున్నారు.అయితే ప్రభుత్వం సీనియారిటీ ప్రోటోకాల్ ని అనుసరించి షార్ట్ లిస్ట్ తయారు చేస్తుందా లేక అది పక్కన పెట్టి లిస్ట్ ప్రిపేర్ చేస్తుందా అన్నది చర్చగా ఉంది గతంలో జగన్ సర్కార్ సీనియారిటీ లిస్ట్ పక్కన పెట్టి రాజేంద్రనాథ్ రెడ్డికి డీజీపీ బాధ్యతలు అప్పగించింది.అయితే సీనియారిటీని ప్రాతిపదికగా తీసుకుంటే అందరిలో సీనియర్ మోస్ట్ అయిన మాదిరెడ్డి ప్రతాప్ పేరు వినిపిస్తోంది. 1991 బ్యాచ్ కి చెందీ ఆయన 2026 జూలై 1న పదవీ విరమణ చేస్తారు. దాంతో పాటు ఆయన సమర్థత అనుభవం పరిగణనలోకి తీసుకుంటే ఆయనే కొత్త డీజీపీగా అయితే బాగుంటుంది .

# వినియోగదారు ఫోరం పరిమితి చెప్పిన కలకత్తా హైకోర్టు



**కలకత్తా :**కీలక వ్యాఖ్య చేసింది కలకత్తా హైకోర్టు. వినియోగదారుల హక్కులు.. వారికి జరిగే నష్టాలను విచారించి.. వాణిజ్య సంస్థలకు ఫైన్ వేసే వినియోగదారుల ఫోరం పరిమితుల్ని తాజాగా స్పష్టం చేసింది. వినియోగదారుల ఫోరం అరెస్టు వారెంట్ జారీ చేయలేదని పేర్కొంది. కేవలం సివిల్ జైలుకు పంపేలా ఆదేశాలు మాత్రం ఇవ్వగలదన్న క్లారిటీని హైకోర్టు ఇచ్చింది. ఇంతకూ ఈ వ్యవహారం తెర మీదకు ఎందుకు వచ్చిందన్నది చూస్తే..2013లో ట్రాక్టర్ కొనుగోలు కోసం ఫైనాన్స్ కంపెనీకి.. లోన్ తీసుకున్న వ్యక్తికి మధ్య రుణ ఒప్పందం జరిగింది. దీనికి సంబంధించి ఫైనాన్స్ కంపెనీ తప్పుల్ని ఎత్తి చూపుతూ ఫోరంను ఆశ్రయించారు. దీనికి స్పందిస్తూ అరెస్టు వారెంట్ జారీ చేశారు. ఈ నేపజత్యంలో జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార ఫోరం ఉత్తర్వులను సవాలు చేస్తూ ఒక పిటిషనర్ కేసు దాఖ లు చేశారు.ఈ కేసు విచారణ హైకోర్టు ముందుకు వచ్చింది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ కింద ఎలాంటి అరెస్టు వారెంట్ ను జారీ చేయడానికి చట్టం ఫోరానికి అధికారం ఇవ్వలేదని పేర్కొన్నారు. ఇది వినియోగదారుల రక్షణ చట్టంలో నిర్దేశించిన నిబంధన పరిధికి వెలుపల ఉందన్నారు. పిటిషనర్ పై జారీ చేసిన అరెస్టు వారెంట్ ను రద్దు చేస్తూ తీర్పును ఇచ్చింది.

# రూ.45 లక్షలు..ఇండియాలోనే అత్యంత ఖరీదైన నంబర్ ప్లేట్




**కేరళ :**కొన్నిసార్లు సంఖ్యలు అదృష్టాన్ని తెచ్చిపెడతాయని చాలా మందికి నమ్మకం. మరికొందరికి ప్రత్యేకమైన గుర్తింపును కలిగిస్తాయి. తమ వాహనానికి కూడా అలాంటి ప్రత్యేకమైన నంబర్ ప్లేట్ ఉండాలని చాలా మంది కోరుకుంటారు. ఈ కోరికతోనే ఒక వ్యక్తి ఏకంగా ఒక సాధారణ కారు ధర కంటే ఎక్కువ వెచ్చించి ఫ్యాన్సీ నంబర్‌ను సొంతం చేసుకున్నాడు. కేరళలో జరిగిన ఈ సంఘటన అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది.వివరాల్లోకి వెళితే, కేరళలోని ఎర్నాకుళం ఆర్టీవో కార్యాలయంలో ఇటీవల అనే ఫ్యాన్సీ నంబర్‌ను వేలానికి ఉంచారు. ఈ ప్రత్యేకమైన నంబర్‌ను దక్కించుకోవడానికి ఐదుగురు పోటీ పడ్డారు. హోరాహోరీగా సాగిన ఈ వేలంలో చివరకు ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీకి చెందిన వ్యక్తి ఊహించని ధర పలికాడు. ఏకంగా రూ.45.99 లక్షలు చెల్లించి ఆ ఫ్యాన్సీ నంబర్‌ను తన సొంతం చేసుకున్నాడు. భారతదేశ చరిత్రలో ఒక వాహన నంబర్ ప్లేట్‌కు ఇంత భారీ ధర పలకడం ఇదే మొదటిసారి అని సమాచారం.చాలా మంది తమ వాహనాలకు అదృష్ట సంఖ్యలు లేదా తమకు ఇష్టమైన ప్రత్యేకమైన కాంబినేషన్‌తో కూడిన నంబర్లు ఉండాలని ఆరాటపడుతుంటారు. ఇందుకోసం ఆర్టీవో కార్యాలయాల్లో జరిగే వేలం పాటల్లో పాల్గొని లక్షల రూపాయలు ఖర్చు చేయడానికి కూడా వెనుకాడరు. అయితే కేరళలో జరిగిన ఈ వేలం పాట ఒక అడుగు ముందుకేసి, ఒక వ్యక్తి ఏకంగా ఒక మీడియం సైజ్ కారు కొనేంత డబ్బును కేవలం నంబర్ ప్లేట్ కోసం వెచ్చించడం అందరినీ విస్మయానికి గురిచేసింది.ఈ సంఘటన వాహనాల నంబర్ల పట్ల కొందరికున్న అపారమైన అభిమానాన్ని, ప్రత్యేకమైన గుర్తింపు పొందాలనే తపనను తెలియజేస్తోంది. ఒక సాధారణ లోహపు నంబర్ ప్లేట్‌కు ఇంత భారీ మూల్యం చెల్లించిన ఆ వ్యక్తి ఎవరో, అతను ఏ విలాసవంతమైన వాహనం కోసం ఈ నంబర్‌ను కొనుగోలు చేశాడో తెలుసుకోవాలనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది. ఏది ఏమైనప్పటికీ, ఈ వేలం పాట దేశవ్యాప్తంగా ఫ్యాన్సీ నంబర్ల క్రేజ్‌ను మరోసారి ప్రపంచానికి చాటి చెప్పింది.

# అదరగొట్టేసిన శంషాబాద్ ఎయిర్ పోర్టు.. తాజా రికార్డు ఇదే



**శంషాబాద్ :**దేశంలోని ప్రధాన విమానాశ్రయాలతో పోటీ పడుతోంది శంషాబాద్ ఎయిర్ పోర్టు. అంతేకాదు.. అంతకంతకూ దూసుకెళుతున్న ఈ ఎయిర్ పోర్టు గడిచిన ఆర్థిక సంవత్సరంలో మహా జోరును ప్రదర్శించింది. ప్రయాణికుల రాకపోకల్లో సరికొత్త రికార్డుల్ని క్రియేట్ చేస్తూ.. చరిత్రను స్రష్టిస్తోంది. దేశంలోని అగ్రశ్రేణి ఎయిర్ పోర్టుల కంటే మిన్నగా ఫెర్ ఫార్మ్ చేస్తుంది.గత ఆర్థిక సంవత్సరం (1 ఏప్రిల్ 2024 - 31 మార్చి 2025)లో ఏకంగా 15.20 శాతం వృద్ధిసాధించి.. మిగిలిన అగ్రశ్రేణి ఎయిర్ పోర్టుల కంటే మిన్నగా నిలిచింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 2.13 కోట్ల మంది ప్రయాణికులు ఈ ఎయిర్ పోర్టు నుంచి రాకపోకలు సాగించారు. ఇదే రద్దీ కంటిన్యూ అయితే.. ఈ ఆర్థిక సంవత్సరంలో 3 కోట్ల ప్రయాణికుల మార్కును దాటేయటం ఖాయమంటున్నారు.గడిచిన ఆర్థిక సంవత్సరంలో చివరి మూడునెలలు (జనవరి - మార్చి) దేశీయ.. అంతర్జాతీయ ప్రయాణికుల రాకపోకల్లో శంషాబాద్ ఎయిర్ పోర్టు అరుదైన ఘనతను సాధించింది. ఇక్కడి నుంచి నెలకు గరిష్ఠంగా 20 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణాలు చేస్తుంటారు సాధారణంగా.అందుకు భిన్నంగా మూడు నెలల్లో ఏకంగా 74 లక్షల మంది ప్రయాణించటం ద్వారా సరికొత్త రికార్డుల్ని క్రియేట్ చేసింది.జనాభాలో హైదరాబాద్ కంటే ఎక్కువగా ఉండే.. చెన్నై.. కోల్ కతా నగరాల కంటే ఎక్కువ రద్దీ శంషాబాద్ ఎయిర్ పోర్టుకు ఉండటం విశేషం. అంతేకాదు.. రోజువారీ గరిష్ఠ ప్రయాణికుల రికార్డును కూడా బద్ధలు కొట్టేసింది. సాధారణంగా శంషాబాద్ ఎయిర్ పోర్టు గరిష్ఠ ప్రయాణికులు సంఖ్య రోజులో 75 వేలు. అయితే.. జనవరి 18న ఆ రికార్డును బ్రేక్ చేస్తూప. ఏకంగా 94 వేల మంది ప్రయాణికులు ఒక్కరోజులో ప్రయాణించటం విశేషం.ఆసక్తికరమైన మరో అంశం ఏమంటే.. తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు మాత్రమేకాదు.. మహారాష్ట్ర.. కర్ణాటక రాష్ట్రాలకు చెందిన ప్రయాణికులు తమ విదేశీ ప్రయాణాలకు శంషాబాద్ ఎయిర్ పోర్టును ఎంచుకోవటం విశేషం. ఈ ఎయిర్ పోర్టు నుంచి విదేశాలకు ఎక్కువగా వెళ్లే ప్రాంతాల్ని చూస్తే.. దుబాయ్.. దోహా.. అబుదాబి మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. దుబాయ్ కు నెలకు 93 వేల మంది.. దోహాకు నెలకు 42 వేల మంది .. అబుధాబీకి నెలకు 38 వేలు.. జెడ్డాకు నెలకు 31 వేలు.. సింగపూర్ కు నెలకు 31 వేల మంది ప్రయాణికులు ట్రావెల్ చేస్తున్నట్లుగా వెల్లడైంది.

# ఫొటోలను ప్రొఫైల్ ఫొటోగా వాడుకుని.. 26 మంది అమ్మాయిలను నమ్మించి



**రాజమండ్రి :**ఫొటోలతో యువతులకు బురిడీ కొట్టాడు ఓ యువకుడు. ఫొటోలను ప్రొఫైల్ ఫొటోగా వాడుకుని ఏకంగా 26 మంది యువతులను పెళ్లి పేరుతో నమ్మించి ఘరానా మోసం చేశాడు. అంతేకాక వారి వద్ద రూ. కోట్ల డబ్బును దండుకున్నాడు. అయితే నిందితుడ్ని ఎట్టకేలకు పోలీసులు పట్టుకున్నారు. దీంతో ఆ నిందితుడి లీలలు ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయి.మ్యాట్రీమోనియల్‌వెబ్‌సైట్స్ లో పెళ్లి పేరుతో యువకుడి ఘరానా మోసం బయటపడింది. పెళ్లి పేరుతో మ్యాట్రిమోనియల్‌వెబ్‌సైట్స్ అడ్డంపెట్టుకుని ఏకంగా 26 మంది యువతులను మోసం చేశాడు. వారి వద్ద నుంచి రూ.కోట్ల డబ్బుతో ఉడాయించాడు. అతడిని జూబ్లీహిల్స్?పోలీసులు పట్టుకున్నారు. విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.ఏపీలోని రాజమండ్రికి చెందిన వంశీకృష్ణ ద్వారా తనకు పరిచయం అయి.. తన పెళ్లి పేరుతో మోసం చేసాడని ఓ ప్రైవేటు వైద్యురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు వంశీకృష్ణను అరెస్ట్ చేశారు. అయితే విచారణలో సంచలన విషయాలు బయటకు వచ్చాయి. వంశీకృష్ణ తన ప్రొఫైల్ ఫోటోగా యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఫొటోను వాడి యువతులను నమ్మించి మోసం చేసినట్లు తేలింది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం.. ఆ రెండు ఫోన్లు సంచలనం



**హైదరాబాద్:**రాష్ట్రంలో సంచలనంగా మారిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ6 గా ఉన్న ఓ మీడియా సంస్థ నిర్వాహకుడు అరువెల శ్రవణ్‌రావు ఇవాళ మరోసారి సిట్ విచారణను ఎదుర్కోన్నారు. విచారణలో శ్రవణ్ రావు వినియోగించిన రెండు ఫోన్లు కీలకం కానున్నాయి. ఇప్పటికే శ్రవణ్ రావు రెండు సార్లు సిట్ విచారణకు హాజరయ్యారు.సిట్ విచారణలో భాగంగా గత ఎన్నికల సందర్భంగా శ్రవణ్ రావు వాడిన ఫోన్లను స్వాధీనం చేయాలని సిట్ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో రెండోసారి సిట్ విచారణకు హాజరైన శ్రవణ్ రావు ఓ పాత తుప్పు పట్టిన ఫోన్ ఇచ్చారు. ఆ తుప్పు పట్టిన ఫోన్‌ను చూసిన విచారణ అధికారులు విస్మయానికి గురయ్యారు. సుప్రీంకోర్టు స్పష్టంగా సిట్ విచారణకు సంపూర్ణంగా సహకరించాలని ఆదేశించినా శ్రవణ్ రావు సహకరించకపోవడంపై సిట్ అధికారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.తాము అడిగిన రెండు సెల్ ఫోన్లతో పాటు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానంతో ఈనెల 8వ తేదీన మరోసారి విచారణకు హాజరు కావాలని ఈమేరకు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చింది. దీంతో ఇవాళ ఆయన సిట్ ఎదుట హాజరు కానున్నారు.అయితే.. ఈ కేసులో ఇప్పటికే భుజంగరెడ్డి, రాధాకిషన్‌రావు, ప్రణీత్‌రావు, తిరుపతన్న అరెస్టు అయి బెయిల్ పై విడుదలయ్యారు. కేసు తెర మీదకు రాగానే శ్రవణ్‌రావు విదేశాలకు పరారయ్యారు. దీంతో ఆయన స్వదేశానికి వచ్చి విచారణకు హాజరై పోలీసులకు సహకరించాలని సుప్రీం కోర్టు ఆదేశించడంతో ఆయన జూబ్లీహిల్స్ ఠాణాకు వచ్చారు.అయితే ఫోన్ ట్యాపింగ్ కోసం పరికరాలు ఎవరు సమకూర్చారు, సర్వర్ కేంద్రాలు ఎక్కడ ఏర్పాటు చేశారు, ఎవరి ఆదేశాలతో ట్యాపింగ్ చేశారు అనే కోణాల్లో సిట్ శ్రవణ్‌రావును విచారించింది. ఎప్పుడు పిలిస్తే అప్పుడు విచారణకు హాజరు కావాలని పోలీసులు సూచించారు. దీంతో ఇవాళ ఆయన సిట్ హాజరు కానున్నారు.

# రాజాసింగ్ పై బీజేపీ హైకమాండ్ అనూహ్య నిర్ణయం



**హైదరాబాద్ :**బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ పై బీజేపీ హైకమాండ్ అనూహ్య నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కొద్ది రోజులుగా రాజాసింగ్ చేస్తున్న వ్యాఖ్యల పైన హైకమాండ్ ఆరా తీసింది. కిషన్ రెడ్డి లక్ష్యంగా రాజాసింగ్ చేసిన కామెంట్స్ పైన ఫిర్యాదులు అందాయి. దీంతో, అసలు రాజాసింగ్ వ్యాఖ్యల పైన నివేదిక కోరినట్లు సమాచారం. పార్టీలో నిర్ణయాల పైన చేస్తున్న వ్యాఖ్యల పైన హైకమాండ్ ఆగ్రహంగా ఉందని తెలుస్తోంది. దీంతో, రాజాసింగ్ పైన తమ నిర్ణయం ప్రకటించేందుకు బీజేపీ నాయకత్వం సిద్దమైనట్లు సమాచారం. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ శైలి పైన పార్టీ నాయకత్వం ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ అధినాయకత్వం క్రమశిక్షణ చర్యలు ప్రకటించేందుకు రంగం సిద్దమైంది. ఇప్పటికే పార్టీ రాష్ట్ర నాయకత్వం నుంచి నివేదిక కోరినట్లు పార్టీ నేతల సమాచారం. రాజాసింగ్ కొంత కాలంగా చేస్తున్న వ్యాఖ్యలు.. చోటు చేసుకుంటున్న పరిణామాల పైన పూర్తి నివేదిక రూపంలో పంపినట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. పార్టీలో ఉన్న గ్రూపులు... ఎవరు సీఎంగా ఉంటే వారిని పార్టీలోకి నొందరు నేతలు రహస్యంగా కలుస్తున్నారని రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు చేసారు. తాజాగా హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా గౌతమ్‌రావును ప్రకటించడంపై రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలు పార్టీలో వివాదాస్పదంగా మారాయి.కేంద్ర మంత్రి.. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి లక్ష్యంగా రాజాసింగ్ ఈ వ్యాఖ్యలు చేస్తున్నట్లు భావిస్తున్నారు. రాజాసింగ్ వ్యాఖ్యల కారణంగా పార్టీ ఇమేజ్ డామేజ్ అవుతుందని కొందరు నేతలు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. దీంతో, రాజాసింగ్ పై పార్టీ నాయకత్వం సూచన మేరకు రాష్ట్ర నేతలు నివేదిక పంపారు.ఈ నివేదిక ఆధారంగా హైకమాండ్ చర్యలు తీసుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. పార్టీ సీనియర్ ఎమ్మెల్యేగా రాజాసింగ్ అసెంబ్లీలో ఫ్లోర్ లీడర్ పదవి ఆశించారు. అయితే, పార్టీ ఏలేటి మహేశ్వర్ రెడ్డిని నియమించారు. అప్పటి నుంచి గుర్రుగా ఉన్న రాజాసింగ్ పార్టీలో పరిణామాల పైన ఓపెన్ గానే మండిపడుతున్నారు. దీంతో, ఇప్పుడు రాజాసింగ్ విషయం లో పార్టీ నాయకత్వం తీసుకునే నిర్ణయం పైన ఉత్కంఠ కొనసాగుతోంది.

# చర్లపల్లి నుంచి తిరుపతికి ప్రత్యేక రైళ్లు ఏపీలో హాల్ట్ స్టేషన్లు ఇవే

**చర్లపల్లి :**వేసవి సెలవుల్లో రైల్వేకు ప్రయాణికుల తాకిడి అధికంగా ఉంటుంది. వివిధ పుణ్యక్షేత్రాలు, పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించడానికి, దూర ప్రాంతాలకు రాకపోకలు సాగించాలనుకునే వాళ్ల రద్దీ ఎక్కువగా కనిపిస్తుంటుంది సీజన్‌లో. వాళ్లంతా కూడా రైళ్ల మీదే ఎక్కువగా ఆధారపడుతుంటారు.ఈ రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే అధికారులు పలు ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. సికింద్రాబాద్ ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలను నిర్వహిస్తోన్న దక్షిణ మధ్య రైల్వే అధికారులు- పలు ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకుని రానున్నట్లు ఇదివరకే ప్రకటించారు.ఇప్పుడు తాజాగా మరో ప్రత్యేక రైలు సర్వీసును ప్రకటించారు అధికారులు. పచర్లపల్లి నుంచి తిరుపతికి ప్రత్యేక రైళ్లను నడిపించనున్నారు. ఈ వేసవి సీజన్ పొడవునా అంటే మే 31వ తేదీ వరకు ఈ రైళ్లు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి. చర్లపల్లి నుంచి తిరుపతికి మొత్తం 16 రైలు సర్వీసులు రాకపోకలు సాగించనున్నాయి.ఈ నెల 11వ తేదీ నుంచి మే 30వ తేదీ వరకు ప్రతి శుక్ర, ఆదివారాలు అంటే- ఏప్రిల్ 13, 18, 20, 25, 27, మే 2, 4, 9, 11, 16,18, 23, 25, 30 తేదీల్లో రాత్రి 9: 35 నిమిషాలకు చర్లపల్లి నుంచి బయలుదేరే నంబర్ 07017 ప్రత్యేక రైలు మరుసటి రోజు ఉదయం 10:10 నిమిషాలకు తిరుపతికి చేరుకుంటుంది.తిరుగు ప్రయాణంలో ఈ నెల 12వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు ప్రతి ఆది, మంగళవారాలు అంటే- 14, 19, 21, 26, 28, మే 3, 5, 10, 12, 17, 19, 24, 26, 31 తేదీల్లో సాయంత్రం 4:40 నిమిషాలకు తిరుపతి నుంచి బయలుదేరే నంబర్ 07018 నంబర్ ప్రత్యేక రైలు మరుసటి రోజు ఉదయం 7: 10 నిమిషాలకు సికింద్రాబాద్‌కు చేరుకుంటుంది.మల్కాజ్‌గిరి, కాచిగూడ, ఉందానగర్, షా ద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి రోడ్, గద్వాల, కర్నూలు సిటీ, డోన్, గుత్తి, తాడిపత్రి, యర్రగుంట్ల, కడప, ఒంటిమిట్ట, రాజంపేట, రేణిగుంట మీదుగా ఈ రైళ్లు రాకపోకలు సాగిస్తాయి.



# యువకుల మధ్య ఘర్షణ జిమ్ ట్రైనర్ మృతి



**మేడిపల్లి, ఏప్రిల్ 8 :** ఇద్దరు యువకుల మధ్య జరిగిన ఘర్షణలో జిమ్ ట్రైనర్, యువకుడు తీవ్రంగా గాయపడి మృతిచెం దిన సంఘటన మేడిపల్లి పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో సాయికిషోర్ అనే వ్యక్తి జిమ్ ట్రై నర్ గా నిర్వహిస్తున్నాడు. సోమవారం రాత్రి 8గంటల సమయంలో చంటి అనే పాత స్నేహితుడితో పాటు మరో ఇద్దరు వ్యక్తులు జిమ్ వద్దకు వచ్చి జిమ్ లో ఉపయోగించే డంబెల్స్ తో విచక్షణారహితంగా దాడి చేశారు. అ దాడిలో తీవ్రంగా గాయపడిన సాయికిషోర్ ను బోడుప్పల్ లేని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.చికిత్స పొందుతూ సాయికిశోర్ ఇవాళ ఉదయం మృతిచెందాడు. మృతుడి సోదరుడు కిరణ్ మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

# మోడీ రాక వేళ అమరావతికి మరో గుడ్ న్యూస్

**అమరావతి:**ఏపీ కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక రాజధాని అమరావతికి వరుసగా శుభవార్తలు అందుతున్నాయి. ఇప్పటికే అమరావతి రాజధాని నిర్మాణ పనులు తిరిగి ప్రారంభించేందుకు వీలుగా టెండర్ల ప్రక్రియ సాగుతోంది. త్వరలో పనులు ప్రారంభం కాబోతున్నాయి. అదే సమయంలో ప్రపంచ బ్యాంక్ నుంచి వచ్చిన రుణం రూ.4285 కోట్లను కేంద్రం విడుదల చేసింది. ఇదే క్రమంలో అమరావతికి కేంద్రం నుంచి మరో గుడ్ న్యూస్ లభించింది.అమరావతిలో త్వరలో కేంద్ర విదేశాంగ శాఖ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు కానుందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ఇవాళ వెల్లడించారు. వికసిత్ భారత్ 2047లో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో పాస్ట్ పోర్ట్ కార్యాయాలన్నీ ఆధునీకరణతో కార్పొరేట్ ఆఫీసులుగా తయారు అవుతున్నాయని ఆయన తెలిపారు. ప్రధాన మంత్రి మోదీ సహకారంతో ఏపీ కూడా అభివృద్ధి వైపు పయనిస్తుందన్నారు. ఇదే క్రమంలో విదేశాంగ శాఖ ప్రాంతీయ కార్యాలయం కూడా రాబోతోందన్నారు.విజయవాడలో ఆధునీకరించిన పాస్ పోర్ట్ సేవా కేంద్రం, రీజనల్ పాస్ పోర్ట్ కార్యాలయాన్ని కేంద్రమంత్రి కీర్తివర్ధన్ సింగ్ తో కలిసి కేశినేని చిన్ని ఇవాళ ప్రారంభించారు. పాస్ పోర్ట్ తీసుకునే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్పొరేట్ ఆఫీసులకు ధీటుగా ప్రాంతీయ పాస్ పోర్ట్ కేంద్రాన్ని తీర్చిదిద్దిన రీజనల్ పాస్ పోర్ట్ ఆఫీసర్ కె.శివహర్షను ఆయన కొనియాడారు. వైజాగ్ లో పాస్ పోర్ట్ సేవా కేంద్రం వుండటంతో పాస్ పోర్ట్ జారీ కావటంలో ఆలస్యం జరిగేదని, ఇకపై ఆలస్యం ఉండదని, వారం పదిరోజుల్లో పాస్ పోర్ట్ జారీ అవుతుందన్నారు.వైజాగ్ తో పాటు విజయవాడ లో కూడా పాస్ పోర్ట్ సేవా కేంద్రం అందుబాటులోకి రావటం ఈ ప్రాంతం ప్రజలకు చాలా ఉపయోగంగా ఉంటుందని కేశినేని తెలిపారు. పాస్ పోర్ట్ కోసం ప్రతి రోజు 600 నుంచి 2000 మంది దరఖాస్తు చేసుకుంటున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం 3లక్షల పాస్ పోర్టులు ఈ కార్యాలయం నుంచే మంజూరు అవుతున్నాయన్నారు. అమరావతిలో కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రాంతీయ కార్యాలయం ప్రారంభానికి లైన్ క్లియర్ చేసిన ప్రధాని మోడీ, సీఎం కు ఎంపీ కేశినేని ధన్యవాదాలు తెలిపారు.



# ఇంటర్, పదో తరగతి ఫలితాల పై కీలక నిర్ణయం



**అమరావతి:**ఇంటర్మీడియట్ .. పదో తరగతి ఫలితాల వెల్లడి పైన ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల 24న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నట్లు విద్యాశాఖ వెల్లడించింది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలను ఒకేసారి ప్రకటించనున్నారు. తెలంగాణలో ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు జరిగాయి. ఏపీలోనూ ఇంటర్, పదో తరగతి ఫలితా ల విడుదల పైన విద్యా శాఖ కసరత్తు చేస్తోంది.24న ఇంటర్ ఫలితాలుతెలంగాణలో ఇంటర్ పరీక్షలు ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు జరిగాయి. ఫస్టియర్, సెకండియర్‌లో కలిపి మొత్తం 9,80,978 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఈ నెల 10వ తేదీ వరకు మూల్యాంకణం పూర్తయ్యింది. అయితే, మార్కుల నమోదు పాటు సాంకేతికంగా ఇబ్బందులు ఎదురవకుండా అధికారులు కసరత్తు చేస్తున్నారు. కోడింగ్, డీకోడింగ్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ నెల 24న ఫలితాలను వెల్లడించాలని బోర్డు నిర్ణయించింది. ఫలితాల కోసం వెబ్‌సైట్లలో సంప్రదించాలని ఇంటర్ బోర్డు సూచించింది. ఫలితాల ప్రకటన అనంతరం విద్యార్థుల సౌలభ్యం కోసం మార్కుల జాబితాను వివిధ మార్గాల్లో అందుబాటులో ఉంచనున్నట్లు బోర్డు వివరించింది.పదో తరగతి సైతంరెండు తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి.. ఇంటర్ పరీక్షలు పూర్తయ్యాయి. అధికారుల ప్రణాళికలు అన్నీ అనుకున్నట్టే జరిగితే ఈ నెల చివరి వారంలో ఏపీలో టెన్త్ ఫలితాలు విడుదలవుతాయి లేదంటే మే తొలి వారం లో రిలీజ్ చేయాలని భావిస్తున్నారు. ఈ నెలాఖరులో ఏపీ పదో తరగతి ఫలితాల కోసం విద్యార్థులు వాట్సాప్ నెంబర్ 9552300009 లేదా అధికారిక వెబ్‌సైట్ ద్వారా అందుబాటులోకి తేనున్నారు. అదే విధంగా తెలంగాణలో కూడా ఏపీలో లాగే పదో తరగతి పరీక్షా ఫలితాలు
ఈ నెలాఖరు కల్లా వచ్చే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. తెలంగాణ టెన్త్ ఫలితాల కోసం అధికారిక వెబ్‌సైట్ లో పొందు పేర్చనున్నారు.

# రేషన్ పంపిణీలో అవకతవకలకు పాల్పడితే చర్యలు: డీటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆనంద్



**మద్దూరు, ఏప్రిల్ 8 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశంలో ఎక్కడా లేని విధంగా పేద ప్రజల కోసం ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తోంది. సన్న బియ్యం పంపిణీతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కొత్తపల్లి మండల పరిధిలోని నిడ్జింత గ్రామంలోని ఒక రేషన్ దుకాణంలో ఒక లబ్ధిదారుడు రేషన్ బియ్యం బస్తా ఇంటికి తీసుకుపోయి పరిశీలించి దొడ్డ బియ్యం ఉందని గమనించి తిరిగి రేషన్ షాపుకి తీసుకువచ్చి సన్న బియ్యం బస్తా తీసుకెళ్లాడు. లబ్ధిదారులు రేషన్ బియ్యం కోసం వెళ్తే అక్కడ సన్న బియ్యం, దొడ్డు బియ్యం మిక్సింగ్ అయి రావడం జరిగింది. దొడ్డు బియ్యం వస్తున్నదని ప్రశ్నించగా.. దొడ్డు బియ్యం వస్తే పై అధికారులు పక్కన పెట్టమన్నారని రేషన్ డీలర్ తెలిపారు. సన్న బియ్యంలో దొడ్డు బియ్యం వస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. పక్కదారి పడుతున్న రేషన్ బియ్యంరాష్ట్ర ప్రభుత్వం అక్రమ రేషన్ బియ్యంకు అడ్డుకట్ట వేయడానికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారని అధికారులు, ప్రజా ప్రతినిధులు తెలిపారు. రేషన్ దందాను అరికట్టడానికి రేషన్ దుకాణాల్లో బయోమెట్రిక్ విధానం అమల్లోకి వచ్చినా ఫలితం లేకుండా పోయింది. ప్రభుత్వ విభాగాలు నిఘా పెట్టకపోవడంతోనే కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారిని ప్రజలు ఆరోపిస్తున్నారు. సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటాం %-% ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ ఆనంద్‌ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు చౌక ధరల దుకాణాల ద్వారా బియ్యాన్ని అవసరాల కోసం వినియోగించాలని, విక్రయించకూడదని తెలిపారు. ఎవరైనా పీడీఎస్ బియ్యం అక్రమంగా కొనుగోలు, విక్రయించినట్లు గుర్తిస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, వారి రేషన్ కార్డు తొలగిస్తామని హెచ్చరించారు. లబ్దిదారులకు ఇచ్చే రేషన్ బియ్యం పంపిణీలో అవకతవకలు జరిగితే డీలర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రేషన్ దుకాణంకు బియ్యం లోడ్ వచ్చినపుడు సన్న బియ్యంలో దొడ్డు బియ్యం పొరపాటున వస్తే వెంటనే స్థానిక తహసీల్దార్, డీటీ ఎన్‌ఫోర్స్‌మెంట్, డీటీ ఎంఎల్ఎస్ పాయింట్ ఇంచార్జీలకు, ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని, లేదంటే రేషన్ డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పతనం నుంచి లాభాల బాటలోకి



**ముంబాయి :** స్టాక్ మార్కెట్లో నిన్న అధ:పాతాళానికి వెళ్ళి కోట్ల రూపాయలు కరిగిపోయాయి. భారత స్టాక్ మార్కెట్ ఈ ఏడాదిలో రెండవ అతిపెద్ద పతనాన్ని చూసింది.కానీ ఈరోజు ఉదయానికి పరిస్థితి అంతా మారిపోయింది. నష్టాల్లో ఉన్న సూచీలు ఈరోజు మార్కెట్ ప్రారంభం నుంచే లాభాల బాట పట్టాయి. సెన్సెక్స్ 1100 (1.60%) పాయింట్లకు పైగా లాభంతో 74,300 స్థాయిలో ట్రేడవుతోంది. అదే సమయంలో, నిఫ్టీ కూడా దాదాపు 400 (1.70%) పాయింట్లు పెరిగి 22,550 స్థాయిలో ట్రేడవుతోంది.
సెన్సెక్స్లోని అన్ని స్టాక్స్ అంటే 30 స్టాక్స్ లాభాల్లో పయనిస్తున్నాయి. ముఖ్యంగా మెటల్, ఆటో షేర్లు బాగా లాభాల్లో ట్రేడవుతున్నాయి. ఆసియా మార్కెట్లలో పెరుగుదల వల్లనే భారతీయ మార్కెట్ లాభాలు చూస్తోందని నిపుణులు చెబుతున్నారు.ఆసియా మార్కెట్లలో.. జపాన్ నిక్కీ ఇండెక్స్ దాదాపు 6% పెరిగింది. అలాగే హాంకాంగ్ ఇండెక్స్ కూడా 2% పెరిగింది. వీటితో పాటూ అంతర్జాతీయ ఎక్స్ఛేంజ్లో ట్రేడవుతున్న నిఫ్టీ కూడా 1.5% పెరిగింది. ఇది మార్కెట్లో అప్ట్రెండ్ను సూచిస్తుంది. అలాగే నిఫ్టీ 50, సెన్సెక్స్ చార్టులు ఓవర్సోల్డ్ స్థాయిలను చూపుతున్నాయి. ఇది షార్ట్-కవరింగ్ , కొత్త కొనుగోళ్లకు దారితీస్తుందని మార్కెట్ నిపుణులు

# అద్వితీయంగా బ్రహ్మోత్సవాలు

**తిరుమల :**శ్రీరామనవమిని పురస్కరించుకుని కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయం బ్రహ్మోత్సవాలు వైభవంగా ఆరంభం అయ్యాయి. ఈ నెల 14వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఈ శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలను టీటీడీ అధికారులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తోన్నారు. ప్రతీరోజు కోదండరాములవారు వేర్వేరు అవతారాలతో భక్తులకు దర్శనం ఇస్తోన్నారు.వటపత్రశాయి అలంకారంలో..బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజైన మంగళవారం ఉదయం వటపత్రశాయి అలంకారంలో కోదండరామస్వామివారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం 7:30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల మధ్య స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. వందలాద మంది భక్తులు అడుగడుగున కర్పూర హారతులు పట్టారు. స్వామివారిని దర్శించుకున్నారు.ఈ నెల 11వ తేదీన జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణోత్సవం పండుగ వాతావరణంలో భక్తులందరూ వీక్షించేలా ఏర్పాట్లు చేపట్టాలని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచించారు. ఒంటిమిట్టలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సవిత, రవాణా శాఖ మంత్రి ఎం రామ్ ప్రసాద్ రెడ్డి, పలువురు తిరుమల తిరుపతి దేవస్థానం, జిల్లా అధికారులు ఇందులో పాల్గొన్నారు. ఏర్పాట్ల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.రాష్ట్ర విభజన అనంతరం దేవాదాయ శాఖ నుండి ఒంటిమిట్ట ఏకశిలానగరాన్ని 2015లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు టీటీడీలో విలీనం చేశారని గుర్తు చేశారు. అప్పటి నుండి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని అన్నారు.ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సీతారాముల కళ్యాణాన్ని వైభవంగా తెలిపారు.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# వాటర్ వర్క్స్ అధికారులతో సమావేశం నిర్వహించిన సబితా ఇంద్రారెడ్డి




**మహేశ్వరం** నియోజకవర్గము, జల్పల్లి మున్సిపాలిటీ,జల్పల్లి మున్సిపల్ కార్యాలయంలో త్రాగు నీటి సమస్య పరిష్కారానికి వాటర్ వర్క్స్ అధికారుల (HMWS అధికారులు)తో సమీక్ష సమావే శాము నిర్వహించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజవర్గము శాసనసభ్యులు శ్రీమతి. పి. సబితా ఇంద్రారెడ్డి గారు ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి గారు మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీలో ప్రజలకు ఎటువంటి త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మరియు వాటర్ లైన్మెన్లు కూడా దిశా నిర్దేశం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, జలమండలి అధికారులు వాటర్ లైన్ మ్యాన్లు మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ నూతన అధ్యక్షునిగా భాస్కర్ రెడ్డి నియామకం



**శంకరపట్నం/ ఏప్రిల్ 08:** మాన కొండూర్ నియోజకవర్గం పరిధిలోని ఇల్లంత కుంట మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్య క్షునిగా కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి నియామకమ య్యారు.ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ నియామక పత్రాన్ని భాస్కర్ రెడ్డికి అందజేశారు.ఇటీవల ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీలో మార్పులకు శ్రీకారం చుడతామని,కొత్తవారికి ప్రాధాన్యత కల్పిస్తామని ప్రకటించిన నేపథ్యంలో ఇప్పటి వరకు ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుని గా కొనసాగిన బి.రాఘవరెడ్డి పార్టీ పదవికి రాజీనామా చేశారు. దీంతో ఇల్లంతకుంట మండలం ముస్కానిపేట గ్రామానికి చెందిన కోమటిరెడ్డి భాస్కర్‌రెడ్డిని నూతన అధ్యక్షునిగా నియమించారు.ఇల్లంతకుంట మండలం సిరిసిల్ల జిల్లా పరిధిలోకి ఉండటంతో ఆ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా వ్యవహరిస్తున్న వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆమోదంతో ఈ నియామకం జరిగినట్టు డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ బహిరంగ సభ విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే కృష్ణారావు







**కూకట్ పల్లి** మంగళవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కార్పొరేటర్లతో ఈనెల 27వ తేదీన జరగబోవు బీఆర్ఎస్ బహిరంగ సభకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్య లు వల్ల అట్టడుగు వర్గాల నుంచి ఉన్నత స్థాయి వర్గాల వరకు అందరూ తీవ్రంగా నష్టపోతున్నారని.ఈ ప్రజా వ్యతిరేక పాలనను ప్రతి ఒక్కరికి తెలిసేలా ఎండగట్టాలని.నేడు చిరు వ్యాపారస్తులు, చిన్నచిన్న ఉద్యోగాలు చేసుకునే వారు కూడా ఎంతో సతమతమవు ఉన్నారని.ఈనెల 27వ తేదీన జరుగు పార్టీ బహిరంగ సభకు. కార్యకర్తలు,నాయకులు, ప్రజలను స్వచ్ఛందంగా విచ్చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజ కవర్గం బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు ముద్దము నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి,పండాల సతీష్ గౌడ్,జూపల్లి సత్యనారాయణ,పగుడాల శిరీషబాబురావు ,మందడి శ్రీనివాసరావు,సబియా గౌసుద్దీన్, మహేశ్వరి శ్రీహరి,మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్,పగడాల బాబురావు,మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసిద్ది పాల్గొన్నారు.

# రమణీయంగా రథోత్సవం



**నారాయణఖేడ్ డివిజన్ రిపోర్టర్ పెద్దశంకరంపేట : ఏప్రిల్ 08:**శ్రీరామ నవమి ఉత్సవాలను పురస్కరించుకొనిపెద్దశంకరంపేటలో సోమవారం అర్ధరాత్రి నుండి మంగ ళవారం వేకువ జామున వరకు శ్రీ సీతారాముల రథోత్సవం అంగరంగ వైభవంగా, రమణీయంగా నిర్వహిం చారు. రథం ముందు వేదబ్రాహ్మణు లచే హెూమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారాముల, లక్ష్మణ విగ్రహాలను ఎ రథంపై ఉంచి పట్టణ పురవీధులగుండా రథాన్ని ఊరేగించారు. రథంను కాషాయ జెండాలతో, రకరకాల పూలతో పాటు, మామిడి తోరణాలతో అందంగా ఎ అలంకరించారు. యువకులు, పెద్దలు జైశ్రీరాం, జైజై శ్రీరాం అంటూ నినాదాలు చేస్తూ స్థానిక రామాలయం నుండి పట్టణ పురవీధులగుండా భవానీ మాత ఆలయ కమాన్ వరకు రథాన్ని ఊరేగించారు. మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి మంగళ హారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకు న్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గుజ్జరి కనకరాజు, ఆలయ కమిటీ మురళి పంతులు సభ్యులు జంగం శ్రీనివాస్, సుభాశ్‌గౌడ్, రాగం సిద్దు, రాగం శ్రీను, మురళి పంతులు.కందుకూర్ రవీందర్ ఆర్ఎస్ సంతోష్, అన్నారం సత్యనారాయణ, గంగారెడ్డి, ఆర్ఎన్ సంతోష్కుమార్

# 80 కోట్ల మంది ప్రజలకు ఉచిత రేషన్ ఇచ్చిన ఘనత

**బి జె పి ప్రభుత్వానిదే: వడ్డేపల్లి రాజేశ్వరరావు**

**కూకట్ పల్లి:**రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు పులిగోల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అల్లాపూర్ డివిజన్ నందు డివిజన్ అధ్యక్షుడు విజయ్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ 45'వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించ డం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొనగా వారికి డివిజన్ నాయకులు ఘన స్వాగతం పలికారు, వివేకానంద నగర్ పోలింగ్ బూత్ అధ్యక్షుడు సాయి చంద్ బిజెపి జెండాను ఆవిష్కరించగా డివిజన్ నాయకులు కార్యకర్తలు అందరూ భారత్ మాతాకీ జై ! బిజెపి జిందాబాద్ ! అని జయ జయ నినాదాలు చేశారు.అనంతరం



ఆనాడు పార్టీ కోసం అమరులైన నాయకుల ను కార్యకర్తలను, వారు చేసిన ప్రాణ త్యాగాలను గుర్తు చేసుకుని వారికి నివాళు లర్పించారు, పార్టీ కోసం అనుక్షణం కష్టపడే కార్యకర్తలు పార్టీ దృష్టిలో ఉంటారని, వారికి సరైన సమయంలో మంచి సముచిత స్థానం కల్పిస్తారని తొందరపాటు నిర్ణయాలు మంచివి కాదని తెలియజేస్తూ ఉచిత వ్యాక్సిన్, ఐదు సంవత్సరా లు 80కోట్ల మంది ప్రజలకు ఉచితరేషన్ ఇచ్చిన ఘనత నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వానిదేనని, రాష్ట్ర ప్రజలు భారతీయ జనతా పార్టీని రోజు రోజున ఆదరిస్తు న్నారని దానికి ఉదాహరణ మొన్న జరిగినటువంటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు సీట్లను కైవసం చేసుకోవడం అని రాజేశ్వరరావు తెలియ జేశారు, ఈ కార్యక్రమంలో అల్లాపూర్ డివిజన్ నాయకులు కార్యకర్తలు, వివేకానంద నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగికి విరమణ తప్పదు

**నారాయణఖేడ్ డివిజన్ రిపోర్టర్ పెద్ద శంకరంపేట ఏప్రిల్ 8:** ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని టి పి టిఎఫ్ రాష్ట్ర నాయకులు అశోక్ కుమార్ రాములు కొండల్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం పెద్ద శంకరంపేట లోని వెంకన్న గారి సంగమేశ్వర్ పదవి విరమణ అభినందన సభ విద్యార్థుల మధ్య ఘనంగా జరిగింది ఈ సందర్భంగా కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన మీరు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తాను చేసిన సేవలను వారికి గుర్తింపునిస్తాయని ఈరోజు ఇంత ఘనంగా అభినందన సభ నిర్వహించడం చూస్తుంటే సంగమేశ్వరన్ చేసిన సేవలే ఆయనకుఈ సన్మాన రూపంలో గుర్తింపునిచ్చినట్లు భావిస్తున్నా మని అన్నారు సంగమేశ్వర్ ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమందిని ఉన్నత శిఖరాలకు అధిరోహింప చేశారని ఒక బీద కుటుంబంలో పుట్టిన ఈయన ఈయన భార్య ఉపాధ్యాయులుగా విద్యార్థులకు విద్య నేర్పుతూ తమ పిల్లలను కూడా క్రమశిక్షణతో పెంచి మంచి విద్యాబుద్ధులు చెప్పడం వల్ల నేడు ఇద్దరు కుమార్తెలు డాక్టర్లుగా



స్థిరపడ్డారని అన్నారు సన్మానకైత సంగమేశ్వర్ మాట్లాడుతూ తాను ఎక్కడ పనిచేసిన నిబద్ధతతో పనిచేశానని విద్యార్థుల కు మంచి భవిష్యత్ ఇవ్వాలని ఉద్దేశంతోనే పనిచేశామని అన్నారు తన తోటి ఉపాధ్యాయులు తనకు సహకరించడం వల్ల ప్రధానో పాధ్యాయ వృత్తి కూడా సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు విట్టల్ విజయకుమార్ రాజేశ్వర్ శేఖర్ వివిధ సంఘాల నాయకులు బి శ్రీనివాస్ రామచంద్ర చారి కుమార్ మారుతి గోపి ప్రసన్నకుమార్ రామకృష్ణ గౌడ్ గుజ్జరి రవి నందయ్య గారి శ్రీనివాస్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యంతోనే

## తల్లి కడుపులోనే ఓ పసిగందు ప్రాణాన్ని బలికొంది

**వనపర్తి జిల్లా ఆత్మకూర్ ఏప్రిల్ 8:**ఆత్మకూరు అమరచింత మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యంతోనే ఓ పసిగందు ప్రాణాన్ని బలికొందని అదే క్రమంలో తల్లి ఆరోగ్య పరిస్థితి విసరించడంతో ఆమెను ప్రాణాలతో కాపాడేందుకు చివరకు పసికందు తలను మెడను వేరు చేయాల్సి వచ్చిందని ఈ ఘటన వనపర్తి జిల్లా అమరచింత మండలం కేంద్రంలో సోమవారం రాత్రి చోటు చేసుకోగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది వివరాల్లోకెళితే అమరచింత మండలం చంద్రగట్టు మండలానికి చెందిన అనిత అనే గర్భిణి నెలలు నిండాయని ఈ క్రమంలో ఆమెకు సోమవారం రాత్రి 11 గంటలు లకు పురిటి నొప్పులు తీవ్రం కావడంతో ప్రసాద్ వేదంతో అమరచింత ప్రభుత్వ ఆసుపత్రికి కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ తో తరలించారు ఆ సమయంలో డాక్టర్లు ఎవరు లేకపోవడంతో స్టాఫ్ నర్స్ ఆమెకు ప్రసవం చేసేందుకు ప్రయత్నించగా సాధ్యం కాలేదని ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి గర్భిణీ ని తీసుకెళ్లాలని కుటుంబ సభ్యులకు స్టాఫ్ నర్స్ సూచించారు చేసేదేమీ లేక అనిత కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ లో ప్రభుత్వాసుపత్రికి



తరలించారు బాధితురాలను ప్రసవించడానికి ప్రయత్నించిన వైద్యులు పిండము వెనక భాగంలో రావడంతో ఆపరేషన్ చేస్తేనే తల్లి బిడ్డను కాపాడలేమని సమయం లేనందున ఏదైనా ఆస్పత్రికి తీసుకెళ్లండి అని వైద్యులు సూచించారు రెండు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందుబాటులో లేని అనితను ఆత్మకూరు ప్రైవేట్ ఆసుపత్రి కి తీసుకెళ్లారు పరిస్థితి విషమించడంతో తల్లిని కాపాడే ప్రయత్నంలో పసికందు తలను మెడను రెండు



భాగాలుగా చేసి బయటకు తీసి తల్లి ప్రాణాన్ని కాపాడే ప్రయత్నం చేశారు ఈ ఘటనపై వనపర్తి జిల్లా డి ఎం హెచ్ ఓ శ్రీనివాసులు స్పందించారు ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించి ఎక్కడ లోపం జరిగిందో తెలుసుకొని చర్యలు తీసుకుంటామని అన్నారు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండి పేదలకు సకాలంలో వైద్యం అందిస్తే ఆ మహిళకు గర్భశోకం తప్పేదని బాధ్యురాలి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు

# బెట్టింగ్‌లకు పాల్పడిన, ప్రోత్సహించిన కఠిన చర్యలు

**మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడారు.**
**- బెట్టింగ్‌లకు పాల్పడిన, ప్రోత్సహించిన కఠిన చర్యలు**
**- ఐపిఎల్ క్రికెట్, ఆన్లైన్ జూదం, గేమ్ యాప్ లలో బెట్టింగ్ ల విషయమై పిల్లలో మార్పును గమనించాలి.**
**- ఆకర్షణీయమైన సందేశాలు, ప్రకటనలు నమ్మి క్రీడా యాప్ లలో బెట్టింగ్ పెట్టి మోసపోవద్దు.**
**- బెట్టింగ్ యాప్ లతో ఆర్థిక నష్టం తీవ్రంగా ఉంటుంది.**
**నరసింహ ఐపిఎస్ ఎస్పి సూర్యాపేట జిల్లా**

**సూర్యాపేట :**ఎవరైన క్రికెట్ బెట్టింగ్, ఆన్లైన్ గేమ్స్, పేయింగ్ గేమ్స్, ఆన్లైన్ జూదం రమ్మి లాంటి ఆటల్లో ఇతరత్ర బెట్టింగ్‌లకు పాల్పడిన ప్రోత్సహించిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ గారు హెచ్చరించారు. జిల్లా పరిధిలో యువత క్రీడల్లో ఆన్లైన్ బెట్టింగ్‌లు పెట్టడం, తీవ్రంగా నష్టపోవడం లాంటి అంశాలపై అవగాహన కల్పించడంలో భాగంగా ఎస్పి గారు ఓ ప్రకటన చేస్తూ ఇటీవల కాలంలో సులభంగా డబ్బు సంపాదిం చాలనే ఆలోచనతో యువత



అధికంగా క్రికెట్ బెట్టింగ్ యాప్‌ల మోజులో,ఇతర బెట్టింగ్‌ల మోజులో పడివారి బంగారు భవిష్యతు _ను అంధకారం చేసుకోవడమే కాకుండా అప్పుల పాల్కె ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి సాధించడంతో ప్రతి ఒక్కరికి ఇంటర్ అందుబాటులోకి రావడంతో పాటు, సోషల్ మీడియా సైతం యువతకు మరింత చేరువ అయింది. తద్వారా మోసగాళ్ళ మోసపూరితమైన ప్రకటనలు, సందేశాలకు యువత ఆకర్షితుల్కె సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంగా ఆన్‌ల్కెన్ బెట్టింగ్ యాప్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ పాటు, ఇతరత్రా బెట్టింగ్‌ల వైపు యువత తొంగిచూడమే కాకుండా ఇంటి సభ్యులకు తెలియకుండా వీటిల్లో పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా పూర్తిగా నష్టపోవడంతో పాటు కొన్ని సందర్భాల్లో యువత బల వన్మరణాలకు పాల్పడుతున్నారు.ఈ బెట్టింగ్ భూతాన్ని కట్టడి చేయాల్సిన బాధ్యత మనందరిపై వుందని అన్నారు. ఐపిల్ సిజన్ ప్రారంభం అయింది.ఇది దృష్టిలో వుంచుకోని తల్లిదండ్రులు సైతం తమ పిల్లలపై నిఘా పెట్టాలని,ముఖ్యంగా వారు క్రికెట్ మ్యాచ్‌లు ప్రసారం అయ్యే సమయాల్లో వారి ప్రవర్తతో పాటు, వారు సెల్‌ఫోన్లలో మాట్లాడే సంభాషణపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని ఎస్పిగారు సూచించారు. బెట్టింగ్‌లను కట్టడి చేసేందు కు గాను పెద్దఎత్తున చర్యలు చేపట్టడం జరిగిందని, ఇందుకోసం ప్రస్తుతం పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని విని యోగించుకోవడంతో పాటు,ప్రత్యేక బృందాలను వినియోగిం చుకొవడం జరుగుతోంది.ఎవరైన బెట్టింగ్‌లకు పాల్పడినట్లుగా సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ఎస్పిగారు వెల్లడిరచారు

# మాథమాటిక్స్ ఒలింపియాడ్ లో మొలంగూర్ విద్యార్థిని ప్రతిభ

**శంకరపట్నం/ ఏప్రిల్ 08:**అల్ఫోర్స్ పాఠశాల ల ఆధ్వర్యంలో నిర్వహించిన మాథమాటిక్స్ ఒలింపియాడ్ లో పాఠశాల నుండి ఎంపికయి విశేష ప్రతిభ కనపరచిన 8 వతరగతి విద్యార్థిని కుమారి %చీ%. సుస్మిత కు జిల్లా స్థాయిలో 10 వ ర్యాంక్, జాతీయ స్థాయిలో 387 వ ర్యాంక్ సాధించినందుకు, జిల్లా కేంద్రం లో నిర్వహించిన కార్యక్రమం లో జిల్లా అధికారులు,, మండల విద్యాధికారి శ్రీ లక్ష్మినారాయణ గారి చేతుల మీదుగ ప్రశంస పత్రాన్నీ ఈరోజు అందచేశారు.. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కంకణాల నీరజ గారు, విద్యార్థినిని, గైడ్ టీచర్ శ్రీమతి లక్ష్మి గారిని అభినందించారు.. నీరజ గారు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం, ఇంగ్లీష్ లో పాఠశాల విద్యార్థి కూడా జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చి బహుమతి, ప్రశంస గెల్చుకొన్న విషయం గుర్తు చేస్తూ అదే విధంగా సైన్స్ ఎక్సహిబిషన్ లో కూడా పాఠశాలకు ప్రశంసలు వచ్చిన విషయాన్నీ మరొక్కసారి గుర్తు చేశారు.. ఈ విద్యా సంవత్సరం జిల్లాలో పాఠశాల పేరును నిలబెట్టిన పాఠశాల విద్యార్థిని విద్యార్థులనః వారిని తీర్చి దిద్దిన పాఠశాల ఉపాధ్యాయ బృందాన్నీ ప్రత్యేకంగా అభినందించారు.. తల్లితండ్రులు, గ్రామ పెద్దల సహకారం తో వచ్చే విద్యా సంవత్సరం పాఠశాల విద్యభివృద్ధికీ, పాఠశాల విద్యార్థుల సంఖ్యను మరింతగా పెంచడానికి పలు ప్రణాళికలు, ఇప్పటికే సిద్ధం చేసామని అందరి సహకారం తో మరింతగా ముందుకు వెళ్తామని తెలియచేసారు.



# విశాఖ పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత పాలిసెట్ శిక్షణ తరగతులు ప్రారంభం



**గోపాలపట్నం:**స్థానిక విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ కళాశాలలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాలలో పాలిసెట్ ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభించినట్లు పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ పి.ప్రసాద్ తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులంతా ఈ అవకాశాన్ని వినియో గించుకోవాలని, అదేవిధంగా శిక్షణకు వచ్చే విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేస్తామని తెలిపారు,ఇంకా పాలిటెక్నికల్ ఎంట్రన్స్ పరీక్షకు దరఖాస్తు చేసుకోకపోతే కళాశాలలో ఉచితంగా దరఖాస్తుల అందజేస్తామని అన్నారు,ప్రతిరోజు ఉదయం 9:30 గంటల నుండి 4 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని సూచించారు,ఈ శిక్షణ తరగతులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని మంచి ర్యాంకు సాధించాలని కళాశాల చైర్మన్ జి. సత్యనా రాయణ,ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డా.జీ.వి ప్రదీప్ వర్మ అభిప్రాయు వ్యక్తం చేశారు,ఈ కార్యక్ర మంలో వివిధ విభాగాల అధిపతులు పాలిటెక్నిక్ అధ్యాపక సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే






**చిలకలూరిపేట:**నారాయణ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్ర మం జరిగింది. దీనిలో ముఖ్య అతిథిగా యన్. భాగ్యలక్ష్మీగా డెంటల్ సర్జన్, పాల్గొని మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు విధ్యాభ్యాసంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాక్షించారు. ఆహారపు అలవాట్లు గురించి తల్లిదండ్రులకు సలహాలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమానికి విశిష్టత అతిథిగా వై. లక్ష్మణరెడ్డి,ఎజిఅమ్ పల్నాడు జోన్, ప్రిన్సిఫల్ కె.శేషగిరిరావు.కో. ఆర్డినేటర్న ఎస్ కె గౌసియాబేగం,ఎస్ కె రిహానా మరియు వైస్ప్రిన్స్ ఫిల్స్ జి నాగవర్ధనీ,ఎస్ వసుంధర,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొని బహుమతులు అందజేశారు.

# ప్రభుత్వ "ఈగల్ " కమిటీ సభ్యులుగా అరసవల్లి, చెరుకువాడ....





**భీమవరం :**నేటి సమాజాన్ని అతలాకు తలం చేస్తూ దేశాన్ని పట్టి పీడుస్తున్న మత్తు పదార్థాలను నిరోధించడానికి రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల వారిగా అధికారులతో స్వచ్ఛంద సంస్థ సభ్యులతో కమిటీలు వేసింది. "ఈగల్ " పేరిట ఏర్పాటు చేసిన కమిటీలో రాష్ట్ర ఛైర్మన్ గా డీజీపీ, జిల్లాలో ఎస్పీ నయీం, ఎఎస్పీ భీమారావులు ఈ కమిటీలో నిర్వహణ కమిటీ చైర్మన్ లుగా ఉన్నారని, స్వచ్ఛంద సంస్థల సభ్యులను కూడా నియమించారని, వారిలో భీమవరం నుంచి చెరుకువాడ రంగసాయి, అరసవల్లి సుబ్రమణ్యం లను నియమించారని రంగసాయి తెలిపారు. ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తామని, అన్ని పాఠశాలల కళాశాలలో ఈ మత్తు పదార్థాల నివారణ పై అవగాహన కల్పిస్తామని అన్నారు.

# ప్రతిఒక్కరూ నైతిక బాధ్యతతో ప్లాస్టిక్ ను నివారించాలి..ఈవో నగేష్...




**భీమవరం :** మీ ఆరోగ్యం మీ సొంతమని, ప్లాస్టిక్ వాడకంతో చేసుకోవద్దు అంతమని, ప్లాస్టిక్ మహమ్మారి క్యాన్సర్ వ్యాధికి మూల కారణంగా ఉందని శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, పురపాలక సంఘం ఆధ్వర్యం లో భీమవరం మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద భక్తులతో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన సదస్సు,ఉచితంగా గుడ్డ సంచులను పంపిణీ చేశారు.ఆలయ ఈవో మహాలక్ష్మి నగేష్ మాట్లాడు తూ ప్రతిఒక్కరూ నైతిక బాధ్యతతో ప్లాస్టిక్ ను నివారించాలని,ఈ దేవస్థానంలో ప్రతి శుక్రవారం దాతల సహకారంతో భక్తులకు గుడ్డ సంచులను అందిస్తామని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ప్రతి దేవాలయంలో పరిశుభ్రత తోపాటు ప్లాస్టిక్ ను కూడా నిషేధించాలని అన్నారు. కార్యక్రమంలో నల్లం లోకనాథం, రామకృష్ణ, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# నేడు కోటనందూరు మండలం లో ఎమ్మెల్యే దివ్య ఆధ్వర్యంలో "ప్రజాదర్బార్"...

**ఎంపీడీవో వెంకట నారాయణ.**

**కోటనందూరు:**కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం , కోటనందూరు మండలంలో తుని నియోజకవర్గ ఎమ్మెల్యే యనమల దివ్య ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పి వెంకటనారాయణ తెలియజేశారు. 9-4-25 వ తేదీ బుధవారం ఉదయం 10:30 నుండి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరుగుతుందని ప్రజలు ఇచ్చే తమ అర్జీలు ఎమ్మెల్యే స్వయంగా స్వీకరిస్తారని, ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో అధికారులు అందరూ పాల్గొని వారి యొక్క సమస్యలు తక్షణం పరిష్కరిస్తారని, ప్రజాప్రతినిధులు కూడా పాల్గొంటారని, ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని ఎంపీడీవో ఒక ప్రకటనలో తెలియజేశారు.



# షెడ్యూల్ కులముల అభివృద్ధి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక...

**ప్రెసిడెంట్ గా స్టాన్లీ రాజు, డెవలప్ మెంట్ కమిటీ చైర్మెన్ డా వీరయ్య ఎన్నిక...**





**భీమవరం :** షెడ్యూల్ కులముల అభివృద్ధి సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం భీమవరం అంబేద్కర్ భవనంలో ఎన్నుకున్నారు.ప్రెసిడెంట్ కాటం స్టాన్లీ రాజు, సెక్రటరీ డా ఎన్ విజయ్ కుమార్, ట్రెజరర్ డా ఎంఎన్ వి ప్రసాద్, భవన్ డెవలప్ మెంట్ కమిటీ చైర్మెన్ డా ఆడమిల్లి వీరయ్య, హోనరబుల్ చైర్మెన్ యేలేటి న్యూటన్, హనరబుల్ ప్రెసిడెంట్ గంటా సుందర్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ గా దుండి అశోక్ బాబు లను ఎన్నుకున్నారు. అనంతర తాళం కప్పలు, సొసైటీ రికార్డులు సభాపక్షంగా నూతన ప్రెసిడెంట్ స్టాన్లీ రాజుకు అందించారు. ఈ భవనం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ భవనం షెడ్యూలు కులాలు అందరికీ చెందుతుందని, ప్రతి ఒక్కరూ ఈ భవనమును ఉపయోగించుకోవచ్చనని అన్నారు. నీలం అశోక్ కుమార్,బిరుదుగడ్డ రమేష్ బాబు,ముఖ్య సలహా దారుగా గమిడి నెల్సన్,మీసాల జయరాజు,గుల్లంకి రాజు, కొండేటి సుధాకర్,సోడదాసి గంగయ్య,బందెల జార్జిరాజు, పోతుల శ్వేత,ఆర్గనైజింగ్ సెక్రటరీ పిల్లి అమూల్యారావు, పాము రవికుమార్,సువర్ణరాజు,చిన్నం కమలహాసన్,వరిగేటి రాజబాబు పిసికే శ్రీనివాసరావు,ఈది రవి,మహిళా ప్రతినిధులుగా లక్కాబత్తిన జ్యోతిర్మయి, సత్యాల శాంత కుమారి, గరికిముక్కు మేరి ఆలీషా, పాలవెల్లి మంగ, బందెల ప్రమీలా, చిగురుపాటి రాహేలు, కమిటీ సభ్యులుగా పెదపాటి రాజబాబు, చిగురుపాటి ఏసురాజు, ముత్యం గాంధీ, కోనాల డేవిడ్ సన్, పోతుల ఆనంద్, పాము నరశింహారావు, తాళ్ళూరి సురేష్ కుమార్, బోడిగడ్డ యెహెూషువా, బిరుదుగడ్డ సుమన్, కొక్కిరిగడ్డ శామ్యూల్ జాన్, మారంపూడి బాజ్జి, గోడి షణ్ముఖరావు, గోడి జ్ఞానరత్నం, అద్దంకి జయరాజు, మద్దా శాంత సింగ్, పాము కేరి ఇమ్మానియేలు రాజు, సంద్రమల్ల శ్యామ్ బాబు, గోడి సన్నీ, పొట్టి శాంత కుమార్, పెనుమాల నరసింహస్వామి, బుంగా ప్రహల్లాదుడు, బడుగు బాలరాజు, వేగి రమణ లు ఎన్నికయ్యారు. ఎన్నికైన సభ్యులను ఘనంగా సత్కరించారు.

# ఉప ముఖ్యమంత్రి మాకు రోడ్లు వెయ్యాండి..

**అనంతగిరి జడ్పిటిసి కామ్రేడ్ దీసారి గంగరాజు...**



**అనంతగిరి:**అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి అరకు రైల్వే గేస్ట్ హౌస్‌లో మంగళవారం కలిసిన ప్రజా ప్రతినిధుల బృందం మరియు అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు,రాష్ట్ర సర్పంచ్ ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిలకలపూడి పాపారావు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి సర్పంచ్ ల నిధులు విధులు కోసం అరగంటసేపు చర్చించిన అనంతరం స్థానిక మండల జిల్లా సమస్యలపై ఏజెన్సీ ప్రాంతంలో నెలకొన్న సమస్యలపై ప్రస్తావిస్తూ అరకు లోయ ప్రాంతియ ఆసుపత్రిలో గర్భిణీలకు స్కేనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని,అనంతగిరి మండలంలో 25 సంవత్సరాల క్రితం వేసిన బీ.టి రోడ్లు గతుకుల మాయంగా మారాయి.

1)బొర్రా గేటువలస నుండి కోనాపురం మీదుగా కరాయిగుడ నుండి లోతేరు జంక్షన్ వరకు 12 కిలోమీటర్లు బీ.టి.నిర్మించాలి.

2)అనకాపల్లి జిల్లా దేవరపల్లి మండలం మీదుగా అనంతగిరి మండలం జీనబాడు పినకోట,పెదకోట,కివర్ల పంచాయితీల మీదుగా హుకుంపేట మండలం ఉప్ప వరకు బీ.టి తారు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి.

3) ఎగువశోభ పంచాయితీ మరదగుడ కాఫీ ప్లాంటేషన్ నుండి జాముగుడ,కమలాపురం మీదుగా ఎగువశోభ వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలి.

4)కొండిభ పంచాయితీ సింగర్భ జంక్షన్ నుండి అంబోట్ మామిడి,కొత్తవలస,రంజనివలస,కపటివలస,బలియగుడ వరకు ఫార్మేషన్ రోడ్డు నిర్మాణం చేయాలి.

5)నడిమివలస నుండి దుంబ్రివలస పివీటిజి గ్రామానికి రోడ్డు నిర్మించాలి.

6)కివర్ల పంచాయితీ బొంగిజ గ్రామం నుండి లంగుపర్తి చీడివలస వరకు బీ.టి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి.

7)పినకోట పంచాయితీ చీడిమెట్టు బోనురు నుండి గడ్డిబంద మీదుగా లంగుపర్తి పంచాయితీ ఒనుకొండ,మెట్టువలస వరకు రోడ్డు నిర్మాణం చేయాలి.

8)కొత్తూరు పంచాయతీ కృష్ణాపురం నుండి టెంకుబుడ్డి, బూసిపాడు వరకు రోడ్డు నిర్మాణం చేయాలి.

9)వేంగడ పంచాయతీ దుంబ్రివలస జంక్షన్ నుండి గోమంగిపాడు మీదుగా మంద్రువలస నుండి సూకుడుపుట్టు వరకు రోడ్డు నిర్మాణం చేయాలి.

10)బందవలస నుండి మెట్టపాడు వరకు రోడ్డు నిర్మాణం చేయాలలి.

11)పైనంపాడు పంచాయితీ దుర్గం,ఈదులపుట్టు గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు కల్పించాలి.

అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో బొడ్డవర నుండి తైడా,చిమిడిపల్లి,బొర్రా-అరకు వరకు రైల్వే లైన్ లో 2018 నుండి 54 మంది కార్మికులు నైట్ పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్నారు.కాంట్రాక్టర్ వై.వెంకటరమణ కు పి.ఎఫ్. కట్టాలని,ఇ.ఎస్.ఐ కట్టాలని అడిగినందుకు విధులు నుండి తొలగించారు.కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని, కార్మికులకు విధుల్లో తీసుకోవాలని వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు టోకురు సర్పంచ్ కిల్లో మోస్య,గసభ సర్పంచ్ పాంగి సునీత,పద్మపురం సర్పంచ్ పెట్టెలి సుస్మీత కొర్రాయి సర్పంచ్ పూజారి కొమ్ములు, బొండం సర్పంచ్ దురియ భాస్కరరావు, అనంతగిరి సూపర్ సర్పంచ్ సోమెల నాగులు,గిరిజన సంఘం నాయకుడు నరాజీ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సరి కొత్త రాజకీయాలు చేద్దాం రండి: కదిలిరండి! ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం రాజుబాబు



**కొయ్యూరు:**సరికొత్త రాజకీయాలు చేద్దాం కదిలి రండని భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు పిలుపునిచ్చారు.గతం నుండి నేటి వరకు రకరకాల రాజకీయ పార్టీలలో రకరకాల రాజకీయాలు చేసామని,అలాంటి రాజకీయాలను స్వస్తి చెప్పి సరికొత్తగా మన కోసం మనం రాజకీయం చేద్దామని,ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఎదురు చూసి మోసాపోకుమా అని పెద్దలు ఊరికే అనలేదని,ఇప్పటివరకు రకరకాల రాజకీయ పార్టీలను,రకరకాల నాయకులను చూసాం. కుటుంబ పార్టీలను చూసి,కుల పార్టీలను చూసాం,మత పార్టీలను చూసాం కానీ ఏ పార్టీ కూడా ఆదివాసీ జాతి కోసం పని చేయడం లేదన్నది జగమెరిగిన సత్యం.ఇప్పటి వరకు ఒక ఎత్తు అయితే ఇప్పటి నుండి మరొక ఎత్తని,ఆదివాసీలం సొంతంగా రాజకీయాలు చేయాల్సిందే.ఆదివాసీలం ఆత్మ గౌరవంతో రాజకీయాలు చేద్దామని,అసలు ఆదివాసీలుగా రాజకీయాలు ఎందుకు చేయాలని ఆలోచించినప్పుడు ఆదివాసీ జాతిని కాపాడుకునేందుకు ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలు,జిఓలు సక్రమంగా అమలు చేయించుకోవడానికి ఆదివాసీలు ఖచ్చితంగా రాజకీయాలు చేయాల్సిందే లేదంటే ఆదివాసీ హక్కులు,చట్టాలు,జిఓలు తుంగలో తొక్కబడతాయని బుద్ధి జీవులందరికి తెలిసిందే.ప్రజాస్వామ్యంలో రాజకీయాలే అత్యున్నతమైనవి.రాజకీయాల్లో ఏదైనా సాధ్యమే.ఏమైనా చేయొచ్చు,జరగొచ్చు.ఆదివాసేతర పార్టీలు ఆదివాసీ హక్కులు, చట్టాలు,జిఓలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని,కావాలనే హక్కులు, చట్టాలు, జిఓలను అమలు చేయడం లేదు.ఆయా పార్టీలలో ఉన్న ఆదివాసీ నాయకులు కూడా మాట్లాడలేకపోతున్నారు. ఆదివాసీలకు ప్రత్యేకంగా ఒక రాజకీయ పార్టీ లేక పోవడంతో ఇన్నాళ్లు ఏదో ఒక పార్టీలో దిక్కు లేక ఉండాల్సిన పరిస్థితి ఉండేది కానీ ఈ రోజు ఆ పరిస్థితి లేదు, ఆదివాసీలకంటూ ఒక రాజకీయ పార్టీ ఉందని,పూర్తిగా ఆదివాసిలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు,చట్టాలతో కూడిన ఎజెండాతోనే ఆదివాసీ పార్టీ నడుస్తున్నదని,ఆదివాసేతర పార్టీలలో ఉన్న పెద్ద ఆదివాసీ నాయకులమని చెప్పుకొనే వారు కూడా చిన్నబోతున్నారని, ప్రభుత్వం నామినేటెడ్ పోస్టుల భర్తీ చేసినప్పుడు పెద్ద నాయకులు పడిన అవమానం వర్ణనాతీతం, పోనీ ఆ పదవులతో తమ జాతికి ఏమైనా మంచి చేయగలరా అనుకుంటే అది ఏమి లేదు,ఇంకా నష్టం కలిగిస్తున్నారు,గత ప్రభుత్వ హయాంలో ఎస్టీ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగానే వాల్మీకి బోయలను గిరిజన జాబితాలోకి కలపాలని నిర్ణయం తీసుకున్నట్టు ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా చెప్పిన విషయం అందరికీ తెలిసిందే.అసెంబ్లీలో ఉన్న గిరిజన ఎమ్మెల్యేలు ఒక్కరు కూడా మాట్లాడలేదు.ఆ పార్టీలో ఉన్న ఆదివాసీ నాయకులకు,కార్యకర్తలకు బాధగా ఉండవచ్చు కానీ చెప్పలేని పరిస్థితి.ఆదివాసేతర పార్టీలో స్వేచ్ఛ లేదు అనడానికి మరో ఉదాహరణ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నుండి గెలిచిన పాడేరు,అరకు ఇద్దరు ఆదివాసీ ఎమ్మెల్యేలు ఆదివాసీ జాతి సమస్యలపై అసెంబ్లీలో తమ గళం విప్పడానికి సిద్ధం అయ్యి, అసెంబ్లీ వరకు వెళ్ళిన వారి నాయకుడు జగన్ వెళ్ళవద్దంటే వెళ్ళలేక, ఉండలేక ప్రజల దగ్గర అవమానం పడుతున్న విషయం అందరికీ తెలిసిందే.ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న గిరిజనేతరులు సంఘాలు పెట్టుకొని పోరాడాలని,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (గిరిజన సంక్షేమం)వ్యవస్థను తీయించేసానని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రగల్భాలు పలికి ఆదివాసీజాతికే కళంకితుడుగా మారారు. అసెంబ్లీలో జిఓ 3 మీద మాట్లాడి శభాష్ అనిపించుకొన్న రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష ఏజెన్సీలో గిరిజనేతరులకు ఇళ్లు ఇవ్వమని ఛీ అనిపించుకొన్నారు.ఎవరో వ్రాసిచ్చిన స్క్రిప్ట్ ను ఆదివాసీ ప్రజా ప్రతినిధులు చదువుతున్నారని,21వ శతాబ్దంలో కూడా సొంతంగా ఆదివాసీలు మాట్లాడలేరా,ఇలాగైతే ఆదివాసీల పరిస్థితి ఎప్పుడు మారుతుందని,తరాలు మారుతున్న ఆదివాసీల తలరాతలు మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ ఛైర్మన్ మొడియం శ్రీనివాస్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బంగారు వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి కల్పన కోసం రుణాలు మంజూరు చేయండి.. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని

**బీసీ. ఓబీసీ, ఓసీ,లబ్ధిదారులకు రుణమేళ**



**చిలకలూరిపేట:**స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో ఉన్న మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాల్ నందు సోమవారం నాడు బీసీ. ఈ బీసీ, ఓసి లబ్ధిదారులకు కార్పొరే షన్ లోన్లకు సంబంధించి, మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన రుణాల కోసం ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకున్న వారికి, బ్యాంక్ మేనేజర్ల ఆధ్వర్యంలో అర్జీల స్వీకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ ముఖ్య అతిథిగా పాల్గొనిఆయన మాట్లాడుతూ మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ,చొరవతో జిల్లాలోనే అత్యధిక శాతం మందికి రుణాలు మంజూరు అయ్యే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు, చిన్న చితక వ్యాపారాలు చేసే అవకాశం ఉన్న ప్రతి వక్కరు రుణం కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచనలు చేశారు .2024-25 ఆర్థిక సంవత్సరానికి బీసీ, ఈబీసీ, ఓసీ వర్గాలకు వ్యవసాయం, రవాణా, పరిశ్రమలు, ఎలక్ట్రానిక్ సర్వీసులు, చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా స్థిరపడేందుకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను కోరారు.

# యనమల 42 సంవత్సరాల రాజకీయ ప్రస్థానం సభను విజయవంతం చేయండి....

**యనమల బాల గోవింద తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు.**



**కోటనందూరు:**కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం తునిలో ఈనెల 10వ తేదీన సాయం త్రం జరిగే తెలుగుదేశంపార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు 42 సంవత్సరాల రాజకీయ ప్రస్థానం సభను విజయవంతం చేయాలని తెలుగు దేశం పార్టీ యువ నాయకుడు యనమల బాల గోవిందు తెలుగుదేశంపార్టీ అభిమానులకు, కార్యకర్తలకు, నాయకులకు, శ్రేయోభిలాషులకు, ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లా డుతూ యనమల రాజకీయ ప్రస్థానం 1982 నుండి ప్రారంభమై నేటి వరకు 42 సంవత్సరముల పాటు దిగ్విజయంగా కొనసాగిందనీ,ఎన్నో పదవులు అలం కరించి ఆ పదవులకే వన్నె తెచ్చారని, తుని నియోజకవర్గానికి మంచి గుర్తింపు తీసుకొచ్చారని, ఎన్నో సంస్కరణలు అమలు చేశారని తెలియజేశారు. రేపు జరగబోయే సభలో యనమల రామ కృష్ణుడు రాజకీయ జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించనున్నారని ఈ కార్యక్రమానికి అతిరథ మహారథులు అందరు విచ్చేస్తున్నారని తెలియజేస్తూ ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సుంకరమెట్టలో ఉడెన్ బ్రిడ్జ్ ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి

**ఎకో టూరిజం ప్రాజెక్టు కింద రూ.19 లక్షలతో చెక్క వంతెన నిర్మాణం.ట్రీడెక్స్, బర్డ్ నెస్ట్, వృక్ష జాతుల ఎగ్జిబిషన్ సందర్శన.**





**అరకులోయ:**ఎకో టూరిజం అభివృద్ధిలో భాగంగా అరకు మండలం,సుంకరమెట్ట కాఫీ ఎస్టేట్స్ లో ఏర్పాటు చేసిన చెక్క వంతెనను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు,అటవీ పర్యావరణశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభించారు.జిల్లా పర్యటనలో భాగంగా రెండో రోజు సుంకర మెట్టలో రూ.19 లక్షల అంచనా వ్యయంతో కాఫీ తోటల మధ్య నిర్మించిన చెక్క వంతెనను పర్యాటకులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ముందుగా ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ ఆర్.వి. సుజయ కృష్ణ రంగారావుతో కలసి కాఫీ తోటల్లో మొక్కలు నాటిన ఉప ముఖ్యమంత్రి అనంతరం కాఫీ తోటల మధ్య ఆ వంతెన పై కెనోపీ వాక్ ప్రారంభించారు. ఉడెన్ బ్రిడ్జ్ పై నడుస్తూ ఆద్యంతం కాఫీ తోటలను పరిశీలిస్తూ అటవీశాఖ నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు.సిల్వర్ ఓక్ చెట్ల మధ్య వేసిన కాఫీ మొక్కలు, ఎత్తయిన మొక్కలపైకి పాకిన మిరియాల పంటల సాగుపై ఆరా తీశారు. వంతెనపై ఏర్పాటు చేసిన ట్రీడెక్స్,పక్షి గూడు ఆకారంలో ఏర్పాటు చేసిన బర్డ్ నెస్ట్ లను ఆసక్తిగా తిలకిస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదించారు.ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన ఫోటో గ్యాలరీని తిలకించారు.ఎకో టూరిజం అభివృద్ధికి అటవీశాఖ అధికారులు చేస్తున్న కృషిని ప్రశంసించారు.కాఫీ తోటల అభివృద్ధి,ఎకో టూరిజం అభివృద్ధికి సంబంధించి అధికారులకు సూచనలు చేశారు.ఇలాంటి ప్రాజెక్టులు మరిన్ని అభివృద్ధి చేయాలని కోరారు.ఈ సందర్భంగా అరకు డిలైట్ కాఫీ బ్రాండ్ ప్రోమోషన్ తో పాటు సుంకరమెట్ట ఎకో టూరిజం పోస్టర్లు,బ్రోచర్లను ఉప ముఖ్యమంత్రి వర్యులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి సంస్థ వీసీ,మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ కజూరియా, విశాఖ రీజన్ ఫారెస్ట్ చీఫ్ కర్జర్వేటర్ డాక్టర్ జ్యోతి తుల్లిమెల్లి,జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్,జేసి అభిషేక్ గౌడ్, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్,గ్రామ సర్పంచ్ గెమ్మిలి చిన్నబాబు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు



**. ఆగిరిపల్లి:**ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను అధికారు లతో కలిసి పరిశీలించిన రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి ఆగిరిపల్లి రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలనీ రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఈ నెల 11వ తేదీన నూజివీడు నియోజకవర్గంలో పర్యటించనున్న దృష్ట్యా పర్యటన ఏర్పాట్లను మంగళవారం ఆగిరిపల్లిలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి .ధాత్రిరెడ్డి, వివిధ శాఖల అధికారులతో కలిసి రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారధి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఈనెల 11వ తేదీ అగిరిపల్లి లో వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారన్నారు.ఈ నెల 11 వ తేదీ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి రాష్ట్రస్థాయి ఉత్సవాలను ఆగిరిపల్లి లో నిర్వహించడం జరుగుతుందని,సదరు కార్యక్రమాలలో ముఖ్యమంత్రివర్యులు పాల్గొంటారన్నారు.బలహీనవర్గాల పని స్థలం వద్దకు వెళ్లి వారి సమస్యలను ముఖ్యమంత్రి అడిగి తెలుసు కుంటారన్నారు. బలహీనవర్గాల అభ్యున్నతికి, వారి జీవనోపాధికి, వారి ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయం ప్రతిబింబించేవిధంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. చేతివృత్తులు చేసుకునే శాలివాహనులు , రజకులు వంటి బలహీనవర్గాలకు వారికి అవసరమైన పనిముట్లు అందించడం తోపాటు, వారి సమస్యలను తెలుసుకుని వారి ఆర్థికాభివృద్ధికి రుణాలు అందచేస్తారన్నారు. నియోజకవర్గంలో సమస్యలను రాష్ట్రముఖ్యమంత్రివర్యులు దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి పార్థసారథి చెప్పారు. ఈ సందర్భంగా అగిరిపల్లి శివారు వడ్లమానులో హెలిప్యాడు,మరియు బహిరంగ సభకు సంబందించిన అధికారులు ప్రతిపాదించిన ప్రదేశాలను మంత్రి పరిశీలించారు. హెలిప్యాడ్ కు ప్రతిపాదించిన స్థలంలో హెలికాప్టర్ లాండింగ్ అయ్యేందుకు అనువైన ప్రదేశాన్ని గుర్తించాలని, పరిసర ప్రదేశాలలో పటిష్టమైన భద్రతా ఉండేలా స్థలాన్ని గుర్తించాలన్నారు.బహిరంగ సభకు హాజరయ్యే ప్రజల సంఖ్య ననుసరించి అంత సామర్థ్యం కలిగిన ప్రదేశాన్ని గుర్తించాలన్నారు. వేసవి దృష్ట్యా బహిరంగ సభలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా త్రాగునీరు, టెంట్లు, కుర్చీలు, వంటి ఏర్పాట్లు చేయాలన్నారు.హెలీప్యాడ్ , బహిరంగ సభ ల వద్ద పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేయాలనీ అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, సబ్ కలెక్టర్ ,బి,స్మరణ్ రాజ్, తహసీల్దార్ ప్రసాద్, , ఎంపిడిఓ,వేణు, మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీరామకృష్ణ, శ్రీనివాసు,ఎ, సతీష్, గణేష్,నాని, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు,తదితరులు, పాల్గొన్నారు.

# కురిడి గ్రామ ప్రజలతో పవన్ కళ్యాణ్ ముఖాముఖి.. సమస్యల పరిష్కారానికి హామీ



**అరకులోయ:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అరకులోయ మన్యం పర్యటన కొనసాగుతుంది. సోమవారం మన్యం పర్యటనకు వచ్చిన ఆయన మంగళవారం రెండవ రోజు కూడా తన పర్యటనను కొనసాగించారు. రెండవ రోజు డుంబురిగూడ మండలం కురిడి గ్రామాన్ని ఆయన సందర్శించారు. గ్రామంలో మహిళలు పవన్ కళ్యాణ్ కు దింశా నృత్యాలతో ఘనస్వాగతం పలికారు. కురిడి గ్రామంలో ముందుగా ఆయన అక్కడ ప్రసిద్ధి చెందిన శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకున్నారు. మహా శివునికి పాలాభిషేకం జరిపారు.దేవాలయ విశిష్టతను కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కురిడి గ్రామంలో రచ్చబండ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రచ్చబండలో కురిడి గ్రామస్తులతో ముఖాముఖిగా మాట్లాడుతూ గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వద్ద తమ సమస్యలను ఏకరువు పెట్టారు.గ్రామంలో మంచినీటి సమస్య ఉందని, వ్యవసాయపరంగా ఎటువంటి రుణాలు అందడం లేదని, వాలంటీర్ల వ్యవస్థ లేకపోవడంతో ఇబ్బందులకు గురి అవుతు న్నామని, కుల ధ్రువీకరణ పత్రాలు రాకపోవడంతో విద్యను అభ్యసించడానికి ఉద్యోగాలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, జీవో నెంబర్ 3 కి చట్టబద్ధత కల్పించే విధంగా కృషి చేయాలని, ఇక అనేక సమస్యలను గ్రామస్తులు ఉపముఖ్యమంత్రికి వివరించారు.దీంతో స్పందించిన ఆయన ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని దీనిపై క్యాబినెట్లో చర్చించడం జరుగుతుందని అన్నారు.గత జగన్ ప్రభుత్వం ఎటువంటి జీవోలు లేకుండా అనాధికారికంగా వాలంటీర్లను నియమించిందని దానివలన ప్రస్తుతం దీనిపై క్యాబినెట్లో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. అలాగే పంచాయతీరాజ్ ద్వారా వ్యవసాయ రంగానికి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంచినీటి సమస్య పరిష్కారానికి కూడా వెంటనే చర్యలు చేపడతానని భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ఈ ప్రభుత్వం ఉందని స్పష్టపరిచారు. తాను మన్యంలో పర్యటన చేయడానికి కూడా ఇదే కారణమని తాను గుర్తించిన సమస్యలు పరిష్కారానికి వెంటనే చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు.కాగా గ్రామంలో కుటుంబానికి చెందిన చిన్నారికి గుండె వ్యాధి ఉండడంతో గుండె ఆపరేషన్ కోసం నిధులు విడుదల చేయాలని ఆ కుటుంబం కోరగా తక్షణమే మాట్లాడి సీఎం సహాయనిధి నుండి నిధులు విడుదల కృషి చేస్తానని ఆయన స్పష్టపరిచారు. గ్రామానికి చెందిన అవ్వలతో ఆప్యాయంగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ముఖాముఖి అనంతరం సర్పంచులతో కాసేపు మాట్లాడి పంచాయతీ సమస్యల పరిష్కారానికి కృషి జరుపుతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్తో పాటు జనసేన,టిడిపి నాయకులు,గ్రామ ప్రజలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# భీమవరం నుంచి అమలాపురంకు కొత్త బస్సు ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు..



**భీమవరం :**ప్రజల సౌకర్యార్థం రద్దీగా ప్రయా ణించే రోడ్లలో ప్రణాళిక బద్దంగా కొత్త బస్సులను ఆర్టీసీ ఏర్పాటు చేస్తుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం బస్టాండ్ నుంచి అమలాపురంకు వెళ్లే ఆర్టీసి నూతన ఎక్స్ ప్రెస్ బస్సును మంగళవారం ఎమ్మెల్యే అంజిబాబు ప్రారం భించారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను అందించడంలో ఆర్టీసీ ముందుంటుందని,భీమవరం నుంచి అమలా పురంకు 6 బస్సులు ఉన్నాయని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. ప్రయాణికుల రద్దీకి అనుగు ణంగా నూతన సర్వీసుల ను కూడా పెంచుతామన్నారు. ఆర్టీసీ డిపో మేనేజర్ పిఎస్ వివిఎం సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ప్రయాణికులు త్వరితగతిన వెళ్లేందుకు భీమవరం బస్టాండ్ నుండి ప్రతీ 25 నిమిషానికి ఒక బస్ నడుపుతున్నామని, భీమవరం నుండి పాలకొల్లు -రాజోలు, జగ్గన్నపేట, మామిడికుదురు మీదుగా అమలాపురం వెళ్ళే ఈ సర్వీసును ప్రయాణికు లు ఉపయోగించు కోవా లని అన్నారు. అనంతరం జెండా ఊపి బస్సును ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వరరావు, జనసేన నాయకులు వబిలిశెట్టి రామకృష్ణ, పత్తి హరివర్ధన్, యర్రంశెట్టి శివకృష్ణ, ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ వై సురేష్, ట్రాఫిక్ సూపర్ వైజర్స్, యూనియన్ నాయకులు

# భీంపోలు గ్రామ పంచాయితీ కేంద్రంలో ఏర్పాటు చేసిన బందేల్ దొడ్డి రద్దు చెయ్యాలి..!

**పంచాయితీ అధికారులు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చెయ్యడం దారుణం... మిరియాల వెంకటరావు**



**అనంతగిరి:**అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం భీంపోలు పంచాయితీ కేంద్రంలో బందేల్ దొడ్డి ఏర్పాటు చేసి మూగజీవులను అక్రమంగా బంధించారు.ఆ మూగ జీవుల్ని విడిపించాలని అధికారులకు యాజమనులకు వేడుకోలు.మంగళవారం మిరియాల వెంకటరావు,గౌరెలి దేవరాజు మాట్లాడుతూ మా మూగజీవులను భీంపోలు పంచాయితీ కేంద్రంలో పంచాయితీ అధికారులు అక్రమంగా బంధించి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు.డబ్బులు ఇవ్వని పక్షంలో మీ ఆవులను అమ్మేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశామని ఇప్పటి వరకు స్పందించకపోవడం చాలా దారుణమని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భీంపోలు పంచాయితీ కేంద్రంలో ఏర్పాటు చేసిన బందేల్ దొడ్డిలో మా ఆవులు,ఎద్దులు బంధించిన వారి పై చర్యలు తీసుకుని మా మూగజీవులను విడిపించాలి లేని పక్షంలో వేరే కార్యశరణ ఉంటుందని తెలిపారు.

# ప్రజల ఆశీస్సులు, దైవానుగ్రహంతో మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలి : మాజీమంత్రి ప్రత్తిపాటి



**చిలకలూరిపేట:**" డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ ఇవనోవిచ్ అగ్ని ప్రమాదంలో గాయపడటం దురదృష్టకరం. ప్రమాదవార్త తెలిసిన వెంటనే దిగ్భ్రాంతికి గురయ్యాను. సింగపూర్లోని స్కూల్లో జరిగిన అగ్నిప్రమాదం లో గాయపడిన మార్క్ శంకర్ త్వరగా కోలుకొని, మునుపటిలా తల్లిదండ్రులతో ఉల్లాసంగా గడపాలి. దైవానుగ్రహం, ప్రజల ఆశీస్సులతో మార్క్ క్షేమంగా ఇంటికి చేరాలి. కుమారుడి ప్రమాద వార్తపై ఆందోళన చెందక ధైర్యంగా ఉండాలని పవన్ ను కోరుతున్నాను. కేంద్రప్రభుత్వం సింగపూర్ ప్రభుత్వంతో మాట్లాడి మార్క్ శంకర్ కు, అగ్నిప్రమాదంలో గాయపడిన మిగిలిన పిల్లలకు మెరుగైన వైద్యం అందేలా చూడాలి" అని ప్రత్తిపాటి పుల్లారావు ఒకప్రకటనలో కోరారు.

# నాణ్యమైన విద్యను అందించండి





**పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** అధ్యాపకులు విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించి వారి ఉన్నతికి తోడ్పడాలని ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఎస్ ప్రసన్న శ్రీ సూచించారు. తాడేపల్లిగూడెంలోని నన్నయ్య యూనివర్సిటీ క్యాంపస్ ను మంగళవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంపస్ ప్రాంగణాలను కార్యాలయాలను వస్తి గృహాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. సిబ్బంది హాజరు పనితీరుపై విచారించారు. సమయ పాలన పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రం ఉంచుకోవాలని సిబ్బంది అందరూ సమిష్టిగా కృషి చేసి క్యాంపస్ ప్రగతికి పాటు పడాలని కోరారు. విద్యార్థులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో పాటు మెస్ లోనే భోజనం చేయడం కాకుండా విద్యార్థులకు గోరుముద్దలు తినిపించారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి ఉన్నత విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆమె సూచించారు. క్యాంపస్ కు అవసరమైన వస తులను సమకూరుస్తానన్నారు.

# నీటి కుంటలను పరిశీలించిన డ్వామా పిడి..



**అనంతగిరి:**మండలంలోని కొండిబ గ్రామ పంచాయతీ టైడా గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ డ్వామా పీడీ విద్యాసాగర్ రావు ఎంపీడీవో ఏవివి కుమార్తో కలిసి మంగళవారం ఫార్మ్ పాండ్ పనులు తనిఖీ చేశారు. అనంతరం ఎంపీడీవోతో కలిసి ఫార్మపాండ్ వద్ద మొక్కలు నాటారు. ఫారం ఫండ్ ద్వారా ఉద్యాన పంటల సాగులో నీటి కొరతను పరిష్కరించడానికి,నీటి లభ్యతను పెంచడానికి, పంట దిగుబడిని మెరుగుపరచడానికి, మరియు నీటి నిల్వ కోసం ఫామ్ పాండ్లను సృష్టించే ఖర్చును రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.జూన్ 30 నాటికీ అన్ని గ్రామపంచాయతిలో 25 ఫార్మ్ పాండ్స్ (నీటి కుంట) చెప్పునమొత్తం 600 (నీటి కుంట) పూర్తిచెయ్యాలని ఉపాధి హామీ సిబ్బందికి ఆదేశించారు.కార్యక్రమంలోఏపీడి పవన్ కుమార్,ఏపిఓలు అర్జున్,సన్యాసినాయుడు,టెక్నికల్ అసిస్టెంట్ ప్రేమ్చంద్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు లవకుశ,భవానిశంకర్ పలువురు ఉపాధి హామీసిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో గిరి రైతులకు అవగాహన

**ఫోటో- వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన దృశ్యం**

**గంజాయిసాగు నేరం.. అందుకే నిర్మూలిద్దాం..!**



**, కొయ్యూరు:**నిషేధిత గంజాయి సాగు చట్టరీత్యా నేరమని, అందుకే ఈ గంజాయి సాగును నిర్మూలించి ప్రత్యామ్నా య పంటల వైపు బొగ్గు చూపుదామని మండలవ్యవసాయ శాఖ అధికారిణి ఉమాదేవి కోరారు. మంగళవారంమండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని నల్లగొండ పంచాయతీ, బోయవుట గ్రామంలో గంజాయి సాగు నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిణి ఉమాదేవి మాట్లాడుతూ- గంజాయి సాగు, రవాణా చేయడం చట్టరీత్యా పెద్ద నేరమని, గంజాయి సాగు రవాణాకు పాల్పడితే శిక్షార్హులు అవుతారని తెలిపారు. అదేవిధంగా గంజాయి పంట వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా గిరిజన రైతులు గంజాయి సాగుకు దూరంగా ఉండాలని, దీనికిగాను వ్యవసాయశాఖ సాంప్రదాయ పంటలైనటువంటి చోడు, సామ వంటి పంటలను సాగు చేయాలని ప్రోత్సహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఏ హరి పాల్గొన్నారు. కాగా ఇందులో పాల్గొన్న రైతులు మాట్లాడుతూ- సాగునీటిబోరు కొట్టించేందుకు అవకాశం కల్పించవలసిందిగా వ్యవసాయ అధికారిణి కోరారు.

# అధికలోడును క్రమబద్ధీకరించుకొండి



**పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:**విద్యుత్ లోడును క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం కల్పించిన సదుపాయాలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీ ఈపీడీసీఎల్ తాడేపల్లిగూడెం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె నరసింహమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఇళ్లకు విద్యుత్ కనెక్షన్ తీసుకున్న వినియోగదారులు అదనంగా విద్యుత్ ఉపయోగిస్తున్నారని విద్యుత్ ఉపకరణాల అవసరం పెరగడం తో విద్యుత్ వినియోగం పెరిగిందని అన్నారు. ఇటువంటి సందర్భంలో వినియోగదారులు అధికంగా విద్యుత్తును ఉపయోగిస్తున్నారన్నారు. వినియోగానికి తగ్గట్టుగా రుసుము చెల్లించకపోవడంతో పెనాల్టీలు విధించే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇటువంటి పరిస్థితి తలెత్తకుండా ఉండేందుకు వినియోగాన్ని క్రమబద్ధీకరించే%శీ%దుకు ప్రభుత్వం 50 శాతం రాయితీ ఇస్తోందని చెప్పారు. ఒక కిలో వాట్ కనెక్షన్ తీసుకున్న వారందరూ క్రమబద్ధీకరించుకోవాలని కోరారు. విద్యుత్ వినియోగదారులు తమ సమీప విద్యుత్ ఉప కేంద్రాలలో సంప్రదించి విద్యుత్ వినియోగానికి తగ్గట్టుగా రాయితీపై సరఫరాను పెంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# కోల్‌కతాపై లఖ్‌నవూ విజయం



## • 4 పరుగుల తేడాతో గెలుపు

ఐపీఎల్ 18వ సీజన్?లో భాగంగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ 4 పరుగుల తేడాతో విజయం సాధించింది. లఖ్‌నవూ నిర్దేశించిన 239 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన కోల్‌కతా విజయానికి నాలుగు అడుగుల దూరంలో ఆగిపోయింది. నైట్?రైడర్స్? ఓపెనర్లు డికాక్ 15(9), సునీల్ నరైన్ 30 (13) శుభారంభం చేసినా ఆ తర్వాత ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయారు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన రహానె 61 (35 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సులు) కెప్టెన్ ఇన్నింగ్స్? ఆడాడు. వెంకటేశ్ అయ్యర్ 45 (29 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) ధనాధన్ ఇన్నింగ్స్? ఆడాడు. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో మిచెల్ మార్ష్(48 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్సలతో 81), నికోలస్ పూరన్(36 బంతుల్లో 6 ఫోర్లు, 8 సిక్సలతో 87 నాటౌట్) పరుగుల సునామీ సృష్టించారు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 238 పరుగులు చేసింది.కేకేఆర్ బౌలర్లలో హర్షిత్ రాణా(2/51) రెండు వికెట్లు తీయగా.. ఆండ్రీ రస్సెల్ ఓ వికెట్ పడగొట్టాడు. లక్నో ఇన్నింగ్స్‌లో మొత్తం 15 సిక్సర్లు నమోదవ్వగా.. మార్ష్, పూరన్‌లే 13 సిక్సలు కొట్టారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లక్నోకు అదిరిపోయే ఆరంభం దక్కింది. ఆచితూచి ఆడిన ఓపెనర్లు మార్క్‌రమ్, మిచెల్ మార్ష్.. తెలివిగా బ్యాటింగ్ చేశారు. టైట్ బౌలింగ్‌ను గౌరవించిన ఈ జోడీ.. లూజ్ బాల్స్‌ను బౌండరీలకు తరలించింది. పవర్ ప్లేలో స్పెన్సర్ జాన్సన్‌పై ఎదురు దాడికి దిగిన ఈ జోడీ.. వైభవ్ అరోరా, వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌ను ఆచితూచి ఆడింది. దాంతో పవర్ ప్లేలో లక్నో వికెట్ నష్టపోకుండా 56 పరుగులే చేసింది. ఆ తర్వాత కూడా వరుణ్‌ను గౌరవించిన ఈ ఇద్దరూ మిగతా బౌలర్లపై విరుచుకుపడ్డారు. హాఫ్ సెంచరీ ముంగిట మార్క్‌రమ్(47)ను హర్షిత్ రాణా క్లీన్ బౌల్డ్ చేశాడు. అదే ఓవర్‌లో కవర్స్ దిశగా బౌండరీ బాదిన మిచెల్ మార్ష్.. 36 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అనంతరం మరింత ధాటిగా ఆడిన అతను స్పెన్సర్ జాన్సన్, వైభవ్ అరోరా బౌలింగ్‌లో భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. భారీ సిక్సలు బాదాడు. అతనికి తోడుగా నికోలస్ పూరన్ కూడా చెలరేగడంతో లక్నో స్కోర్ బోర్డు పరుగెత్తింది. సెంచరీ దిశగా సాగిన మిచెల్ మార్ష్‌ను రస్సెల్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. మార్ష్ ఔటైనా.. పూరన్ తన దూకుడు కొనసాగించాడు. హర్షిత్ రాణా బౌలింగ్‌లో లాంగాన్ దిశగా భారీ సిక్స్ బాది 21 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. రస్సెల్ వేసిన 18వ ఓవర్‌లో 0,4,6,4, 6తో 24 పరుగులు పిండుకున్నాడు. చివరి రెండు ఓవర్లు కేకేఆర్ బౌలర్లు కట్టడిగా బౌలింగ్ చేయడంతో లక్నో 238 పరుగులకే పరిమితమైంది.

# విజయం కోసం ఆఖరి వరకు పోరాడాం

## • అజింక్యా రహానే కీలక వ్యాఖ్యలు

ఐపీఎల్ 2025 సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) మరో పరాజయాన్ని మూటగట్టుకుంది. మంగళవారం ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ 4 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన అజింక్యా రహానే.. ఇది చాలా టైట్ గేమ్ అని, విజయం కోసం ఆఖరి వరకు పోరాడమని తెలిపాడు.'ఇది చాలా టైట్ గేమ్. టాస్ సందర్భంగా నేను చెప్పినట్లే 40 ఓవర్ల పాటు పిచ్ ఒకేలా ఉంది. విజయం కోసం మేం సాయశక్తులా ప్రయత్నించాం. ఇదో గొప్ప మ్యాచ్. కేవలం 4 పరుగుల తేడాతో ఓటమిపాలయ్యాం. 230 ప్లస్ రన్స్ చేజ్ చేస్తున్నప్పుడు వికెట్లు కోల్పోవడం అత్యం సహజం.'అని రహానే తెలిపాడు.అయితే తమ ప్రధాన స్పిన్నర్లు అయిన సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తి కట్టడిగా బౌలింగ్ చేయకపోవడమే తమ విజయవకాశాలను దెబ్బతీసిందని రహానే అభిప్రాయపడ్డాడు. 'బ్యాటింగ్‌కు ఇది అత్యుత్తమైన వికెట్. అయితే మేం ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేశాం. ముఖ్యంగా మిడిల్ ఓవర్లలో పరుగులను నియంత్రించాం. సునీల్ నరైన్ బంతితో కాస్త ఇబ్బంది పడ్డాడు. సాధారణంగా సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తి మిడిల్ ఓవర్లలో ఆధిపత్యం చెలాయిస్తారు. కానీ బౌలర్లకు ఇది కఠినమైన పిచ్.'అని రహానే చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 238 పరుగులు చేసింది. మిచెల్ మార్ష్(48 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్సలతో 81), నికోలస్ పూరన్(36 బంతుల్లో 6 ఫోర్లు, 8 సిక్సలతో 87 నాటౌట్) విధ్వంసకర హాఫ్ సెంచరీలతో చెలరేగారు. కేకేఆర్ బౌలర్లలో హర్షిత్ రాణా(2/51) రెండు వికెట్లు తీయగా.. ఆండ్రీ రస్సెల్ ఓ వికెట్ పడగొట్టాడు. లక్నో ఇన్నింగ్స్‌లో మొత్తం 15 సిక్సర్లు నమోదవ్వగా.. మార్ష్, పూరన్‌లే 13 సిక్సలు కొట్టారు.అనంతరం కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 234 పరుగులే చేసి



ఓటమిపాలైంది. అజింక్యా రహానే(35 బంతు ల్లో 8 ఫోర్లు, 2 సిక్సలతో 61) హాఫ్ సెంచరీతో రాణించగా.. వెంకటేశ్ అయ్యర్(29 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 45) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. లక్నో బౌలర్లలో ఆకాశ్ దీప్(2/55), శార్దూల్ ఠాకూర్(2/47) రెండేసి వికెట్లు తీయగా.. ఆవేశ్ ఖాన్, దిగ్వేష్ రతి, రవి బిష్ణోయ్ తలో వికెట్ తీసారు.

# ఫుల్ ఖుషీలో బెంగళూరు ఫ్యాన్స్



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్యాన్స్ ఫుల్ ఖుషీలో ఉన్నారు. ఆర్సీబీ 2025 ఐపీఎల్ సీజన్‌ని అద్భుతంగా స్టార్ట్ చేసింది. ఆడిన నాలుగు మ్యాచుల్లో కేవలం ఒక మ్యాచ్ మాత్రమే ఓడిపోయింది. ఆరు పాయింట్లతో టేబుల్‌లో మూడో ప్లేస్‌లో ఉంది. చాలా సంవత్సరాలుగా కొంతమంది స్టార్ ప్లేయర్‌లపైనే అతిగా ఆధారపడిన ఆర్?సీబీ ఇప్పుడు బ్యాలెన్స్‌డ్‌గా కనిపిస్తోంది. బలమైన జట్టును నిర్మించి, టీమ్‌ని అద్భుతంగా నడిపిస్తున్న కెప్టెన్ రజత్ పటీదార్‌కే ఈ క్రెడిట్ దక్కుతుంది. అలానే ఓ అరుదైన రికార్డును పటీదార్ సొంతం చేసుకున్నాడు. ఆర్?సీబీ ప్రస్తుత సీజన్ ప్రారంభంలో గ్రాండ్ విక్టరీలు అందుకుంది. టాప్ టీమ్‌లు కోల్‌కతా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్, ముంబయి ఇండియన్స్ ని హోమ్ గ్రౌండ్‌లో ఓడించింది. వరుసగా ఈడెన్ గార్డెన్స్, చెపాక్ వాంఖడేలో అద్భుత విజయాలు సాధించింది. ఐపీఎల్ చరిత్రలో మరే ఇతర కెప్టెన్ కూడా ఒకే సీజన్‌లో ఇలా చేయలేక పోయాడు. అరుదైన ఘనత సాధించిన మొదటి వ్యక్తిగా పటీదార్ నిలిచాడు.ఐపీఎల్‌లో ఒకే సీజన్‌లో రెండు జట్లు మాత్రమే తమ సొంత స్టేడియంలలో %ఖఖ=, జూఖ, వీ×%లను ఓడించాయి. మొదట పంజాబ్ కింగ్స్ (గతంలో కింగ్స్ %శ×% పంజాబ్ ) 2012లో ఈ ఘనత అందుకుంది. అయితే ఆ జట్టు ఇద్దరు వేర్వేరు కెప్టెన్లు ఆడమ్ గిల్‌క్రిస్ట్, డేవిడ్ హస్సీ నేతృత్వంలో ఓడించింది. తాజాగా ముంబయిపై ఆర్?సీబీ వాంఖడేలో గెలవడంతో అరుదైన రికార్డు అందుకున్న ఏకైక కెప్టెన్‌గా పటీదార్ నిలిచాడు. సోమవారం ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పటీదార్ కేవలం 32 బంతుల్లో 64 పరుగులు చేశాడు. అద్భుతమైన బ్యాటింగ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. మ్యాచ్ తర్వాత ప్రజెంటేషన్ సమయంలో అతడు తన బౌలర్లకు అవార్డును అంకితం చేశాడు.పటీదార్ మాట్లాడుతూ, 'ఇది అద్భుతమైన మ్యాచ్. బౌలర్లు చూపిన ధైర్యం అద్భుతం. నిజాయితీగా చెప్పాలంటే, ఈ అవార్డు బౌలింగ్ యూనిట్‌కే చెందుతుంది. ఈ మైదానంలో బలమైన బ్యాటింగ్ జట్టును ఆపడం అంత సులభం కాదు. ఫాస్ట్ బౌలర్లు తమ ప్లాన్స్‌ని పక్కాగా అమలు చేశారు. ముఖ్యంగా చివరి ఓవర్‌లో కృనాల్

# రోహిత్‌కు అరుదైన గౌరవం



భారత్ క్రికెట్ చరిత్రలో రోహిత్ శర్మ అత్యుత్తమ కెప్టెన్‌గా నిలిచాడు. మహేంద్రసింగ్ ధోనీ తర్వాత ఒకటి కంటే ఎక్కువ ఐసీసీ ట్రోఫీలు గెలిచిన కెప్టెన్‌గా రికార్డు సృష్టించాడు. వరుసగా టీ20 వరల్డ్ కప్, ఛాంపియన్స్ ట్రోఫీ నెగ్గాడు. దాదాపుగా 15ఏళ్లుగా భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న రోహిత్ అనేక విజయాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నాడు. ఇటు టీమ్‌ఇండియాతోపాటు అటు ముంబయి క్రికెట్ లోనూ రోహిత్ తనదైన ముద్ర వేశాడు. ఈ నేపథ్యంలో క్రికెట్‌కు అందించిన సేవలకుగానూ ముంబయి క్రికెట్ అసోసియేషన్ రోహిత్‌కు అరుదైన గౌరవం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.ముంబయిలో ప్రఖ్యాతిగాంచిన వాంఖడే స్టేడియంలోని ఓ స్టాండ్‌కు కెప్టెన్ రోహిత్ శర్మ పేరు పెట్టాలని ముంబయి క్రికెట్ అసోసియేషన్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే రీసెంట్‌గా ముంబయి అసోసియేషన్ కౌన్సిల్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలోనే స్టేడియంలోని ఓ స్టాండ్‌కు ప్రముఖుల పేరు పెట్టాలని ప్రతిపాదనలు వచ్చాయట. అందులో రోహిత్ శర్మ పేరు కూడా ఉందని టాక్. క్లబ్ మెంబర్లు కూడా రోహిత్ పేరునే దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం. దీనిపై ఏప్రిల్ రెండో వారంలో అధికారిక అనౌన్స్‌మెంట్ రానుంది. ఈ నేపథ్యంలో త్వరలోనే వాంఖడేలో హిట్‌మ్యాన్ పేరిట ఓ స్టాండ్ చూసే ఛాన్స్ ఉంది. స్టేడియంలో దాదాపు అన్ని స్టాండ్లకు పలువురు మాజీలు, ప్రముఖుల పేర్లు పెట్టారు. దీంతో ప్రస్తుతం ప్రెసిడెంట్ బాక్స్‌కు పైన ఉన్న గ్రాండ్ స్టాండ్‌కు రోహిత్ శర్మ పేరు పెట్టే అవకాశం ఉంది. కాగా, వాంఖడేలో ఇప్పటికే పలువురి పేర్లు ఆయా స్టాండ్లకు ఉన్నాయి. ఈస్ట్ స్టాండ్‌కు సునీల్ గావస్కర్, వెస్ట్ స్టాండ్‌కు విజయ్ మర్చంట్, నార్త్ స్టాండ్‌కు సచిన్ తెందూల్కర్, దిలీప్ వెంగ్‌సర్కార్ పేర్లు ఉండగా, మీడియా గ్యాలరీ బాల్ ఠాక్రే పేరిట ఉంది. 2023 నవంబర్‌లోనే ముంబయి క్రికెట్ అసోసియేషన్ సచిన్ లైఫ్ టైమ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. నార్త్ గ్యాలరీకి సమీపంలో 22 అడుగుల ఎత్తుగల విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. సచిన్ యాభై ఏళ్ల జీవితానికి నిదర్శనంగా ముంబయి అసోసియేషన్ ఈ విగ్రహాన్ని స్టేడియంలో ఉంచింది.

# పాటీదార్‌పై గావస్కర్ ప్రశంసలు



2025 ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇప్పటి వరకు ఆడిన నాలుగింట్లో మూడో విజయం నమోదు చేసుకుం ది. కొత్త కెప్టెన్ రజత్ పాటీదార్ నాయకత్వంలో ఆర్సీబీ అద్భుత ప్రదర్శన కనబరుస్తోంది. ఈ క్రమంలో టీమ్‌ఇండియా లెజెండరీ సునీల్ గావస్కర్ ఆర్సీబీ కెప్టెన్? పాటీదార్ పై ప్రశంసలు కురిపించాడు. మైదానంలో అతడు ప్రశాంతంగా జట్టును నడిపించడం ఆర్సీబీ విజయాలకు ఓ కారణమని అభిప్రా యపడ్డాడు.'ఓ కెప్టెన్‌గా పాటీదార్‌కు జట్టులో పూర్తి స్వేచ్ఛ ఉంది. ఆ జట్టు 17ఏళ్లుగా టైటిల్ సాధించలేకపోయింది. అయి తే మ్యాచ్‌లు గెలవాలంటే ఏం చేయాలో వాళ్లకు ఇప్పుడు అర్థం అయ్యింది. ప్రశాంతంగా ఉండే కెప్టెన్‌తోపాటు టీమ్‌లోని మిగతా సభ్యులు కూడా తమ అనుభవంతో జట్టును ముందుకు నడిపిస్తున్నారు' అని ఓ స్పోర్ట్స్ పాడ్‌కాస్ట్‌లో గావస్కర్ పేర్కొ న్నాడు. కాగా, ఈ సీజన్‌లో తొలి మ్యాచ్‌లో కోల్‌కతాపై విజయం సాధించిన ఆర్సీబీ, తర్వాత చెన్నైని చెపాక్‌లో చిత్తు చేసింది. 17ఏళ్ల తర్వాత చెన్నైని తమ సొంతగడ్డపై ఆర్సీబీ ఓడిం చడం విశేషం. హోం గ్రౌండ్‌లో గుజరాత్‌తో ఓటమి ఎదురైనా, తాజాగా వాంఖడే వేదికగా ముంబయిపై విజ యంతో మళ్లీ గెలుపు బాట పట్టింది.

# ఐసీసీ ప్రతిష్టాత్మక అవార్డుకు శ్రేయస్ అయ్యర్ నామినేట్

ప్రస్తుతం శ్రేయస్ అయ్యర్ ఐపీఎల్‌లో ఆడుతున్నాడు. పంజాబ్ కింగ్స్ కెప్టెన్ గా ఉన్నాడు. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో జట్టు ప్రదర్శన చాలా బాగుంది. పంజాబ్ కింగ్స్ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో టాప్ 4లో ఉంది. ఇంతలో ఐసీసీ శ్రేయస్ అయ్యర్ పేరును ఒక ప్రతిష్టాత్మక అవార్డుకు నామినేట్ చేసింది. ఈ అవార్డు కోసం శ్రేయస్ అయ్యర్ మరో ఇద్దరు గొప్ప ఆటగాళ్లతో పోటీ పడుతున్నాడు. అత్యుత్తమ ఆటగాడిగా పరిగణించబడే ప్లేయర్ కు ఈ గౌరవం దక్కుతుంది. ఛాంపియన్స్ ట్రోఫీలో శ్రేయస్ అయ్యర్ అద్భుతంగా బ్యాటింగ్ చేసి టీమిండియా విజయం కీలకపాత్ర పోషించాడు. మిడిల్ ఆర్డర్ లో బ్యాటింగ్ చేస్తూ శ్రేయర్ అయ్యర్ చాలా పరుగులు చేసి జట్టును బలమైన స్థితిలో ఉంచాడు. ఈ టోర్నమెంట్‌లో మార్చి నెలలో శ్రేయస్ అయ్యర్ మొత్తం 172 పరుగులు చేశాడు. శ్రేయస్ అయ్యర్ భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ గా నిలిచాడు. శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్ సగటు 57.33 కాగా.. అతను 77.47 స్ట్రైక్ రేట్ తో పరుగులు చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. టోర్నమెంట్ అంతటా అపజయం లేకుండా నిలిచింది. ఈ విజయంలో శ్రేయస్ అయ్యర్ పాత్ర చాలా ఉంది. ఈ అద్భుతమైన ప్రదర్శన కారణంగా ఐసీసీ శ్రేయస్ అయ్యర్ ను మార్చి నెలలో ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు నామినేట్ చేసింది. శ్రేయస్ తో పాటు న్యూజిలాండ్ కు చెందిన జేకబ్ డఫీ, రచిన్ రవీంద్ర కూడా నామినేట్ అయ్యారు. మరో వైపు మహిళల విభాగంలో ఈ అవార్డు కోసం చేతన ప్రసాద్(అమెరికా), జార్జియా వాల్(ఆస్ట్రేలియా), అన్నాబెల్ సదర్ల్యాండ్(ఆస్ట్రేలియా) పోటీ పడుతున్నారు.శ్రేయస్ అయ్యర్‌తో పాటు మార్చి నెలకు ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు న్యూజిలాండ్ కు చెందిన ఇద్దరు ఆటగాళ్లను కూడా ఐసీసీ నామినేట్ చేసింది. మొదటి స్థానంలో రచిన్ రవీంద్ర ఉన్నాడు. రచిన్ రవీంద్ర ఛాంపియన్స్ ట్రోఫీలో అద్భుతమైన ఆల్ రౌండ్ ప్రదర్శనను ప్రదర్శించాడు. తన జట్టును ఫైనల్స్ కు తీసుకెళ్లడంతో కీలక పాత్ర పోషించాడు. రచిన్ రవీంద్ర 50.33 సగటుతో, 106.33 స్ట్రైక్ రేట్ తో 151 పరుగులు చేశాడు. రచిన్ రవీంద్ర 3 వికెట్లు కూడా తీసుకున్నాడు.మరో ఆటగాడు జేకబ్ డఫీ ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడలేదు కానీ పాకిస్థాన్ తో జరిగిన టీ20 సిరీస్ లో అద్భుతంగా బౌలింగ్ చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత పాకిస్థాన్ జట్టు న్యూజిలాండ్ లో పర్యటించింది. రెండు జట్ల మధ్య 5 టీ20 మ్యాచ్ ల సిరీస్ జరిగింది. ఈ సిరీస్ ను న్యూజిలాండ్ 4-1 తేడాతో గెలుచుకుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అగ్ని ప్రమాదంలో పవన్ కల్యాణ్ తనయుడు, మార్క్ శంకర్ కు గాయాలు, ప్రస్తుతం పరిస్థితి ఎలా ఉందంటే

ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం, ప్రముఖ టాలీవుడ్ హీరో పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ అగ్నిప్రమాదంలో చిక్కుకున్నాడు. స్కూల్ లో జరిగిన ఈ ప్రమాదంలో మార్క్ శంకర్ కు గాయాలు అయినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకుంటున్న పవన్ తనయుడి పరిస్థితి ఎలా ఉందంటే? ఆధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిన్నకుమారుడు మార్క్ శంకర్ సింగపూర్ లో జరిగిన అగ్నిప్రమాదంలో చిక్కుకున్నాడు. మార్క్ శంకర్ చదువుకుంటున్న స్కూల్లో సడెన్ గా అగ్ని ప్రమాదం జరిగింది. అనుకోని ప్రమాదంలో మెగా వారసుడి చేతులు, కాళ్ళకు గాయాలయ్యాయి. అంతే కాదు ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లిపోవడంతో అతను పలు ఇబ్బందులకు



లోనయినట్టు తెలుస్తోంది. వెంటనే మార్క్ శంకర్ ను ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో ఉన్నారు పవన్ కళ్యాణ్. ఈ విషయం తెలియగానే డిప్యూటీ సీఎం సింగపూర్ వెళ్లడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. కాని పవన్ మాత్రం అరకు సమీపం లో ఉన్న కురిడి గ్రామ ప్రజలకు మాట ఇచ్చాను. ఆ మాట ప్రకారం.. అక్కడికి వెళ్ళి, ఆ గ్రామాన్ని సందర్శించి, వారి సమస్యలు తెలుసుకున్న తరువాత సింగపూర్ వెళ్తానని అధికారులకు చెప్పినట్టు తెలుస్తోంది. పవన్ మాట ప్రకారంగా అధికారులు కూడా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మన్యంలో పర్య టన ముగించుకొని విశాఖ పట్నం నుంచి పవన్ కల్యాణ్ చేస్తున్నారు.


## భర్త కోసం లవర్ ను సెట్ చేసిన భార్య, ఓటీటీలో రచ్చరచ్చ చేస్తున్న వెబ్ మూవీ, ఎక్కడ చూడొచ్చంటే



ఈ మధ్య సినిమాలు, వెబ్ సిరీస్ లు ఊహించని కాన్సెప్ట్ లతో సర్ ప్రైజ్ చేస్తున్నాయి. ప్రతీ సినిమాలో రొమాంటిక్ కంటెంట్ ఖచ్చితంగా ఉంటుంది. అసలు ఇలాంటి ఐడియాలు ఎక్కడి నుంచి వస్తున్నాయి రా బాబు అనిపించేలా.. ఓటీటీ లో సినిమాలు,సిరిస్ లు ఉంటున్నాయి. రీసెంట్ గా ఓటీటీలో ఓ సినిమా రచ్చ చేస్తోంది. ఫ్యామిలీ కథకు కాస్త మసాలా జోడించి తెరకెక్కించిన ఈమూవీ కాన్సెప్ట్ పిచ్చెక్కిస్తుంది. ఒక భార్య తన భర్తకు లవర్ ను సెట్ చేయడం అందరు షాక్ అయ్యేలా చేస్తోంది. ఇంతకీ ఆ సినిమా పేరేంటో తెలుసా? ఆ సినిమా ఏదో కాదు బసంత. ఇది ఒక బెంగాలీ సినిమా. ఓటీటీలో ప్రస్తుతం ట్రెండ్ అవుతోంది. లాస్ట్ ఇయర్ రిలీజ్ అయిన ఈమూవీని అభిమన్యు ముఖర్జీ డైరెక్ట్ చేశారు. 2024లో విడుదలైన ఈ సినిమా ఆడియన్స్ ను ఆకర్షిస్తోంది. ముగ్గురు వ్యక్తుల మధ్య లవ్, ఎమోషన్, సెంటిమెంట్ కలబోతగా ఈసినిమా రూపొందింది. దత్తా, అర్పన్ ఘోషాల్, సాక్షి సాహా మెయిన్ క్యారెక్టర్స్ మధ్య జరిగే కథ ఇది.

## ఛావా ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్, రష్మిక విక్కీ కౌశల్ మూవీ ఎక్కడ చూడొచ్చంటే

ఛత్రపతి శివాజీ కొడుకైన షంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర గురించి అందరూ తెలుసుకునేలా ఈ సినిమాను తెరకెక్కించారు. విక్కీ కౌశల్ హీరోగా, రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించిన ఈ సినిమా ఫిబ్రవరి 14న థియేటర్లలో విడుదలై మంచి ఆదరణ పొందింది.
సినిమాలతో పాటు కోట్లలో వ్యాపారం, అల్లు అర్జున్ ఆస్తి ఎన్ని కోట్లు, ఏం బిజినెస్ లు చేస్తున్నారు?దాదాపు రూ.130 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం మొదటి రోజు నుంచే దూసుకుపోయింది. భారీ విజయాన్ని అందుకుంది. ఇప్పటి వరకు ఈ సినిమా 800 కోట్ల వరకు వసూలు చేసి ఉండొచ్చని అంచన. ఈ ఏడాది బాలీవుడ్‌లో విడుదలై ఎక్కువ వసూళ్లు



సాధించిన చిత్రాల్లో ఛావా మొదటి స్థానంలో ఉంది.విక్కీ కౌశల్ సినిమాల్లో మొదటి రోజు ఎక్కువ వసూళ్లు సాధించిన సినిమాగా ఛావా రికార్డు సృష్టించింది. ఈ సినిమా సూపర్ హిట్ అవ్వడంతో థియేటర్లో చూడని చాలా మంది అభిమా నులు, ఛావా ఎప్పుడు ఓటీటీలో రిలీజ్ అవుతుందా అని ఎదురు చూస్తున్నారు. వాళ్లకి సర్‌ప్రైజ్ ఇచ్చేలా ఈ సినిమా ఓటీటీ రిలీజ్ గురించి కొత్త సమాచారం వచ్చింది.ఛావా ఛత్రపతి శివాజీ కొడుకైన షంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర గురించి అందరూ తెలుసుకునేలా ఈ సినిమాను తెరకెక్కించారు. విక్కీ కౌశల్ హీరోగా, రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించిన ఈ సినిమా ఫిబ్రవరి 14న థియేటర్లలో విడుదలై మంచి ఆదరణ పొందింది. దాదాపు రూ.130 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం మొదటి రోజు నుంచే దూసుకుపోయింది. భారీ విజయాన్ని అందుకుంది. ఇప్పటి వరకు ఈ సినిమా 800 కోట్ల వరకు వసూలు చేసి ఉండొచ్చని అంచన. ఈ ఏడాది బాలీవుడ్‌లో విడుదలై ఎక్కువ వసూళ్లు సాధించిన చిత్రాల్లో ఛావా మొదటి స్థానంలో ఉంది.

# మెగా కాంపౌండ్ నుంచి బన్నీకి నో విషెస్.. జూ.ఎన్టీఆర్ మాత్రం అల్లూ బావ అంటూ





మెగా కుటుంబానికి అల్లు కుటుంబానికి మధ్య గ్యాప్ ఉన్నట్లు గతంలో అనే సందర్భాల్లో స్పష్టంగా అర్థమైంది. పుష్ప-2 సినిమా విడుదల సమయంలో విభేదాలు దాదాపు బహిర్గతం అయ్యాయి. కానీ బన్నీ అరెస్ట్‌తో తిరిగి మెగాస్టార్ చిరంజీవి అర్జున్ ఇంటికి వెళ్లడం, ఆ తర్వాత బన్నీ కూడా చిరంజీవి ఇంటికి వెళ్లడంతో ఇరు కుటుంబాల మధ్య గొడవలు సర్దుమనిగాయని అందరూ భావించారు. కానీ అది జరగలేదనన్నది స్పష్టంగా ఈరోజు తెలిసిపోయింది. అర్జున్ పుట్టినరోజున మెగా కుటుంబం ఏం చేసిందో తెలుసా.. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కెరీర్ బిగినింగ్ డేస్‌లో సినిమాల్లో రావడానికి మెగాస్టార్ చిరంజీవి చాలా సపోర్టు చేశారు. అప్పటికే నంబర్ వన్ హీరోగా వెలుగొందుతున్న చిరంజీవి.. మరోవైపు సక్సెస్‌ఫుల్ నిర్మాత అరవింద్ దగ్గరుండి బన్నీ ఎదుగుదలలో అన్ని విధాలుగా మద్దతుగా నిలబడ్డారు. చిరంజీవి డ్యాన్స్ చూసే మామయ్యలా నృత్యంలో రాణించాలని బన్నీ ప్రత్యేకంగా శిక్షణ కూడా పొందారు. ఇక డైలాగ్ డెలివరీ, ఎనర్జీలో కూడా మామయ్యను ఇన్స్పిరేషన్‌గా తీసుకున్నాడు అర్జున్.అలా వైకుంఠపురం సినిమా విజయం సాధించన నాటి నుంచి అల్లు అర్జున్ - మెగా హీరోల మధ్య గ్యాప్ వచ్చినట్లుగా సినీ వర్గాల నుంచి చెబుతున్నారు. బన్నీ తాత అల్లూ రామలింగయ్య పెద్దనటుడన్న విషయం అందరికీ తెలిసిందే. ఇక తాను మెగా కుటుంబ నీడలో ఉంటే తన కష్టం, ఇండివిద్యూవాలిటీ కోల్పోతానని భావించారో ఏమే కానీ మెగా కాంపౌండ్‌కు మెల్లిమెల్లిగా దూరం అవుతూ వచ్చారు. పరోక్షంగా అనేక సందర్భాల్లో తన తాతా అల్లూ రామలింగయ్య గురించి, నటన గురించి మాట్లాడటం.. అల్లు కుటుంబం అని ప్రస్తావించడం వంటివి బన్నీ చేస్తూ వచ్చాడు. దీని ప్రకారం అల్లు కుటుంబ లెగసీని ముందుకు తీసుకెళ్లే ఉద్దేశంతో ఉన్నాడని తెలుస్తోంది. గతంలో అల్లు అర్జున్ వస్తుండేవారు.

# రోజా ఫుల్ టైమ్ రీ ఎంట్రీ, బుల్లితెరపై జబర్ధస్త్ ను మించిన షోతో మాజీ హీరోయిన్ సందడి

వైసీపీలో ఉంటూ.. ఎమ్మెల్యేగా కొనసాగిన రోజా.. అటు పాలిటిక్స్ చేస్తూనే, ఇటు టీవీషోస్ లో జడ్జిగా కూడా లో కంటీన్యూ అయ్యింది. మరీ ముఖ్యంగా జబర్ధస్త్ కామెడీ షోకు 10ఏళ్ల కుపైనే జడ్జిగా కొనసాగింది రోజా. నాగబాబు వెళ్ళిపోయినా కాని.. రోజా మరో నాలుగైదేళ్ళు కంటీన్యూ అయ్యింది. ఆతరువాత వైసీపీ ప్రభుత్వంలో మినిస్టర్ గా ప్రమోషన్ రావడంతో.. రూల్స్ ప్రకారం జబర్ధస్త్ ను వీడాల్సి వచ్చింది. మినిస్టర్ గా ఉన్నన్నాళ్ళు ఇండస్ట్రీ వైపు చూడలేదు రోజా. ఇక గత ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం, రోజా ఎమ్మెల్యేగా కూడా ఓడిపోయింది. పార్టీ పనుల్లో కూడా పెద్దగా చురుగ్గా పాల్గొనడంలేదు రోజా. అంతే కాదు ఆమె సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇవ్వాలని గట్టిగా ప్రయత్నం చేస్తున్నట్టు కూడా ప్రచారం జరిగింది. అటు తమిళ్, ఇటు తెలుగులో కూడా రోజా ఛాన్స్ ల కోసం చూసిందట. కాని మినిస్టర్ గా ఉన్నప్పుడు రజినీకాంత్ ను, టాలీవుడ్ లో మెగా ఫ్యామిలీని నోటికొచ్చినట్టు తిట్టింది రోజా. ఆ ఎఫెక్ట్ తో ఆమెకు






తమిళ, తెలుగు ఇండస్ట్రీల్లో సినిమా ఛాన్స్ లు రాలేదని సమాచారం. ఇక గతంలో మాదిరి బుల్లితెరపై అయినా బిజీ అవ్వాలని ప్రయత్నించిందట రోజా. జబర్ధస్త్ లోకి రీ ఎంట్రీ ఇవ్వాలని చూస్తే.. అక్కడ కూడా నో ఛాన్స్ బోర్డ్ పెట్టేసినట్టు తెలుస్తోంది. ఇక ఏడాది ప్రయత్నాల తరువాత ఆమెకు తాజాగా ఫుల్ లెన్త్ రీ ఎంట్రీ ఛాన్స్ దక్కింది. జీ తెలుగులో ఓ షోకి జడ్జిగా చేసే అవకాశం దక్కింది. రీసెంట్ గా రోజా జీ తెలుగు సూపర్ సీరియల్ ఛాంపియన్ షిప్ సీజన్ 4 లో ఒక ఎపిసోడ్ కి మాత్రమే గెస్ట్ గా వచ్చి అలరించింది. ఇక అప్పుడు రోజా ఫ్యాన్స్ రీ ఎంట్రీ ఎప్పుడు అంటూ అడగటం మొదలెట్టారు. తాజాగా తన అభిమానులను దిల్ ఖుష్ చేస్తూ.. రోజా ఫుల్ లెన్త్ బుల్లితెర రీ ఎంట్రీ ఇచ్చేసింది. జీ తెలుగులో డ్రామా జూనియర్స్ కొత్త సీజన్ మొదలు కానుంది. తాజాగా ఈ సీజన్ ప్రోమో రిలీజ్ చేసారు. ఈ ప్రోమోలో రోజా జడ్జిగా ఎంట్రీ ఇచ్చి సర్ ప్రైజ్ చేసింది. ఈషోకి రోజాతో పాటు ఆమనీ, అనిల్ రావిపూడి కూడా జడ్జ్ లు గా కనిపించారు. అయితే రోజా మాత్రం సీజన్ మొత్తం కనిపిస్తారట.

## సినిమాకు 300 కోట్లు, 2 రికార్డ్స్ బ్రేక్ చేసిన అల్లు అర్జున్, మెగాస్టార్ కు కూడా సాధ్యం కానిది సాధించిన బన్నీ




మెగా, అల్లు వారసుడిగా ఇండస్ట్రీలో అడుగు పెట్టాడు అల్లు అర్జున్. టాలీవుడ్లో మాస్ హీరో కొనసాగుతున్నారు. నిర్మాత అల్లు అరవింద్ వారసత్వంతో టాలీవుడ్ లోకి వచ్చిన బన్నీ... 2003లో గంగోత్రి సినిమాతో హీరోగా పరిచయం అయ్యాడు. 2004లో సుకుమార్ డైరెక్ట్ చేసిన ఆర్య సినిమాతో మంచి పేరు తెచ్చుకున్నాడు. ఆ తర్వాత వరుసగా హిట్ సినిమాలు చేసిన ఐకాన్ స్టార్.. పుష్ప సినిమాతో పాన్ ఇండియా హీరో అయ్యాడు. పుష్ప 2 సినిమాతో ప్రపంచవ్యాప్తంగా ఫేమస్ అయ్యాడు.ఃఅల్లు అర్జున్ 300 కోట్ల రెమ్యునరేషన్‌పుష్ప 2 సినిమా బాక్సాఫీస్ దగ్గర రూ.1800 కోట్లు వసూలు చేసింది. ఈ వసూళ్ళతో బాహుబలి రికార్డ్ ను కూడా క్రాస్ చేశాడు అల్లు అర్జున్. పుష్ప సినిమా బ్లాక్ బస్టర్ సక్సెస్ తరువాత అల్లు అర్జున్ పాన్ ఇండియా స్టార్గ్ మారాడు. దాంతో తన రెమ్యునరేషన్ కూడా పెంచినట్టు తెలుస్తోంది. ఒక సినిమాకి ఆయన శేర్ రూపంలో రూ.300 కోట్లు తీసుకుంటున్నాడని సమాచారం. ఇండియాలోనే ఎక్కువ రెమ్యునరేషన్ తీసుకునే హీరోగా రికార్డ్ సాధించాడు అల్లు అర్జున్.

## సమంత రిజెక్ట్ చేసిన హిట్ సినిమాలు ఏంటో తెలుసా బ్లాక్ బస్టర్ మూవీస్ మిస్ అయిన స్టార్ హీరోయిన్



సమంత మిస్ అయిన సినిమాల్లో రీసెంట్ బ్లాక్ బస్టర్ ఇండస్ట్రీ హిట్ పుష్ప కూడా ఉంది. సమంత మిస్ అవ్వడం వల్ల ఆ అదృష్టం రష్మికను పట్టుకుంది. విషయం ఏంటంటే.. రంగస్థలం సినిమాలో సమంత యాక్టింగ్ కు ఫిదా అయిపోయిన సుకుమార్.. అల్లు అర్జున్ సరసన పుష్ప సిరీస్ లలో సమంతను తీసుకోవాలి అనుకున్నాడట. కానీ అప్పుడే సమంత విడాకులు తీసుకోవడం.. ఆమె కోలుకోవడానికి చాలా టైమ్ పట్టింది. ఆ టైమల్ ఓ ఎంతో బాధలో ఉండటంతో ఈ ప్రాజెక్ట్ ను చేయలేదట. ఇక అంతకు ముందు పెళ్ళి పనుల వల్ల ఒక హిట్ సినిమాను మిస్ అయ్యిందట సమంత. నేచురల్ స్టార్ నానితో అప్పటికే ఈగ, ఎటో వెళ్లిపోయింది మనసు సినిమాల్లో నటించింది సమంత. ఆ తర్వాత ముచ్చటగా మూడోసారి కూడా నటించే అవకాశం వచ్చింది. నిన్ను కోరిలో సమంతను తీసుకోవాలని అనుకున్నాట దర్శకుడు. కాని ఈసినిమాటైమ్ లో చైతూతో పెళ్లి పనుల్లో బిజీగా ఉన్న స్టార్ హీరోయిన్.. ఆ సినిమాకు నో చెప్పింది స్యామ్. అయితే ఈ సినిమా విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. ఇక తమిళం నుంచి భారీ బడ్జెట్ సినిమాను మిస్ అయ్యింది సమంత. సౌత్ స్టార్ డైరెక్టర్ శంకర్, విక్రమ్ కాంబోలో తెరకెక్కిన ఐ సినిమాలో సమంతను హీరోయిన్ గా తీసుకోవాలని అడిగారట. సమంత కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# కమల్ హాసన్ లేడీ వాయిస్‌తో పాడిన పాటలు ఎన్ని ఉన్నాయో తెలుసా? అందులో హిట్ సాంగ్స్ ఇవే



సినిమా కోసం ఎలాంటి ప్రయోగాలు చేయడానికైన వెనకాడడు లోక నాయకుడు కమల్ హాసన్. ఒక సినిమాలో పది పాత్రలు చేయడం లాంటివి కమల్ హాసన్ కే సాధ్యం. అంతే కాదు ఆయన సినిమాల విషయంలో చేసిన ప్రయోగాల్లో లేడీ వాయిస్ తో పాటులు పాడటం కూడా ఒకటి. ఆయన పాడిన ఫీమేల్ వాయిస్ సాంగ్స్ ఏంటో తెలుసా? అందులో హిట్ అయినవి ఎన్ని? సినిమా కోసం తనను తాను అంకితం చేసిన నటుడు అంటే అది కమల్ హాసన్ మాత్రమే. సినిమాల కోసం ఎంత సాహసం చేయడానికి అయినా ఆయన వెనకాడడు. నటనలోనే కాకుండా నిర్మాత, దర్శకుడు, గాయకుడు, పాటల రచయితగా ఇలా బహుముఖ ప్రజ్ఞాశాలిగా రాణిస్తున్నారు కమల్ హాసన్. చిన్నప్పటి నుండి నటిస్తున్న కమల్, సౌత్ సినిమాకు అనేక సాంకేతిక పరిజ్ఞానాలను పరిచయం చేశారు. 70 ఏళ్ల వయస్సులో రీసెంట్ గా టెక్నాలజీ గురించి చదవడానికి అమెరికా వెళ్లారు కమల్ హాసన్. ఆయన నిత్య విద్యార్థి.సినిమాలో అనేక కొత్త విషయాలను ప్రవేశపెట్టడంలో కమల్ నిరంతరం కృషి చేస్తున్నారు. అతనికి నటనతో పాటు సంగీతంపై కూడా ఎక్కువ ఆసక్తి ఉంది. ముఖ్యంగా ఇళయరాజా, కమల్ హాసన్ కలిసి సంగీతంలో అనేక రికార్డులు సృష్టించారు. కమల్ హాసన్ పాడిన చాలా పాటలు హిట్ అయ్యాయి. అంతే కాదు కమల్ హాసన్ ఆడ గొంతులో పాడి హిట్ ఇచ్చిన కొన్ని పాటలు కూడా ఉన్నాయి. గొంతు మార్చి పాడటంలో దిట్ట కమల్ హాసన్. ఆయన వాయిస్ లో ఏదో మ్యాజిక్ ఉంటుంది. కమల్ మొదటగా ఆడ గొంతులో పాడింది అవ్వై షణ్ముగి సినిమాలో. ఈసినిమా భామనే సత్య భామనే టైటిల్ తో రిలీజ్ అయ్యింది. 1996లో విడుదలైన ఆ సినిమాకు దేవా సంగీతం అందించారు. ఆ సినిమాలో పాటలన్నీ హిట్ అయిన నేపథ్యంలో, అందులో రుక్కు రుక్కు పాటను సుజాత మోహన్‌తో కలిసి కమల్ హాసన్ పాడారు. ఆ పాటలో భామ్మ పాత్రలో మారువేశంలో ఉన్న కమల్ హాసన్ పాడేలా కొన్ని లైన్లు ఉంటాయి.
దానికోసం తన గొం తును మార్చి లేడీ వాయిస్‌లో అదరగొట్టాడు. ఆశ్చర్యం ఏంటంటే గొంతు మార్చినా శృతి తప్పకుండా పాడారు కమల్. అలాగే కమల్ హాసన్ ఆడ గొంతులో పాడిన మరో పాట దశావతారం సినిమాలో ఉంది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861